సూర్య
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

మంగళవారం | 10 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 280
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ సప్తమి సా.5.53, అనూరాధ సా.4.22, వర్జ్యం రా.10.13 నుంచి 11.53 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.18 నుంచి 9.06 వరకు తిరిగి రా.10.45 నుంచి 11.33 వరకు

## నేతన్నలకు అండగా ప్రజా ప్రభుత్వం


● మీ సమస్యల పరిష్కారానికి ఒక అన్నలా ఉంటా ● ఇకపై ఒడిశా, ఏపీలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సిన పని లేదు ● బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు ● మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం ● ఐఐహెచ్‌టీని ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. కీలక వ్యాఖ్యలు



2 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ (సోమవారం) నాంపల్లిలో ఐఐహెచ్టీ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు.

### లాభాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

● 375 పాయింట్లు ఎగిసిన సెన్సెక్స్ ● 84 పాయింట్ల లాభాల్లో ముగిసిన నిఫ్టీ ● లాభాల్లో 1576 స్టాక్స్, నష్టాల్లో 2300 స్టాక్స్ ముగింపు

### మంకీపాక్స్‌పై కేంద్రం అలర్ట్


6 లో

● రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ ● అన్ని ఎయిర్ పోర్టుల్లో మంకీపాక్స్ స్క్రీనింగ్ ● వ్యాప్తిపై ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు చేపట్టండి : కేంద్రం

### అబుదాబి క్రౌన్ ప్రిన్స్‌తో ప్రధానీ భేటీ



● మోడీ, క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహ్మద్ సమావేశం ● ఢిల్లీలోని హైద్రాబాద్ హౌస్‌లో ఇరు నేతల భేటీ ● ఈ సమావేశంలో దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు

వివరాలు-6లో

### తెలుగు భాష చాలా ముఖ్యం


6 లో

● కాదంటే అక్కడి వారిని అవమానించినట్లే ● అమెరికాలో ప్రవాస భారతీయులతో రాహుల్ గాంధీ మాటామంతీ ● తెలుగు భాషను ప్రత్యేకంగా ప్రస్తావించిన రాహుల్

### తక్షణం విధుల్లో చేరాల్సిందే

● సాయంత్రం 5 గంటల లోపు విధుల్లో చేరాలి ● డాక్టర్లకు సుప్రీంకోర్టు అల్టిమేటం ● డ్యూటీలో చేరితే ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తాం ● చేరకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకునే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానిదే


6 లో


### పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో హైకోర్టు కీలక తీర్పు

● నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శికి ఆదేశం ● తాము చెప్పినట్లుగా నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకపోతే.. సుమోటోగా కేసును విచారిస్తామని వెల్లడి

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు షాక్ ఇచ్చే తీర్పునిచ్చింది తెలంగాణ హైకోర్టు. సదరు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది హైకోర్టు ధర్మాసనం.


2 లో

### ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై సుప్రీంలో 'పిల్'


6 లో

● భారత్ ఆయుధాల ఎగుమతిని నిషేధించాలని పిటిషన్ ● గాజాలో యుద్ధం వల్ల 40 వేల మంది చనిపోయారు ● ఆయుధాలు సరఫరా చేసే సంస్థల లైసెన్సు క్యాన్సిల్ చేయండి ● హమాస్ దాడిని ఖండించిన భారత్

### తెలంగాణలో మౌలిక వసతులపై కేంద్రం దృష్టి


● సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ ● తెలంగాణలో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి ● చర్లపల్లి రైల్వే టెర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించాలన్న కేంద్ర మంత్రి ● రేతిఫైల్, ఆల్ఫా హెటల్ వద్ద ఇరుకుగా ఉన్న రోడ్ల విషయమై చొరవ చూపాలన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



వివరాలు-3లో


సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్


### అంతా ఇంతే!




ఈ దెబ్బతో మన పార్టీని ఎవరూ విడిచి వెళ్లరేమో సార్

### రైతులందరికీ రుణమాఫీ చేస్తాం


● రుణమాఫీపై ప్రతిపక్షాలవి అసత్య ఆరోపణలు ● సాంకేతిక సమస్యలు, బ్యాంకుల ద్వారా ఇబ్బందులు అధిగమిస్తాం ● అధిక వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలపైనా స్పందిస్తున్నాం ● మంత్రి శ్రీధర్ బాబు


3 లో

రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. వర్షాలతో పంటలు నష్ట పోయిన వారికి పరిహారం అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ జిల్లా కాటారం మండలం గంగారంలో ఆయన మీడియతో మాట్లాడారు. ప్రతిపక్షాలు రుణమాఫీ పై చేస్తున్న అసత్య ఆరోపణలు నమ్మవద్దన్నారు.

### హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హర్షం

● జంపింగ్ జపాంగ్‌లపై అనర్హత పిటిషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ ● ఇన్సెంటివ్స్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు ● పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం ● బీఆర్ఎస్‌కు అనుకూలంగా తీర్పు వచ్చిందంటున్న కారు పార్టీ


7 లో

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హై కోర్టులో ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్ వేసింది. సోమవారం తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కీలక తీర్పు వెలువరించింది.

### జీఎస్టీపై కేంద్రం కీలక నిర్ణయం


6 లో

● నిర్మలా సీతారామన్ నేతృత్వంలో 54వ జీఎస్టీ కౌన్సిల్ భేటీ ● ఆరోగ్య, బీమా ప్రీమియంలపై జీఎస్టీని తగ్గించడంపై త్వరలోనే నిర్ణయం ● సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు ● 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఆలోచిస్తున్నాం




## సొసైటీల్లో లేకపోయినా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు

● తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో: ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా కలుకూరి రాములు పదవీ బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్బాగ్లోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్ల గోస సీఎం చేతుల మీదుగా జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందని అన్నారు. ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావొద్దని కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్తో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందంటే అది కేవలం యూనియన్ చేసిన పోరాటాలే అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేశారు. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని వెల్లడించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది టీయూడబ్ల్యూజే అన్నారు.



# ఫార్మా సిటీ అభివృద్ధి వేగవంతం చేయాలి

● పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి ● మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలి ● పరిశోధనల అభివృద్ధికి కేంద్ర బిందువు కావాలి ● కాలుష్య రహితంగా చర్యలు తీసుకోవాలి ● ఫార్మా రంగంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ● గ్రీన్ ఫార్మసిటిపై సుదీర్ఘ చర్చ ● సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఇన్ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. పర్యావరణ హితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్ గా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యముంటుందని చెప్పారు. వీటితో పాటు పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని అన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

# కూల్చివేతలు... హైడ్రాపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

● వ్యాపారుల దుకాణాలు, పేదల ఇళ్లు కూల్చుతున్నారని ఆగ్రహం
● అనుమతులు ఇచ్చిన వారిని ఏమీ చేయడం లేదని మండిపాటు
● హైడ్రా పేరుతో హామీల నుంచి దృష్టి మళ్లిస్తున్నారన్న బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైడ్రాపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్నటి వరకు హైడ్రాను సమర్థించేవారు కూడా ఇప్పుడు వ్యతిరేకించే పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పొట్టకూటి కోసం షావులను అద్దెకు తీసుకొని వ్యాపారం చేసుకుంటుంటే హైడ్రా హఠాత్తుగా వచ్చి నిర్మాణాలను కూల్చి వేస్తోందని ఆరోపించారు. ముందు నోటీసులు ఇస్తే వారే ఖాళీ చేసుకొని వెళ్లిపోయే అవకాశం ఉంటుందన్నారు. కానీ హఠాత్తుగా వెళ్లి కూల్చడమేమిటని మండిపడ్డారు. కరీంనగర్ క్లాక్ టవర్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అన్ని అనుమతులు తీసుకున్నాకే పేదలు ఇళ్లు నిర్మించుకున్నారని, అలాంటి వారి నిర్మాణాలను కూల్చడమేమిటని మండిపడ్డారు. అనుమతులు ఇచ్చిన వారిని ఏమీ చేయడం లేదని... పెద్దల నిర్మాణాలను ముట్టుకోవడం లేదన్నారు. ఒక్క పెద్దవాడి నిర్మాణం కూల్చి సినిమా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. మొత్తానికి హైడ్రా పేరు చెప్పి రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆరు గ్యారెంటీల నుంచి ప్రభుత్వం దృష్టి మళ్లించిందని ఆరోపించారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందన్నారు. కొన్ని రోజులుగా హైడ్రా తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మొదట హైడ్రాను సమర్థించానని గుర్తు చేశారు. పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌస్ లను కూలిస్తే సమర్థించామని, కానీ పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే వారి షావులను, పేదల ఇళ్లను కూలిస్తే ఊరుకునేది లేదన్నారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు ఎందుకు కూలుస్తున్నారు? అని ప్రశ్నించారు.

# గత ప్రభుత్వమే కమీషన్ల సర్కారు

## మంత్రి సీతక్క ఫైర్



హైదరాబాద్ తెలంగాణ బ్యూరో: గత ప్రభుత్వమే కమీషన్ల సర్కార్ అని.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంపిక చేసిన సంస్థలకే నైపుణ్య బాధ్యతలు తాము అప్పగించామని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. గ్రామీణ యువతకు నైపుణ్యం కల్పించడం కోసం దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ-జీకేయూ) స్కీం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతంగా కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం అని తెలిపారు. అయితే, ఈ స్కీంలో అవకతవకలు జరిగాయన్నట్లుగా ఓ యూట్యూబ్ ఛానెల్ కుట్రపూరితమైన కథనాన్ని ప్రసారం చేయడం సరి కాదన్నారు. ఇది పూర్తిగా అవాస్తవమని.. కనీసం కేంద్ర, రాష్ట్రాల నిధుల వాటా మీద, స్కీం అమలు, నిధుల విడుదల విధానం పట్ల ఏ మాత్రం అవగాహన లేకుండా విషం చిమ్మడమే పనిగా కథనం నడిపారని ధ్వజమెత్తారు. ఆంధ్రాకు చెందిన సాహితి సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెట్ అనే బ్లాక్ లిస్టెడ్ కంపెనీకి రూ.33 కోట్లు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయంటూ అసత్య ప్రచారం చేశారని వివరించారు. నైపుణ్య శిక్షణ కోసం సాహితి సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెట్ అనే ఏజెన్సీని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ గుర్తించగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎంపిక చేసిందని గుర్తు చేశారు. మొత్తం 6,600 మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు రూ.55.19 కోట్ల నిధులను సదరు సంస్థకు కేటాయించిందని పేర్కొన్నారు. 2220 మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చినందుకు గాను గత ప్రభుత్వం సదరు సాహితి సిస్టమ్స్ సంస్థకు రూ.18.43 కోట్లు చెల్లించిందన్నారు. చివరగా ఆగస్టు 31, 2023లో రూ.4.85 కోట్లు పేమెంట్ చేసిందన్నారు. నిజంగా బ్లాక్ లిస్టెడ్ కంపెనీ అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు రూ.18.43 కోట్లు ఎందుకు చెల్లించారని ప్రశ్నించారు? కమీషన్ల గురించి మాట్లాడేవారు వారెంత కమీషన్ తిన్నారో చెప్పాలన్నారు. తమ ప్రభుత్వంలో ఎంపిక చేసిన కంపెనీలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. తమ ప్రభుత్వం ఒక్క కొత్త ఏజెన్సీకి కూడా నైపుణ్య శిక్షణ బాధ్యతలు కట్టబెట్ట లేదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ స్కీం కింద తన వాటా నిధులను ఇచ్చినా గత ప్రభుత్వం తన వాటా నిధులను కేటాయించ లేదని అన్నారు.

బీఆర్ఎస్ సర్కార్ నిర్వాకం వల్ల ఏప్రిల్ 1, 2022 నుంచి 30 నవంబర్ 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలో స్కీం దెవలప్మెంట్ స్కీంను నిలిపి వేసిందన్నారు. కానీ, తమ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేలా కేంద్రాన్ని ఒప్పించి ఆ స్కీంను రాష్ట్రంలో తిరిగి కొనసాగేలా చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలోనే ఎంపిక చేయబడిన 23 ఏజెన్సీలకు రూ.16 కోట్ల నిధులను కేటాయించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని సీతక్క అన్నారు. ఇందులో ఎలాంటి దాపరికాలు లేవని పూర్తి పారదర్శకతతోనే ఆ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. యువతకు అవకాశాలు కల్పించే ప్రయత్నాలు తమ ప్రభుత్వం చేస్తుంటే.. మసిపూసి మారేడు కాయ చేస్తూ ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారని అన్నారు. రూ.33 కోట్ల నిధులను బ్లాక్ లిస్టెట్ సాహితి సిస్టమ్స్ సంస్థకు కట్టబెట్టబోతున్నారంటూ బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత నైపుణ్య శిక్షణ కోసం మొత్తం 23 ఏజెన్సీలకు రూ.16 కోట్ల నిధులను కేటాయించాలని తాము ప్రయత్నిస్తుంటే వారి నైపుణ్య శిక్షణను అడ్డుకునేలా యూట్యూబ్ చానళ్ల ద్వారా బీఆర్ఎస్ బురద చల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. కేంద్ర నిబంధనలకు అనుగుణంగానే విడతల వారీగా నిధులు విడుదల అవుతాయని 2019 నుంచి 2025 వరకు తెలంగాణలో 90 వేల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కేంద్రం రూ.817 కోట్లు మంజూరు చేసిందన్నారు. బీఆర్ఎస్ హయంలో రూ.185 కోట్లు ఖర్చు అయిందని తెలిపారు. ఆ తర్వాత అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం, నిబంధనలు పాటించకపోవడంతో కేంద్రం ఏడాది పాటు ఈ స్కీంను మన రాష్ట్రంలో నిలిపివేసిందని గుర్తు చేశారు. అందుకే నిధుల విడుదల విషయంలో తాము ఆచితూచి అడుగులు వేస్తుందని అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖలో ప్రత్యేకంగా కమిటి వేసి ఆ స్కీంను అమలు చేస్తుందని, ఆ విషయాన్ని గమనించి వ్యవహరిస్తే బాగుంటుందని సీతక్క హితువు పలికారు.

# అసెంబ్లీలో కాళోజీకి నివాళులర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(సెప్టెంబర్09)ః పద్మవిభూషణ్, ప్రజాకవి, స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా సోమవారం అసెంబ్లీ లాంజ్ లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్,టిఎంఆర్ఈఐఎస్ ప్రెసిడెంట్ – వైస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు తదితరులలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సొసైటీలో లేకున్నా ఇళ్ల స్థలాలు

● అర్హులైన జర్నలిస్టులకు తప్పక న్యాయం జరుగుతుంది ● స్పష్టం చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కె రాములు పదవి బాధ్యత స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల గోస ముఖ్యమంత్రి చేతుల మీదుగా జోహర్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందన్నారు. ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడికేషన్ లతో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందన్న కేవలం యూనియన్ చేసిన పోరాటాలె అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమ కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్న దృఢ సంకల్పంతోనే ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి చెందిన రాములును ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యతను పెంపొందించేందుకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది తమ యూనియన్ నేనని ఆయన అన్నారు. హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి, హెచ్ యుజె ప్రధాన కార్యదర్శి షౌకత్, యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం కాళోజీ

## మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్ తెలంగాణ బ్యూరో: తెలంగాణ సాహిత్యానికి సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం కాళోజీ నారాయణరావు అని మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు. తెలంగాణ యాసకు, భాషకు జీవం పోసి ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదిన మహనీయుడు కాళోజీ అన్నారు. కాళోజీ 108వ జయంతి వేడుకలను సోమవారం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్యాయం ఎక్కడ జరిగినా కాళోజీ గళమెత్తేవారని, అసమానతలు, దోపిడీ, నిరాదరణకు గురవుతున్న వారిలో ఆయన కలం చైతన్యాన్ని నింపిందన్నారు. స్థానిక భాషకు ప్రాధాన్యతనిచ్చి ఎవరి వాడుక భాషను వారు రాయాలని, ఇతరుల భాషను అనుకరించే బానిస భావన పోవాలని, ఆయన తపించిన తీరుతో ప్రతి ఒక్కరిలో ఆత్మగౌరవం వెల్లుబికుతుందన్నారు. కాళోజీలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని, ధైర్యాన్ని ప్రతీఒక్కరూ అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నమోజు బాలాచారి, సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, ప్రజావాగ్గేయకారుడు అందెశ్రీ, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ నల్లగుంట్ల యాదగిరి రావు, బైసా దేవాదాసు, తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన బీసీ రాజ్యాధికార సమితి



● రాష్ట్రంలో అన్ని కులాల ఎక్స్‌రే అయిన సమగ్ర కులగణనను ప్రభుత్వం వెంటనే నిర్వహించాలి ● రాష్ట్రంలో బీసీలకు అవకాశాలు మెరుగవ్వాలి ● పదవుల పంపిణీలో ముఖ్యమంత్రి సామాజిక న్యాయాన్ని పాటించాలి ● పీసీసీ చీఫ్‌గా బీసీని నియమించినందుకు కృతజ్ఞతలు ● బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత నాలుగు నెలలుగా ఉత్కంఠను రేవుతున్న పీసీసీ చీఫ్ నియామకం తాము కాంగ్రెస్ అధిష్టానాన్ని అభ్యర్థించిన విధంగా బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు దక్కడం పట్ల బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ సంతోషాన్ని వ్యక్తం చేసారు. సోమవారం ముఖ్య కార్యవర్గ సభ్యులతో కలిసి తన నివాసంలో భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.. పీసీసీ చీఫ్ గా బీసీ నాయకుడి నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధిష్టానానికి , సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పీసీసీ చీఫ్ గా బీసీని నియమించడం రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక మార్పును, కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అయిన సామాజిక న్యాయాన్ని ప్రతిబింబిస్తున్నదని దాసు సురేశ్ తెలిపారు. ఇదే విషయాన్ని తాము ఇటీవల ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో వ్యక్తిగతంగా పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కు , ప్రత్యేక లేఖ ద్వారా రాహుల్ గాంధీ , అధ్యక్షులు ఖర్గేకు తెలియజేసిన విషయాన్ని మీడియాకు తెలిపారు. పీసీసీ అధ్యక్షులుగా బీసీ నియామకంతో తెలంగాణలో అట్టడుగు వర్గాలకు ,బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు ద్విగుణీకృతమవుతాయన్న ఆశాభావాన్ని దాసు సురేశ్ వ్యక్తం చేశారు.

సీఎం గా ఓసీ , డిప్యూటీ సీఎం గా ఎస్సీ సామాజిక వర్గనేతలు ఉన్న ప్రస్తుత తరుణంలో పీసీసీ చీఫ్ గా బీసీ ని నియమించడం రాష్ట్రంలో సామాజిక సమతుల్యానికి కాంగ్రెస్ పెద్దపీత వేసిన విధానం స్పష్టమవుతుందని , ఈ నియామకం రాష్ట్రంలో సమగ్ర కులగణనను త్వరితగతిన నిర్వహించడానికి మార్గం సుగమం చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ తులసి శ్రీమాన్ , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఠా కొండస్వామి , మహిళా కార్యదర్శి ఇప్పని నాగమణి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్ నేత , మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిశోర్ , యూత్ ప్రధాన కార్యదర్శి వరిపల్లి అనిల్ , యూత్ సెక్రెటరీ సాయి గౌడ్, సలహాదారులు చేర్యాల బుచ్చయ్య , వరంగల్ జిల్లా కన్వీనర్ గాజు యుగేందర్ యాదవ్ , సాంస్కృతిక విభాగం కార్యదర్శి కేతకాల చిరంజీవి , మెహబూబ్ నగర్ కన్వీనర్ రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సోమవారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంచనల్లి శ్రీనివాసరావు తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలో భాగంగా ప్రజలకు ప్రజా పాలన అందించడం జరుగుతుందన్నారు. 6 గ్యారంటీల హామీలలో ఇప్పటికే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రాజు ఆరోగ్య శ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం, 200 యూనిట్ల లోపు నిరుపేదలకు కరెంటు ఉచితంగా ఇవ్వడం, 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ అందించడం ఇలాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. దేశంలోనే మరెక్కడు లేని విధంగా 30 వేల కోట్లకు పైగా నిధులతో రైతులకు రెండు లక్షల లోపు ఉన్న రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే తట్టుకోలేక బిఆర్ఎస్ విమర్శలకు దిగుతుందన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని రద్దు చేయాలి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదంటూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్తో కలసి పోటీ మాత్రమే చేశామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడ్తోందన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయితే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించే వాళ్ళమని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపొద్దని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేయాలన్నారు. జాతీయ విపత్తు కింద తెలంగాణకు కేంద్రం 6వేల కోట్లు ఇవ్వాలని... కానీ తమ అంచనా ప్రకారం 10,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్లకి, పంట నష్టానికి రూ.10వేలు సరిపోవన్నారు.

# 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశానికి హాజరైన బిజెపి నేతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 16 వ ఫైనాన్స్ కమీషన్ ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్ కు హాజరైన బీజేపీ నాయకులు ఈటల రాజేందర్, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి లు హాజరయ్యారు. మూడవ సారి 16 వ ఆర్థిక సంఘం ఈ రాష్ట్రానికి వచ్చింది. 2014 మోడీ ప్రధానమంత్రి అయ్యాక.. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాభివృద్ధి ఉంది అని మొదటి నీతిఆయోగ్ మీటింగ్ లోనే చెప్పారు. దానికి అనుగుణంగా టాక్స్ డేవల్యూషన్ 32శాతం నుండి 42 శాతంకి పెంచి రాష్ట్రాల అభివృద్ధి చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకు 2.9 శాతం ట్యాక్స్ షేర్ వస్తె. 15 వ ఆర్థిక కమీషన్ 2.43 ట్యాక్స్ షేర్ ఇస్తే ఇప్పుడు అది ఇప్పుడు 2.1 గా మారింది కాబట్టి ప్రగతి శీల రాష్ట్రాలకు మద్దతు ఇవ్వాలి అని కోరాం. ట్యాక్స్ ఎక్కువ కడుతున్న రాష్ట్రాలకు మద్దతు ఇవ్వాలని కోరాం. జనాభా పెరుగుదల లో సౌత్ తక్కువ. దాని గీటురాయిగా కాకుండా నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణలో 89 శాతం వీకర్ సెక్షన్ ప్రజలున్నారు. ఓబీసీ లకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.




# ప్రతీ హామీ అమలు చేసి తీరతాం

తెలంగాణ బ్యూరోప్రతినిధిఃపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి విమర్శలు చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏడున్నర లక్షల కోట్ల అప్పు పెట్టి తమ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి పోయాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టీఎన్జీవో భవన్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమంలో అనేక కష్టనష్టాలను అనుభవించారని వీరికి తగు న్యాయం చేయాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశామని గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రకటించిన ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పాకాల రామచందర్ ను జిల్లా గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ కృష్ణంరాజు లకు నూతన బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఉత్తర తెలంగాణ ఐలయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు రాంబాబు ఉమ్మడి జిల్లాల చైర్మన్ కొట్టె శేఖర్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్, కిరణ్ రెడ్డి, టీఎన్జీవో అధ్యక్షులు ప్రభాకర్, ఇస్మాయిల్, జీవన్, అజయ్, గంగన్న,తెలంగాణ షరీఫ్, సుంకెట పోశెట్టి, భాస్కర్, సోమేశ్వర్ మహేందర్,కలీం దేవిదాస్ వీరస్వామి భూమన్న రాజేందర్ రెడ్డి రమేష్ భూమారెడ్డి శ్రీనివాస్ ఆకోజి కిషన్ రాజేందర్ గంగాధర్ ప్రవీణ్ నవీన్ నర్సయ్య, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ నర్సింహా సామల వీరయ్య నర్సింహా, వినోద్ కుమార్ వెంకటరమణారెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల జేఏసీ నాయకులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# నేతన్నలకు అండగా ప్రభుత్వం

- మీ సమస్యల పరిష్కారానికి ఒక అన్నలా ఉంటా
- ఇకపై ఒడిశా, ఏపీలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సిన పని లేదు
- బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు
- మంచి డిజన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం
- ఐఐహెచ్‌డిని ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. కీలక వ్యాఖ్యలు




తెలంగాణ బ్యూరోప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ (సోమవారం) నాంపల్లిలో ఐఐహెచ్టీ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్తో మాట్లాడి ఐఐహెచ్టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్సిటీలో ఐఐహెచ్టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టైఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు.




నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్టీని స్కిల్ వర్సిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారు అని అన్నారు.

## తెలంగాణలో మౌలిక వసతులపై కేంద్రం దృష్టి

**● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం గురించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి లేఖ రాశారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. పదేళ్లుగా ఈ దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న సంగతి మీకు తెలిసిందే. మరీ ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి మిషన్ మోడ్లో పూర్తవుతోంది. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటుగా లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే.. నగరంలో ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని.. నగర శివార్లలోని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం కూడా వేగవంతంగా పూర్తవుతోందని తెలిపారు. హైదరాబాద్కు సంబంధించిన ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు కూడా చర్లపల్లి రైల్వేటర్మినల్ కేంద్రం కానుంది. ఇలాంటి కీలకమైన రైల్వే టర్మినల్ నిర్మాణం దాదాపుగా పూర్తయింది. ట్రాక్లతోపాటుగా, స్టేషన్ నిర్మాణం, ప్రయాణికులకోసం వసతులు అన్నీ పూర్తికావొచ్చాయి. ఈ టర్మినల్ పూర్తవగానే.. ప్రత్యక్షంగా ప్రారంభోత్సవానికి హాజరై.. ప్రజలకు అంకితం చేసేందుకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా అంగీకరించారు. ఇలాంటి కీలకమైన రైల్వే టర్మినల్ చేరుకునేందుకు ఎఫ్సీఐ గోడౌన్ వైపు నుంచి ప్రయాణీకుల రాకపోకల కోసం.. 100 అడుగుల రోడ్డు నిర్మాణం అవసరముంది. ఉత్తరం వైపు (భరత్నగర్) కూడా 80 అడుగుల మార్గం, మహాలక్ష్మినగర్ వైపు మరో 80 అడుగుల రోడ్డు అవసరం అవుతుంది.

దీంతోపాటుగా ఇండస్ట్రియల్ షెడ్స్ ముందున్న రోడ్డును కూడా 80 ఫీట్లకు విస్తరించాల్సిన అవసరం ఉంది. దీనిపై మీరు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయించేలా అధికారులను ఆదేశించాలని కోరుతున్నానని అన్నారు. అదే విధంగా, దక్షిణమధ్య రైల్వే కేంద్రస్థానమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ను రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్న సంగతి మీకు తెలిసిందే. వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు ఈరైల్వే స్టేషన్ను అంకితం చేసేందుకే ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. అయితే.. భాగంగా రైల్వేస్టేషన్కు ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉన్నాయి. రేతిఫైల్ బస్ స్టేషన్, ఆల్ఫా హోటల్ మధ్యనున్న రోడ్డు ఇరుకుగా ఉన్న కారణంగా.. పీక్ అవర్స్ లో రైల్వేస్టేషన్ కు వచ్చే ప్రయాణికులకు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. అందుకొరకు, నిర్దేశించుకున్న సమయానికి అనుగుణంగా రైల్వేస్టేషన్ పనులు పూర్తయి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చేనాటికి.. రోడ్డు విస్తరణ పూర్తయి ట్రాఫిక్ సమస్యలు తగ్గేందుకు వీలువుతుంది. అందుకే ఈ విషయంలోనూ మీరు చొరవతీసుకోగలరని కోరుతున్నాను. మీరు తీసుకునే ఈ చొరవ.. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు ఎంతో సహాయపడుతుందని ఆశిస్తున్నానని లేఖలో తెలిపారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో హైకోర్టు కీలక తీర్పు



- నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శికి ఆదేశం
- తాము చెప్పినట్లుగా నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకపోతే.. సుమోటోగా కేసును విచారిస్తామని వెల్లడి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్టీ మారిన ఎమ్మెల్యేలకు షాక్ ఇచ్చే తీర్పునిచ్చింది తెలంగాణ హైకోర్టు. సదరు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది హైకోర్టు ధర్మాసనం. తాము చెప్పినట్లుగా నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకపోతే.. సుమోటోగా కేసు స్వీకరించి మళ్లీ విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

కోర్టు తీర్పుతో బీఆర్ఎస్లో గెలిచి కాంగ్రెస్లోకి వెళ్లిన ఎమ్మెల్యేలలో టెన్షన్ పెరిగిపోయింది. అసెంబ్లీ స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? హైకోర్టు ఎలా రియాక్ట్ అవుతుందోనని ఉత్కంఠ నెలకొంది. ఇదిలాఉంటే.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు.

ఈ పిటిషన్ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.. పలు దఫాలుగా వాదనలు విన్నది. అనంతరం తీర్పును సోమవారం ఉదయానికి వాయిదా వేసింది. ఈ కేసులో హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనని అంతా ఉత్కంఠగా ఎదురు చూశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది న్యాయస్థానం. మరి స్పీకర్ కార్యాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలు వీరే..**
దానం నాగేందర్ – ఖైరతాబాద్. ప్రకాష్ గౌడ్ – రాజేంద్రనగర్. గూడెం మహిపాల్ రెడ్డి – పటాన్ చెరు. కాలె యాదయ్య – చేవెళ్ల. అరికెపూడి గాంధీ – శేరిలింగంపల్లి. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి – గద్వాల్. ఎం సంజయ్ కుమార్ – జగిత్యాల. పోచారం శ్రీనివాస్ రెడ్డి – బాన్సువాడ. తెల్లం వెంకట్రావు – భద్రాచలం. కడియం శ్రీహరి – స్టేషన్ ఘన్పూర్

## నేడు ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర సదస్సు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బహుజన మహాసభ (బిఎంఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును స్వాగతిస్తున్నాం, క్రీమీలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం, కులగణన నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం అనే అంశంపై చర్చ గోష్టి జరగనుందని బహుజన కమ్యూనిస్టు పార్టీ (బిసిపి) రాష్ట్ర అధ్యక్షులు కె.పర్వతాలు మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ రాష్ట్ర సదస్సు హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, దొడ్డి కొమురయ్య హాల్లో ప్రముఖ మేధావులతో జరగనున్నట్లు తెల్పారు. దీనికి ముఖ్య అతిథిగా మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, బీసీ కమిషన్ జాతీయ చైర్మన్ ఈశ్వరయ్య, బత్తుల వెంకన్న అధ్యక్షతలో జరగనుంది. ప్రముఖ వక్తలుగా వై.కె. హైకోర్టు సీనియర్ న్యాయవాది, బి.ఎల్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్, బహుజన పొలిటికల్ సెంటర్ (ఏపి) ప్రఖ్యాత సామాజిక విశ్లేషకులు సాధు మాల్యాద్రి, ఓయు ప్రొ. కాశీం, భారత్ బచావో నేత ఎం.ఎఫ్ గోపీనాథ్, బి.ఎం.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర జాన్సన్, బిసిపి రాష్ట్ర కార్యదర్శి గడగోని రవి, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి పి.రాంబాబు, ముంబై నుంచి ప్రత్యేకంగా మూల్ నివాసి మాలజీ తదితర్లు హాజరుకానున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీలకు మైనార్టీ ప్రజాస్వామ్య వాదులు హాజరు కావాలని పర్వతాలు పిలువునిచ్చారు.

## బాసర విద్యార్థులు పోరు బాట పడితే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బాసర విద్యార్థులు పోరు బాట పడితే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైన లేదని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు కే.లక్ష్మణ్ మండిపడ్డారు. కాంగ్రెస్ లో అసమర్థ పాలన కొనసాగుతోందన్నారు. పాలన వదిలేసి మంత్రులంతా ఢిల్లీకి గులాం గా మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల విద్యాలయాలన్ని నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. గురుకులాల్లో మౌలిక వసతులు లేక విద్యార్థుల మరణ మృదంగా ఆర్తనాదాలు వినిపిస్తున్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలు పక్కదారి పట్టించేందుకే రేవంత్ సర్కార్ హైడ్రాతో హైడ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. చినుకు పాటు వర్షం వస్తే నగరం సంద్రలా మారుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కేవలం డైవర్ట్ పాలిటిక్స్ చేయడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రంలో వైద్యం పడకేసిందని మండిపడ్డారు. సీజనల్ వ్యాధులతో ఆస్పత్రులన్ని రోగులతో కిక్కిరిసి ఉన్నాయన్నారు. కాంగ్రెస్ కు ఓట్లేసినందుకు రాష్ట్ర ప్రజలకు వాతలు, బాధలు తప్ప ఏం లేదన్నారు. మహాలక్ష్మి పథకం నీరు కారిపోయిందని మండిపడ్డారు. బస్సులు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 31 కోట్లు మాఫీ అన్నారు, రైతులను నిలువునా మోసం చేశారని.. అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్, దానికి అభివృద్ధి పట్టదు, ప్రజా సంక్షేమం పట్టదన్నారు. కాంగ్రెస్ విధానాలకు రాష్ట్రంలో రైతులు పిట్టల్లా రాలి పోతున్నారని మండి పడ్డారు.

రైతులు పంట భీమకు నోచుకునే పరిస్థుతులు లేవన్నారు. రైతులకు పంట బీమా లేదు, పసల్ బీమా లేదన్నారు. రాష్ట్రంలో 40 మందికి పైగా విద్యార్థులు చనిపోయారన్నారు. డిక్లరేషన్ల పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాం న్నారు. రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై హై కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఒక పార్టీ మీద గెలిచి ఇంకో పార్టీలోకి వెళ్ళడం దిగజారుడు తనానికి నిదర్శనమని, సిద్ధాంతానికి నిదర్శనం బీజేపీ పార్టీ అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు హోల్ సెల్ రాజకీయాలకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు.



## చిత్రను సత్కరించిన సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రముఖ చిత్రకారుడు సీనియర్ జర్నలిస్ట్ చిత్రను సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా సత్కరించారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ సభ్యులు జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇచ్చే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సంబంధాల, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ల పోర్ట్ రేట్ వేసి వారికి బహుకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రను ఆప్యాయంగా దగ్గర తీసుకొని పలకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిత్రకారుడు, సీనియర్ జర్నలిస్టు చిత్ర మాట్లాడుతూ ప్రజా జీవనంలో అడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి రాష్ట్ర సర్వతో ముఖ అభివృద్ధి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి చిత్రకారుడు చిత్ర కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులందరికీ రుణమాఫీ చేస్తాం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. వర్షాలతో పంటలు నష్ట పోయిన వారికి పరిహారం అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ జిల్లా కాటారం మండలం గంగారంలో ఆయన మీడియతో మాట్లాడారు. ప్రతిపక్షాలు రుణమాఫీ పై చేస్తున్న అసత్య ఆరోపణలు నమ్మవద్దన్నారు. సాంకేతిక సమస్యలు, బ్యాంకుల ద్వారా ఇబ్బందులు, ఇతర సమస్యల వల్ల ఇంకా రుణమాఫీ అందని వారికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో త్వరలోనే అందజేస్తామని హామీనిచ్చారు. అధిక వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు జరిగితే తాము వెంటనే స్పందించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేప్, పార్టీ నేతలు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టమన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ పంట నష్టం పై సర్వే చేసి నివేదిక ఇచ్చిన అనంతరం తగిన పరిహారం అందిస్తామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీకి రోజురోజుకు ప్రజల ఆదరణ తగ్గుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమన్నారు. బడుగు, బలహీన వర్గాల నేత మహేష్ గౌడ్ కు పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**● మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు**




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని ఆయా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత ఏడు నెలల నుంచి జీతాల్లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు పారిశుద్ధ్య కార్మికులు. తాజాగా నాగర్కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం అల్లిపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓ కార్మికుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ఎక్స్ వేదికగా స్పందించారు. గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో.. ఆ పారిశుద్ధ్య కార్మికుడు తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. చేసేదేమీ లేక చివరకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటం విషాదకరం అని హరీశ్రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటే సరిపోదు. అమలు చేసి చూపాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగుల జీతాల సమస్యను వెంటనే పరిష్కరించి, పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలి. దయచేసి ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. పోరాడి, కొట్లాడి హక్కులు సాధించుకుందాం అని హరీశ్రావు పిలువునిచ్చారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

**● మాజీ ఎంపీ వినోద్ కుమార్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్పై విచారణ జరిగిందని.. సుదీర్ఘ వాదనలు జరిగాయన్నారు. నాలుగు వారాల్లో విచారించి నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. స్పీకర్ నిర్లక్ష్యం చేస్తే తామే విచారణ చేస్తామని హైకోర్టు చెప్పిందన్నారు. స్పీకర్ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. 1985లో రాజీవ్ గాంధీ 52వ షెడ్యూల్ సవరణ ద్వారా పార్టీ మారే, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించే వారిపై అనర్హత వేటు వేయాలని చట్టం తెచ్చారన్నారు. ఒక సమయం దానిలో పెట్టకపోవడమే ఇన్ని అనర్థాలకు కారణమన్నారు. 39 ఏళ్ల క్రితం చట్టం వచ్చినా అందులో లోసుగులు ఉండడం కొందరికి ఉపయోగంగా మారిందని తెలిపారు. ప్రధాని మోదీ అన్నీ నీతిలే చెప్తారని.. ఎన్నో చట్ట సవరణలు తెచ్చిన మోడీ ఈ చట్ట సవరణ చేయరని మండిపడ్డారు. శాసనసభ స్పీకర్ కోర్టుతో చీవాట్లు తినాలా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ఖర్గే మాటలను తెలంగాణ స్పీకర్ వినకుండా విచారణ చేయాలని డిమాండ్ చేవారు.ఆనాడు చట్టం తెచ్చినప్పుడు రాజీవ్ గాంధీ ఇలాంటి స్పీకర్లు ఉంటారని అనుకోలేదన్నారు. చట్టంలో ఏ నేత తప్పు చేయకుండా చేయాలని.. తప్పు చేసే ఆస్కారం ఉండకుండా చూడాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ వ్యాఖ్యలు చేశారు.

## సేవా తత్పరుడు రమేష్‌కు అఖండ నంది అవార్డు




తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ నాంపల్లిలో గల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో. గ్లోబల్ సేవ ఫౌండేషన్, మోడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఖండ నంది నేషనల్ అవార్డును అన్ని రంగాల్లో సేవలందించినటువంటి వారిని గుర్తించి అవార్డులను అందజేశారు. అందులో భాగంగా తన వంతు సాయంగా పేద వర్గాలకు తన వృత్తి పరంగా సేవలందించిన రమేష్ కొడిరెర్లను పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ రాచకొండ పోలీస్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, గంప నాగేశ్వరరావు రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ చైర్మన్ డాక్టర్ మామిడి భీమ్ రెడ్డి. మా టీవీ, సినీ తారల చేతుల మీదుగా 35 మందికి అఖండ నంది నేషనల్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నవాలరి లో కోతి పరుష రాములు. డాక్టర్. ప్రభాకర్ నాయి. జీవి శ్రీనివాస్ రావు తో పాటు ఆమన్గల్ మండలం ఆకుతోట పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు రమేష్ కోడిచెర్లకు అవార్డును అందజేశారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, డివిజన్ నెం.-19, SLPZ, GHMC, యూసఫ్‌గూడ, హైదరాబాద్**
**'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**
**నిట్ నెం.19/EE/Div.No.19/SLPZ/GHMC/2024-25,** **తేది: 09-09-2024**
**పని పేరు:** సివిల్ పనుల సంఖ్య 3. **అంచనా వ్యయం రూ. లక్షలలో : 39.15 లక్షలు.** **బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 10-09-2024 మ॥ 2.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 13-09-2024 మ॥ 2.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 19, GHMC, శ్రీ యు. రాజ్ కుమార్, సెల్ నెం. 99635 50654. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ - 19, (SLPZ), GHMC
**DIPR.RO.No.3913-PP/CL/Advt/1/2024-25 , Dt: 09-09-2024**

సూర్య
హైదరాబాద్
మంగళవారం
10 సెప్టెంబర్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

8 సెప్టెంబర్ 2024 నాడు మహారాష్ట్ర థానేలో 28 ఏళ్ల సివిల్ సర్వీసెస్ ఔత్సాహికుడు భవనంలోని ఎనిమిది అంతస్తుల నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త మనసును కలచి వేసింది. నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజారోగ్య సంక్షోభం ఆత్మహత్య. యువతలో మరణానికి ఇది ప్రధాన కారణం. ఆత్మహత్య అనేది సంక్లిష్టమైన మానవ ప్రవర్తన. తమ జీవితాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో తనకు తానుగా చనిపోవడాన్ని ఆత్మహత్య అంటారు. మన దేశంలో ప్రతీ యేడాది లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశ చరిత్రలో 2022లో అత్యధికంగా 1,70,924 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని 4 డిసెంబర్ 2023న జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విడుదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 2021తో పోల్చితే ఇది 4.2 శాతం అధికం. ఇదే కాలంలో ఆత్మహత్యల రేటు కూడా 3.3 శాతం పెరిగింది. సంవత్సరంలో ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్యను ఆత్మహత్యల రేటుగా పిలుస్తారు. ఇది 2022లో 12.4 గా ఉంది. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో విద్యార్థులు, రైతులు కూడా

## జీవితం ముద్దు - ఆత్మహత్యలు వద్దు


ఉంటున్నారు. 2022లో, వ్యవసాయ రంగంలో 5,207 మంది రైతులు, 6,083 మంది వ్యవసాయ కార్మికులు మన దేశంలో ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో వీరి శాతం 6.6% గా ఉంది. 22,746 (13.3%) ఆత్మహత్యలతో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండగా తమిళనాడు 19,834 (11.6%), మధ్యప్రదేశ్ 15,386 (9.0%), కర్నాటక 13,606 (8.0%), పశ్చిమబెంగాల్ 12,669 (7.4%) లతో తరువాత నాలుగు స్థానాలలో నిలిచాయి. సగానికి పైగా ఈ ఐదు రాష్ట్రాలలో నమోదవ్వగా మిగిలిన సగం 23 రాష్ట్రాలతో పాటుగా కేంద్రపాలిత ప్రాంతాల ఖాతాల్లోకి వెళ్లాయి. మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ 9980 (5.8%)తో 7 వ స్థానములో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 8908 (5.2%)తో 9 వ స్థానంలో ఉంది. ఆత్మహత్యల రేటులో 43.1 మంది మరణాలతో సిక్కిం ప్రథమ స్థానంలో ఉండగా అండమాన్ నికోబార్ 42.8, పుదుచ్చేరి 29.7 రెండవ, మూడవ స్థానాలలోను, తెలంగాణ 26.3, ఆంధ్రప్రదేశ్ 16.8 మరణాలతో వరుసగా ఆరు, పద్నాలుగు స్థానాల్లో ఉన్నాయి. చివరి స్థానంలో బీహార్ 0.6 తో ఉంది. 2022లో జరిగిన మొత్తం ఆత్మహత్యలలో 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువకులు 35% ఉన్నారు. ఇది అత్యధిక వాటా. 30 నుండి 45 సంవత్సరాల వయస్సు గల పెద్దలు 32% ఉన్నారు. 2021 నుండి 2022 మధ్యకాలంలో ఆత్మహత్యలు మిజోరంలో 54.5% అత్యధికంగా పెరిగాయి. తరువాత జమ్మూ కాశ్మీర్లో 30.8%, జార్ఖండ్లో 19.5% పెరిగాయి. ఈశాన్య ప్రాంతంలోని పొరుగున ఉన్న మణిపూర్లో అత్యధికంగా 46.9% క్షీణత నమోదైంది. పెద్ద రాష్ట్రాలలో హిమాచల్ ప్రదేశ్లో నివేదించబడిన ఆత్మహత్యలలో గణనీయమైన తగ్గుదల ఉంది, 2021 నుండి 2022 మధ్య 28% తగ్గింది. బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్లలో ఆత్మహత్యలు వరుసగా 15%, 6.2%, 6.1% తగ్గాయి. మొత్తం ఆత్మహత్యల సంఖ్య ఏటా 2% పెరిగితే, విద్యార్థుల ఆత్మహత్యలు 4% పెరిగాయని ప్రతిష్టాత్మక ఐసి3 సంస్థ తెలిపింది. 2022లో బలవంతంగా ప్రాణాలు తీసుకున్న విద్యార్థుల సంఖ్య 13,044 గా ఉంది. ఈ సంఖ్య ముందరి ఏడాది 6,654. అత్యధిక విద్యార్థుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర 1764 అగ్రస్థానంలో ఉండగా, తమిళనాడు 1416, మధ్యప్రదేశ్ 1340, ఉత్తరప్రదేశ్ 1060, జార్ఖండ్ 824 తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశంలో జరిగిన మొత్తం విద్యార్థుల ఆత్మహత్యల్లో ఏకంగా 49% ఈ ఐదు రాష్ట్రాలలో జరగడం గమనార్హం. అపఖ్యాతి పాలైన కోటా కోచింగ్ సిటీతో రాజస్థాన్ 571 మంది విద్యార్థుల ఆత్మహత్యలతో పదో స్థానంలో ఉంది. 31.7% కుటుంబ సంబంధిత సమస్యలు,18.4% శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు, 4.8% వివాహ సంబంధిత ఆందోళనలు, 4.5 % ప్రేమ వ్యవహారాలు, 4.1% రుణభారం దివాలా, 1.9% ఉపాధి లేమి, 1.2% పరీక్షలలో వైఫల్యం, 1.2% వృత్తిపరమైన సమస్యలు, 1.2% ఆప్తుల మరణాలు, 1.1% ఆస్తి తగాదాలు, 0.8% పేదరికం, 0.5% సామాజిక అపఖ్యాతి, 0.5% అక్రమ సంబంధాలు, 0.2% నపుంసకత్వం లేదా వంధ్యత్వం, 10.4% తెలియని, 10.7% ఇతరాలు కారణాలతో తనువు చాలిస్తున్నారు. వరకట్న సంబంధిత కారణాల వల్ల స్త్రీలలో ఆత్మహత్య మరణాలు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నాయి. మొత్తం ఆత్మహత్యలలో దాదాపు 77% వృత్తిపరమైన వర్గాలలో జరుగుతున్నాయి. రోజువారీ వేతన కార్మికులు గత సంవత్సరం మాదిరిగానే ఆత్మహత్యల ద్వారా మరణించిన వారిలో నాలుగింట ఒక వంతు మంది ఉన్నారు. ముందరి సంవత్సరంతో పోలిస్తే ఇది 8% పెరిగింది. తీవ్ర ఒత్తిడి సమయంలో ఆత్మహత్యలు హఠాత్తుగా సంభవిస్తాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు, ఆర్థిక ఇబ్బందులు, వైద్యం వంటి ఒత్తిళ్లను ఎదుర్కోవడానికి కష్టపడతున్నారు. ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. జీవితంలో హెచ్చుతగ్గుల వలన ఏర్పడ్డ ఒత్తిడి తీవ్రంగా ఉన్నప్పుడు ఆందోళన కలిగి నిరాశ ఆవరిస్తుంది. ఇది ఆత్మహత్యకు దారి తీస్తుంది. విద్యార్థుల బలవంతపు మరణాలకు కారణం అకడమిక్ ఒత్తిడి. తల్లిదండ్రులు ఆశించిన స్థాయిలో ర్యాంకులు పొందలేక పోతున్నామని చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంకా దేశంలో రైతుల ఆత్మహత్యలకు పంట నష్టాలు, సరైన గిట్టుబాటుధర లేకపోవడం, ప్రకృతి సహకరించక పోవడం ప్రధాన కారణాలు. ఆన్లైన్ బెట్టింగ్ వలలో ప్రాణాలు తీస్తుంది. ఈ సమయంలో తక్షణ సమ్మిళిత చర్య లేనట్లయితే ఆత్మహత్య రేటు భవిష్యత్తులో పైకి ఎగబాకుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఒంటరితనం కూడా ఒక కారణం. ఆర్థిక ఒత్తిడి, నిరుద్యోగం, ఆర్థిక అస్థిరత, వ్యాపారంలో నష్టాలు, కుటుంబ కలహాలు, వైవాహిక వైరుధ్యాలు నిరాశకు దారితీసే ఇతర కారణాలు. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 21 నవంబర్ 2022న మొదటి ఆత్మహత్య నిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025 నాటికి సమర్థవంతమైన నిఘా యంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతీ జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్య నిరోధక సేవలను ఏర్పాటు చేయడం, అన్ని విద్యా సంస్థలలో 2030 నాటికి మానసిక ఆరోగ్య పాఠ్యాంశాలను చేర్చడం ద్వారా 2030 నాటికి ఆత్మహత్య మరణాలను 10% తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.యువతలో సమస్య పరిష్కారం, ప్రేరణ, నియంత్రణ, భావోద్వేగ నియంత్రణలను నేర్పించాలి. విద్యార్థుల మీద తల్లిదండ్రులు చదువు భారాన్ని మోపకూడదు. మానసిక సమస్యలను ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి. వీటికి గాను కుటుంబం, సమాజం, పాఠశాలలు బాధ్యత తీసుకోవాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గాని సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# హైడ్రాతో అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్ళు

- నీటి వనరుల కేంద్రాలు అన్యాక్రాంతం కాకుండా యత్నం
- భూగర్భ జలాలు కలుషితం కాకుండా హైడ్రా ప్రయత్నం
- హైడ్రా పెద్దవారిపైనే ప్రత్యేక దృష్టి
- అక్రమార్కుల పరిస్థితి సరే కొన్న వారి ఆవేదన ఎవరు చూడాలి
- ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లపై హైడ్రా ప్రజల్లో అవగాహన తీసుకురావాలి
- హైడ్రా తలో తీరు పార్టీ నేతల తీరు



ఉడతనేని రామారావు
హైకోర్టు న్యాయవాది

హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏమర్జెన్సీ ని జీ. ఓ. ఎం.ఎస్. 99. తేది.19-07-2024 ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పటిలాగే మిగతా ప్రభుత్వ సంస్థల మాదిరిగానే నిస్తేజంగా క్రియ రహితంగా మిగిలిపోతుందని అందరూ భావించారు. కానీ అనతికాలంలోనే దాని సత్తా ఏమిటో నాలాలు మింగిన, చెరువుల,కుంటల ఎఫ్టీఎల్, బఫర్జోన్లు కాజేసిన వారికి తెలియవచ్చింది. సమర్థుడైన ఐపీఎస్ అధికారి అయిన ఏ. వి. రంగనాథ్ ని కమిషనర్ గా నియమించడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. శేషన్ ఎలెక్షన్ కమిషన్ కున్న పవర్ ఏమిటో తెలియజేసినట్టే రంగనాథ్ అలా హైడ్రా పవర్ ని చూపిస్తున్నారుడంలో అతిశయోక్తి లేదు. నిజానికి ప్రతి జీవో ప్రజలకు మేలు చేయడానికి ఉద్దేశించింది. కానీ దాన్ని ఆచరణలో పెట్టినప్పుడే దాని విలువ తెలుస్తుంది. వాస్తవానికి హైడ్రాకి చాలా అధికారాలు ఇవ్వడం జరిగింది. కానీ ప్రస్తుతం నీటి వనరుల అన్యాక్రాంతాలపైనే గురి పెట్టారనిపిస్తోంది. నాలాలు, ఎఫ్టీఎల్, బఫర్జోన్లు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో కనీ విని ఎరుగని నష్టం జరుగుతోంది. నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో మురుగునీరు పోయే దారి లేక గ్రామాలను నగరాలను ముంచెత్తుతోంది. దాంతో ప్రాణ, ధన నష్టంతోపాటు మురుగునీరు పేరుకుపోవడం తద్వారా భూగర్భజలాలు కలుషితం కావడం వాటిని వినియోగించేవారు తీవ్ర అనారోగ్యానికి గురికావడం చాలా సార్లు ప్రాణం పోవడం మనందరకు తెలిసిన విషయమే. అట్టి నీటిని పశువులు తాగడం, పంటపొలాలకు, కూరగాయలు పెంచడానికి ఉపయోగించడం తో వాటిని వాడిన వారు దీర్ఘకాలికంగా అనారోగ్యానికి గురవుతున్నారు. రెండు రాష్ట్రాల్లో అనగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్లలో ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్, విజయవాడ లలో గత వారంలో వచ్చిన తుపాన్ కి తీవ్ర నష్టం జరిగింది. పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం, కొన్నివేల కోట్లల్లో ఆస్తినష్టం జరిగింది. నాలాలను, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ తుఫాన్ విస్పాతంగా తెలియజేసింది. ఆక్రామణాలకు గురికాకుండా ఉండి ఉంటే నష్టం కొంత మేరకైనా తగ్గి ఉండేది. వేలాది చెరువుల్లో అక్రమార్కులు అత్యాశతో ఆక్రమించి పూడ్చినిర్మాణాలు కావించడం తో చాలా చెరువులు చిన్న గుంటలుగా, నాలాలు ఆక్రమించడంతో కుచించకుపోవడం వల్ల వర్షపు నీరు పోయే దారి లేక ఊళ్లని, పట్టణాల్ని ముంచెత్తడం జరుగుతోంది. దాంతో విపరీతమైన ధన, ప్రాణా నష్టాన్ని చవి చూస్తున్నారు. హైడ్రా అప్పటికే దూసుకుపోతు చెరువులు కుంటలలోని అక్రమ నిర్మాణాలు కూల్చి వేస్తుండడంతో, తీవ్ర తుపాను కి ఊళ్లకు ఊళ్లు వరదల తాకిడికి గురవడంతో, హైడ్రా యొక్క ఆవశ్యకత ఇంకా బాగా తెలియవచ్చింది. దాంతో ప్రజాప్రతినిధులు, ప్రజలు హైడ్రా యొక్క పరిధిని రాష్ట్రం మొత్తానికి విస్తరించాలని కోరటం మొదలైంది. ఫాలితంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చి రాష్ట్రం మొత్తానికి విస్తరించాలని ఆలోచన చేస్తోంది. నాలాలు, కుంటలు, చెరువులు తదితర నీటి వనరులకు పట్టిన చీడను వదిలించి వాటిని పూర్వస్థితిలో ఈ విధంగా ఉన్నాయో అట్టిస్థితికి తీసుకురావాలి అని ప్రతి పౌరుడు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు. ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం చేయాల్సిన పనిని ఇప్పటికైనా చిత్త శుద్ధితో చేస్తుండడంతో రాష్ట్ర ప్రజానీకం హర్షాతిరేకాలతో మద్దతు తెలియజేస్తున్నారు. కొన్ని చోట్ల హైడ్రాకీ మద్దతుగా ప్రదర్శనలు చేశారంటే హైడ్రాయొక్క చిత్తశుద్ధిని తెలియజేస్తూ ఉంది. అంత వరకు బాగానే ఉంది. ఎఫ్టీఎల్ బఫర్జోన్లోని అన్నీ నిర్మాణాలను కూల్చివేస్తుండడంతో కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఒక సామాన్యుడు, చిరుద్యోగి, ఒక మధ్యతరగతి లేదా మరెవరైనా తన జీవితాంతం సంపాదించి కొన్న ఒక ఇంటిని అకస్మాత్తుగా కూల్చివేస్తే అతని పరిస్థితి ఏమిటని సహజమైన ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. అతను తనకు తెలిసినమేరకు పరిశీలించి అన్ని అనుమతులు ఉన్నాయని తను తృప్తిపొందిన తర్వాత కొంటాడు. ఆ ఇంటికి ఒక ఇంటి నెంబర్ కేటాయించబడి ఉంటుంది. ఎలక్ట్రిసిటీ వారు ఆ ఇంటికి కనెక్షన్ ఇచ్చి ఉంటారు. స్థానిక సంస్థలు వారు ఆస్తిపన్ను కట్టించుకుంటూ ఉంటారు. రోడ్ లు కూడా వేసి ఉంటారు. స్థానిక సంస్థల్లో రోడ్లకు నంబర్లు కూడా ఇచ్చి ఉంటారు. కొన్ని సంవత్సరాల తరబడి ఆ ఇంట్లో కొన్న అతను లేదా కట్టు కున్నతు నివసిస్తూ ఉంటారు. బ్యాంక్ లు టైటిల్ చూసి లోన్ కూడా ఇచ్చి ఉంటారు. అనుమతులు, కరెంట్ కనెక్షన్, రోడ్ లు, ఇంటి పన్ను, బ్యాంక్ లోన్ ఇవన్నీ చూసి ఎవరైనా ఇంటిని తప్పక కొంటారు. చదువు రాని వారైనా వచ్చిన వారైనా ఎవరైనా కొంటారు. ఇల్లు అనేది కలల పంట. దానికోసం సాధ్య మైనంత మేరకు వెచ్చిం చి కొంటారు. అకస్మాత్తుగా తట్ట బుట్ట సర్దుకో కులుస్తామంటే అత్యంత దయనీయం, అగమ్యగోచరం, ఆత్మహత్య సదృశ్యం. ప్రభుత్వంలోని ఒక సంస్థ లేదా ఎక్కువ సంస్థలు అనుమతిచ్చి సంవత్సరాల తరబడి నివాసిస్తున్నా ఆ ఇంటిని వేరొక ప్రభుత్వ సంస్థ అకస్మాత్తుగా కూలుస్తా నంటే ఆ పౌరుడి బాధ వర్ణనాతీతం. ఒక వైపు చూస్తే వాటిని అనగా చెరువులు కుంటలు కాపాడవలసిన ఆవశ్యకత ఎంత ఉందో అదే సమయంలో అమాయకులైనటువంటి వారిని కాపాడాల్సిన/ఆదుకొవాల్సినా బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. నష్ట



పరిహారం ఆ ఇళ్లకు చెల్లించాలా? ఏ విధంగా చూసినా నష్ట పరిహారం చెల్లించాలి. ఏ వ్యక్తిని అకారణంగా శిక్షకు గురి చేస్తానంటే భారత రాజ్యాంగం అనుమతించదు. ఒకవేళ ఇల్లు కట్టుకున్నతను లేదా కొనుక్కున్నతను తప్పుందని అనుకున్న అట్టి తప్పు లో ప్రభుత్వం బాద్యాతా కూడా ఉంది. మొదట్లోనే అట్టి తప్పు ని జరగనీయకుండా ఉండి ఉంటే ప్రభుత్వానికి ప్రజలకు ఇంత నష్టం జరిగేది కాదు. కనుక నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించి బాధితులను ఆదుకోవాలి. ఎఫ్టీఎల్ బఫర్ జోన్లలోని కట్టిన నిర్మాణాలను కూల్చిన తర్వాత ప్రభుత్వ భూమి అవుతుంది. ఒక రకంగా చెప్పాలంటే భూసేకరణ చేసి నష్ట పరిహారం చెల్లిస్తున్నారు అనుకోవచ్చు. కానీ సంస్థల విషయంలో నష్ట పరిహారం చెల్లించాలి నష్ట పరిహారం ఆ ఇళ్లకు చెల్లించాలా? ఏ విధంగా చూసినా నష్ట పరిహారం చెల్లించాలి. ఏ వ్యక్తిని అకారణంగా శిక్షకు గురి చేస్తానంటే భారత రాజ్యాంగం అనుమతించదు. ఒకవేళ ఇల్లు కట్టుకున్నతను లేదా కొనుక్కున్నతను తప్పుందని అనుకున్న అట్టి తప్పు లో ప్రభుత్వం బాద్యాతా కూడా ఉంది. మొదట్లోనే అట్టి తప్పు ని జరగనీయకుండా ఉండి ఉంటే ప్రభుత్వానికి ప్రజలకు ఇంత నష్టం జరిగేది కాదు. కనుక నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించి బాధితులను ఆదుకోవాలి. ఎఫ్టీఎల్ బఫర్ జోన్లలోని కట్టిన నిర్మాణాలను కూల్చిన తర్వాత ప్రభుత్వ భూమి అవుతుంది. ఒక రకంగా చెప్పాలంటే భూసేకరణ చేసి నష్ట పరిహారం చెల్లిస్తున్నారు అనుకోవచ్చు. కానీ సంస్థల విషయంలో నష్ట పరిహారం చెల్లించాల్సిన అంశంలో ప్రభుత్వం ఈ మార్గం అనుసరించాల్సిన అవసరం లేదు. రేవంత్ రెడ్డి సాధించాడు. హైడ్రా తో ఇంత పేరొస్తుందని రేవంత్ రెడ్డి కూడా ఆలోచించి ఉండకపోవచ్చు. నిశితంగా పరిశీలిస్తే రాజకీయంగా రేవంత్ రెడ్డి అనూహ్యంగా చాలా లాభపడ్డాడు. బీఆర్ఎస్ రుణమాఫీ అంశాన్ని రాష్ట్ర ఉద్యమంగా మలుద్దాం అనుకున్నారు. కాని వారి ఆశలు అడియాశలయ్యాయి. రుణమాఫీ అంశం అడుగున పడిపోయింది. బీజేపీ వారికీ అదే జరిగింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లాభపడవచ్చు అని అనుకున్న బీఆర్ఎస్, బీజేపీ ల ఆశలు గల్లంతు అయ్యాయి. హైడ్రా ఇంత క్రియాశీలకంగా ఉండకపోతే, రుణ మాఫీ కరెంట్ కటింగులతో ప్రతిపక్షాలు బల పడేవి. ప్రజలు ప్రస్థుతం పై విషయాలను పక్కనబెట్టి, ఎంత పెద్దవారి కట్టడాలను అయినాసరే కూల్చివేస్తుండడంతో, బ్రహ్మ రథం పడుతున్నారు. ఈ విధంగా రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బకు రెండు పిట్టలు కాదు ఎన్నో పిట్టలు సాధించాడు.

# ఎస్టీలనూ ఎబిసిడిలుగా వర్గీకరించాలి

- ఉంచకపోవడం 33 ఆదివాసిలు
- ఆదివాసి తెగలలో రాజ్యాంగం రిజర్వేషన్ ఫలాలను అందించాలి
- విద్య, ఉద్యోగ రంగాల్లో కొన్ని కులాలకే లాభం
- ప్రజాస్వామిక దృక్పథంతో విజ్ఞానాన్ని అర్థం చేసుకోవాలి
- దేశంలో ఒక్కో రాష్ట్రంలో ఒక విధంగా రిజర్వేషన్లు
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్టీలుగా మూలవాసీలు, ఆదివాసీలను గుర్తించలేదు
- తిరిగి నక్సలైట్ల కు అనుచరులుగా ముద్రవేశారు

వూకె రామకృష్ణ దొర
98660738660



తెలుగు ఉభయ రాష్ట్రాల్లో యస్ టీ జాబితలో ఉన్న గిరిజన తెగలను కులాలను ఎబిసిడిలుగా వర్గీకరంచాల్సిన అవసరం ఉందని ఆదివాసీ మేధావులు అభిప్రాయపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 33 ఆదివాసీ తెగలలో రాజ్యాంగం రిజర్వేషన్ ఫలాలను సంక్షేమ పథకాలు విద్య ఉద్యోగ రంగాల్లో కొన్ని కులాలు మాత్రమే అనభవిస్తు మిగత 30 తెగలను అభివృద్ధికి దూరంగ నెట్టుతున్న పరిస్థితి నేడు నెలకొన్నది. యస్ టి జాబితలో కేవలం విద్యపరంగా రిజర్వేషన్లో చేరిన లంబాడి యానది ఎరుకుల కులాలు ఈరోజు ఎక్కువ లబ్ధిపొందుతున్నట్లు మిగత ఆదివాసీ తెగలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆదివాసీ 30 తెగలు అభివృద్ధికి దూరంగా అడవులలో ఉంటూ జంతువులతో సహజీవనం కొనసాగిస్తున్న సందర్భంలో ఎస్టీ వర్గీకరణ అంశం చాలా సార్లు తెరమీదకు వస్తుంది. వర్గీకరణ కూడా తప్పకుండా చేయాల్సిన వరిస్థితి కూడా నేడు ఉత్పన్నమవుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా యస్ టి జాబితా నుండి. లంబాడీలను తొలగించాలని ఉద్యమం ఉవ్వేత్తున్న లేచిన సమయంలో కూడా పాలకులు సరిగ్గా స్పందించిన పరిస్థితి లేదు. ఆ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున అది ఇపుడు తేలే అవకాశం లేదు.ఈ పరిణామాల నేపథ్యంలో కొంతమంది ఆదివాసీ మేధావులు సైతం ఎస్టీలను ఎబిసిడిలుగా వర్గీకరించాలని మేధోమధనం చెందుతున్నట్లు అర్థం అవుతుంది. నిచ్చెన మెట్ల కులవ్యవస్థ వల్ల చారిత్రకంగా అవకాశాలను నిరాకరించబడిన వారికి, అవకాశాలు అందుకోలేక పోతున్నవారికి ఒక హక్కుగా పొందే అవకాశాలు పొందే విధానాలను రూపొందించడమే న్యాయమైన విధానమని అంబేద్కర్ తన సామాజికన్యాయా సిద్ధాంతాన్ని అనేక సందర్భాల్లో ప్రస్తావిం చాడు. అంతస్తులకు అంతరాలకుతావులేని, సమానత్వ సూత్రాన్ని ఆమోదించని ఏ విధానాన్ని తాను సమ్మతించనని అనాడు. జాతీయోద్యమానికే ఎదురు నిలిచాడు. అసమానత్వాన్ని సిద్ధాంతీకరించిన మను ధర్మాన్ని తగలబెట్టాడు. డాక్టర్ అంబేద్కర్ మైన సామాజికన్యాయ దృక్పథం నేడు దేశానికె మార్గదర్శకమవుతుంది. కనుక రిజర్వేషన్ల పంపిణీలో తలెత్తిన అసమానతల్ని సరిచేసేవిధంగా వర్గీకరణ జరగడం న్యాయం. వర్గీకరణ కా అంటే ఆదివాసీల నూ చీల్చడంగా లేక కొందరికి వ్యతిరేకమైన విధంగా భావించడం చారిత్రక దృష్టి, సామాజిక దృష్టి గ కలిగినది కాదు. ఈ విషయాన్ని ముఖ్యంగా ఆదివాసీలు ప్రజాస్వామిక దృక్పథంతో విజ్ఞానం వివేచనతో అర్థంచేసుకోవాలి. 'అదేవిధంగా లంబాడీలు కుట్రపద్దతుల్లో నే ఆదివాసీల అవకాశాలను కాజేశారని, తమ ని అభివృద్ధిని అణిచివేశారని కొందరు ఆదివాసీ ప్రతినిధులు చేస్తున్నా వాదనలు కూడా అవాస్తవికమైనవని, చారిత్రక దృష్టిలేనివని కు చెప్పక తప్పదు. రిజర్వేషన్ అవకాశాలను వి అందుకోలేక పోవడానికి నిచ్చెనమెట్ల ప్ర కులవ్యవస్థ మూలధారంగా ఉండగా క ప్రాంతీయ సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యాలు, ఆయాకులాల వృత్తులు, జీవన విధానాలు కారణంగా ఉన్నాయనేది ఆదివాసీలు గుర్తించాల్సి ఉంది. కొందరు ఆదివాసీ లంబాడీ నాయకులు, మేధావులు బాధ్యతారాహిత్యంతో సామాన్య ప్రజల మనోభావాలను భంగపరిచేవిధంగా రెచ్చగొట్టేవాదనలు చేయడం అవగాహన లేని సంకుచిత కులతత్వ వాదనలేనని స్పష్టం చేయక తప్పదు. లంబాడీ ఆదివాసీల మధ్య వనరుల సమాన పంపిణీ ద్వారానే నిజమైన ఐక్యతకు సాధ్యం అవుతుంది. 610 జి.వో. ముల్కి, 1956 స్థానికత అనే అంశాలు తెలంగాణలో ప్రధానమైన క్రమంలో నాడు ఆంధ్రావలసలు తప్ప అని మాట్లాడి కొట్లాడిన తెలంగాణ సమాజం నేడు మహారాష్ట్ర(బి.సి), కర్నాటక (యస్.సి.), రాజస్థాన్ (ఓ.సి.) లుగా చెలామణి అవుతూ అసంఖ్యాక లంబాడ జనాభా తెలంగాణలోకి లక్షలాదిగా వలసలు వచ్చి ఆదివాసీల రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో దోచుకొని అటెండర్ నుండి ఐ.ఎ.ఎస్. వరకు దోచుకుంటుంటే ఈ వలసల గురించి మాత్రం ఎవరూ మాట్లాడటము లేదు. ఒకే రాష్ట్రంలో ఉన్న ఆంధ్రావి వలసలు కాని ప్రక్కరాష్ట్రాల నుండి వచ్చే లంబాడాలవి వలసలు కావా? తెలంగాణ వాళ్ళను కోస్తే రక్తం వస్తది, ఆదివాసిలను కోస్తే నీళ్ళు వస్తాయ తెలంగాణను దోచుకుంటే అన్యాయం, ఆదివాసీలను దోచుకుంటే న్యాయమా? అని ఆదివాసీలు ప్రశ్నిస్తున్నారు. లంబాడాలు యస్.టి.లు కాదు భారతదేశానికి స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగ పరిషత్ కమిటి దేశవ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలను గుర్తించే క్రమంలో ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలో మద్రాస్ ప్రసిడెన్సీలో 18 తెగలను. హైద్రాబాద్ రాష్ట్రంలో 9 తెగలను భారత రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ తెగల రక్షణకోసం పొందుపరచిన ఆర్టికల్ 342లో చేర్చడము జరిగింది. ఈ తెగలు మాత్రమే షెడ్యూల్డ్ తెగలుగా పరిగణించబడుతాయి. ఈ జాబితాలో సుగాలీలు చేర్చబడలేదు. అటువంటప్పుడు వీరు యస్.టి.లు ఎలా అవుతారు? ఇక్కడ ప్రధానంగా జరిగిన తప్పిదనము ఏమిటంటే పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర ఆత్మార్పణం తరువాత ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు అనంతరం యస్.టి. జాబితాలో సుగాలీలను, 342 ఆర్టికల్తో సంబంధం లేకుండా. ఆంధ్రరాష్ట్రం వరకు జాబితా నెం. 21 యస్.టి. జాబితాలో చేర్చారు. 1956లో మళ్ళీ తెలంగాణ, ఆంధ్రా కలిసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినాక, సుగాలీలను, ఎస్.సి., ఎస్.టి. మాడిఫికేషన్ ఆర్డర్ 1956 ప్రకారం 29-10-1956న జాబితా నెం. 19లో చేర్చడము జరిగింది తప్పు 342 ఆర్టికల్ క్రింద మాత్రం యస్.టి.లుగా రాజ్యాంగంలో గుర్తించబడలేదు. లంబాడ, సుగాలీలు ఒక్కటేనని తెలంగాణ ప్రాంతంలో యస్.టి.లుగా చేర్చాలని ప్రతిపాదన వచ్చింది. 1970లో 1793 (యస్.డబ్ల్యు) జి.వో. ప్రకారం బి.సి.- ఎలుగా రిజర్వేషన్ పొందుతున్న లంబాడాలను జి.వో.యమ్.యస్. నెం. 149 (యస్.డబ్ల్యు) తేది, 3-5-1978న తెలంగాణ డి.ఎన్.టి.( డినోటిఫైడ్ ట్రైబ్స్)గా '5వ షెడ్యూల్ ఆదివాసి భూభాగంలో కాకుండా మైదాన ప్రాంతంలో అది కూడా విద్యారంగంలో యస్.టి. జాబితాలో కలిపారు తప్పా ఆర్టికల్ 342 క్రింద కలవలేదు. మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ న్యూఢిల్లీ వారు ధృవీకరించిన దాంట్లో కూడా The Lambada Community has not been notified as Sched Led Tribe Under Article 342 of the constitution in the state of Andhrapradesh అని పేర్కొంది. ఈ పరిణామాలు నేపథ్యంలో ఏజెన్సీ లో యస్ టి రిజర్వేషన్లు ఇప్పుడు 6% వున్నారు అనుకుంటే రేపు లాంబడా లను మొత్తం యస్ టి జాబితా నుండి తీసివేస్తే ఒక 4శాతం. పోయిందని అనుకుంటే 2శాతమే ఆదివాసులు వుంటే 2% రిజర్వేషన్ మాత్రమే ఇస్తారు కానీ..6% ఆదివాసీలకు ఇవ్వరు కదా! అయితే దానికంటే కూడా ఒక అడ్వాన్స్ టెక్నీకల్ మెథడ్ ఏంటిది అంటే ఉన్న యస్ టి జాబితా లోపల జనాభా ప్రాతిపదికన ఆదివాసీలు ఎంత ఉన్నారో వాళ్ళకు అంత పంపిణీ జరగాలె. లేదా ఆదివాసీల గూడాల లోపల మైదాన ప్రాంత గిరిజనులను ప్రవేశం పొందకుండా చూడడం ఇట్లా కొన్ని రక్షణలు ఉన్నప్పటికీ నిర్దిష్టంగా రిజర్వేషన్ సంబంధించిన విషయంలో ఉన్న ఎస్టీలోపల ఎవరి జనాభా ఏ ప్రాతిపదికన ఉన్నదో ఆ ప్రాతిపదికన అవకాశాలు దక్కాలె ఇది మొదటిది. దేశంలో మొత్తం ఒక100అవకాశాలు ఉన్నాయి అనుకొంటే ఈ100అవకాశాలు లో జనాభా ప్రాతిపదికన అవకాశాలు పంచుకోవాలి. మెరిట్ ప్రాతిపదికన అవకాశాలు పంచుకోవాలి అనడం సరైన వాదన కాదు. పాలకవర్గాలు కొన్ని వనరుల నూ సృష్టించింది. ఆ వనరుల లో వాటా జనాభా ప్రాతిపదికన ఉండాలి. మేధస్సు నూ బట్టి ఇస్తాం అనడం సరైన పద్ధతి కాదు. దీనిలో భాగంగానే యస్ టి జాబితా నుండి లంబాడీలనూ తీసేయడం సరైన విధానం కాదు. అది అంత సులభం కాదు. ఎందుకంటే ఇపుడు ఓటు బ్యాంక్ రాజకీయాలు నడుస్తున్నాయి కాబట్టి. ఇంకోంచం అవకాశం వుంటే ఎరుకల, యానది లాంటి వాళ్లు అవకాశాలు అందుకుంటున్నారు. కానీ గోండు, కోలామ్ దాకా అవకాశాలు దక్కడం లేదు. ఉన్న గోండు, కోలామ్ లాంటి వాళ్లలో కూడా ప్రధానంగా ఉన్న దాట్లో వున్నారు. గొత్తి ఆ, కోయలకు అవకాశం లేకుండా పోతుంది. కొండ రెడ్డి తెగ కొండల్లో నే ఉండి పోయారు. దాదాపు సవరకు కూడా అవకాశాలు లేకుండా పోతున్నవి. దీంట్లో చాలా ఆదివాసీ తెగలు వున్నవి. కాబట్టీ వాళ్ళను మనము తీసుకోని రావలన్నప్పుడు ఆ అవకాశాలూ వాళ్ళకు దక్కడం కొరకు అవసరమైన ఒక పద్ధతి, రాజకీయ అధికార యంత్రాంగం నిర్మాణం చేయాలి. అంటే ఉన్న కుప్పని పంచాలి. ఎవడి కుప్పని వాడికి అందుబాటులోకి తీసుకొచ్చేటట్లు వంటి విధానం మాత్రమే సరైనది. ఎవరి వాటా వారికి ఇచ్చే విధానం చేపట్టాలి. వీళ్లనీ తీసేయ్యాలని ,వాళ్లని తొలగించాలని అసలు అందులో ఉంచొద్దు అనేటటువంటిది వాదనలు సహేతుకంగా ఉండదు. ఇప్పటికే గత కొంతకాలంగా ఆదివాసీ లంబాడీల మధ్య ఘర్షణలు ఆరిపోని చిచ్చు లా రగులుతూ ఉంది.1976లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంక్ కోసం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కులాలు నూ యస్ టి జాబితాలోకి మార్చడం వలన భూమి పుత్రులు అయిన ఆదివాసీలకు తీవ్ర స్థాయిలో అన్యాయం జరుగుతూనే ఉంది.ఆదివాసీల ప్రాంతాల్లో లోపల నే ఉండేటటువంటి ప్రభుత్వ అవకాశాలు ఆదివాసీలు కే దక్కాలి అనే డిమాండ్ నూ ముందుకు తీసుకు పోవాలి. ఐటిడిఏ లు ఆదివాసీల కోసం పని చేస్తున్నప్పటికీ నీ ఐటీడీఏ లోపలి కీ కూడా లంబాడీలు జొరపడ్డ పరిస్థితి ఏర్పడింది. ఆదివాసీలు లంబాడీల మధ్య వనరుల పంపిణి జరగడం సరిగ్గా జరగకపోతే ఈ రెండూ వర్గాలు మధ్య వైరుధ్యం అంతరుద్యం జరిగే ప్రమాదం కూడా ఉంది. లంబాడీ తెగ ప్రజలను రాజస్థాన్లో ఓసీలుగా, మహారాష్ట్రలో బిసిలుగా అక్కడి ప్రభుత్వాలు గుర్తిస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్టీలుగా గత కాంగ్రెస్ ప్రభుత్వం నుండి మొదలు టిడిపి, నేటి టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఓటు బ్యాంక్ కోసం ఎస్టీలుగా గుర్తిస్తూ మూల ఆదివా సులకు అన్యాయం చేస్తున్నాయి. ఇంకొక ఆకు ఎక్కువ చదివిన కెసిఆర్ లంబడి తెగప్రజలే నిజమైన ఆదివాసులుగా, మూలవాసులను (అడవి లోని) ఆదివాసు లగా గుర్తించకుండా మావోయి నను స్టులని ముద్రవేసి, అడవులను కాపాడుతున్న మూల ఆదివాసులను హరితహారం పేరుతో ఓపెన్ కి కాస్టుగనుల ద్వారా, ఖనిజాల వెలికి తీత ద్వారా ఆదివాసులను, అడవులను సమాది చేస్తు న్నాడు. తిరిగి ఆదివాసులే అడవులను నాశనం ను చేస్తున్నారని ఉల్టా ప్రచారం చేస్తున్నారు. అలాగే మూల ఆదివాసీల-లంబాడీ తెగల మధ్య ఘర్షణకు "కేసీఆర్ ప్రభుత్వమే కారణం. మైదాన ప్రాంతాలలో నివసిస్తున్న లంబాడీ తెగ ప్రజలు అడవి మూల ఆదివాసుల కన్నా సామాజికంగా, నాగరికంగా అభివృద్ధి చెందిన వాళ్ళు (వీళ్ళల్లో పేదవాళ్లు ఉన్నప్పటికీ) రావడంతో తమ తెలివితేటలతో 90శాతం ఎస్టీ రిజర్వేషన్లను ఉప యోగించుకుంటున్నారు.ఇది బహిరంగ సత్యం. పాలకులు, అధికా రులు కూడా పలుకుబడి కలిగిన వాళ్లకి ఉపయోగపడుతున్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యం లేని ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగు తున్నది. వాళ్లకు చెప్పాల్సిన, అందాల్సిన రిజర్వేషన్లు దక్కడం లేదు. అందుకే మూల ఆదివాసులకు - వలస లంబాడీతెగ ప్రజల మధ్య ఆదిలాబాద్లో ఘర్షణ మొదలైంది. వీళ్ల మధ్య ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ ఘర్షణాకారుచిచ్చుల రాష్ట్ర మంతటా తయారవుతుంది. భౌతిక దాడులు చేసుకునే పరిస్థితి ఏర్పడు తుంది. ఇప్పుడు అదిలాబాదు వరంగల్ ఖమ్మం లో న్యాయం కోసం పోరాడు తున్న ఆదివాసుల నేతల పై వందల కేసులు పెట్టి కోర్టులు చుట్టూ తిప్పుతున్నారు. కాయితా లంబాడీలను, వాల్మీకి ట బోయలను ఎస్టీ జాబితాలో కలిపి 12% శాతం రిజర్వేషన్ ఇస్తామనడం ఓటు బ్యాంక్ కోసం కేసీఆర్ వేసుకున్న ఎత్తుగడ. ఇది కెసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క ల మోసపూరితం. ఇది పరిష్కారం కాదు. కేసీఆర్ రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు ఇలాంటి మోసకారి తరాన్ని పక్కనబెట్టి న ఎస్టీ జాబితాలో కొత్తగా ఎవరిని చేర్చకుండా ల ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేయాలి. లేని యెడల మూల ఆదివాసీలు నయా పాలకులకు వ్యతిరేకంగా మరో జగిత్యాల జైత్రయాత్ర, ఇంద్రవెల్లిలను సృష్టిస్తారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యస్ టి వర్గీకరణ కు కమిషన్ వేసి అన్ని రాష్ట్రాల లో పర్యటన చేసి అధ్యయనం చేసి,గ్రామాల్లో గ్రామ సభ లు నిర్వహించి ఆదివాసీల అభిప్రాయం నూ ప్రాతిపదికన తీసుకొని, ఆదివాసీ చట్టాలు నూ పరిగణలోకి తీసుకోని యస్ టి ల ను ఏబీసీడీలుగా వర్గీకరణ చేయాలి. లేకపోతే ఆదిమ తెగలో అంతర్యుద్ధం వచ్చి పాలకుల పై ప్రభంజనం సృష్టించే అవకాశాలు ఉన్నాయి.

# వరదల తర్వాత రాజకీయ విమర్శల బురద

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. వీటి కారణంగా గ్రామాలు, పట్టణాలు నీట మునిగాయి, పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి, రోడ్లు స్తంభించిపోయాయి, ప్రజల జీవనం పూర్తిగా నిలిచిపోయింది. ఇలాంటి విపత్తులు కలిగినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టడం ముఖ్యమైనదే. కానీ, అన్ని సమస్యలతో పాటు రాజకీయ విమర్శల బురద కూడా ఎక్కువైంది. ప్రతిపక్షాలు ఈ పరిస్థితిని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడమే కాకుండా, ప్రజాసమస్యలను విస్మరించడాన్ని కూడా చూస్తున్నాం. ప్రత్యేకంగా, ఆంధ్రప్రదేశ్లో టీడీపీ ప్రభుత్వం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలు విస్తృతంగా విమర్శలు చేస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్లో టీడీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేస్తోంది. అయితే, ఇటీవల వరదల సమయంలో టీడీపీ ప్రభుత్వంపై వైసీపీ, ఇతర ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. ముఖ్యంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ, వరదలు సంభవించినప్పుడు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అసమర్థంగా ఉన్నాయని, ప్రజలకు తగిన సహాయం అందకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వైసీపీ నేతలు వరదల సమయంలో టీడీపీ ప్రభుత్వానికి తగిన సమర్థత లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ముందు నుండి పునరావాస చర్యలు ప్రారంభించకపోవడం వల్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సహాయక చర్యల్లో ఆలస్యం వలన మరిన్ని అనర్థాలు చోటు చేసుకున్నాయని వారు అభిప్రాయపడ్డారు.వరదల కారణంగా వ్యవసాయ రంగం గణనీయంగా నష్టపోయింది. పంటలు పూర్తిగా నాశనమయ్యాయి, రైతులు మరింత కష్టాలను ఎదుర్కొన్నారు. అయితే, ఈ నష్టాలను పునరుద్ధరించడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందని, రైతులకు తగిన సాయం అందించడంలో ఆలస్యం చేస్తోందని వైసీపీ ప్రతిపక్షం ఆరోపించింది. పంట నష్టానికి తగిన పరిహారం ఇప్పటికీ అందలేదని ప్రతిపక్షాలు వాదించాయి. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంది. కానీ వరదల సమయంలో ప్రభుత్వ తగిన చర్యలు తీసుకోలేదని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. ముఖ్యంగా భారత్ రాష్ట్ర సమితి BRS నేతలు ప్రభుత్వ చర్యలను తీవ్రంగా విమర్శించారు. హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సహాయక చర్యలు సరైన వేగంతో చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని %దీ=ూ% నేతలు ఆరోపించారు. వరదల కారణంగా హైదరాబాద్లో, ఇతర ప్రాంతాల్లో అనేక ఇళ్లు, దుకాణాలు మునిగిపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సరైన పునరావాస చర్యలు చేపట్టలేదని, సహాయ కార్యక్రమాలు విస్మరించిందని %దీ=ూ% నేతలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో వరదల ప్రభావం తీవ్రమైందని, కానీ ప్రభుత్వం ప్రజలకు తక్షణం సాయం చేయడంలో విఫలమైందని ఆరోపణలు చేశారు.తెలంగాణలో బీజేపీ ప్రతిపక్షంగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది. బీజేపీ నేతలు వరదల సమయంలో పునరావాసం, పునరుద్ధరణ చర్యల్లో ప్రభుత్వం అసమర్థతను చూపిందని వాదిస్తున్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు తగిన సాయం అందించకపోవడం వల్ల వారు మరింత కష్టాలను ఎదుర్కొంటున్నారని విమర్శిస్తున్నారు.ప్రజల కష్టాలు మరియు రాజకీయ విమర్శలురాజకీయ విమర్శలు ఎటూ సాగుతున్నా, నిజానికి వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు తక్షణ సాయం అందించడం అత్యవసరం. ప్రజలు వారి ఇళ్లను, ఆస్తులను, పంటలను కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. కానీ రాజకీయ విమర్శలు చేయడం ద్వారా ప్రతిపక్షాలు ప్రజల బాధలను మరుగున పడేస్తున్నాయి.సహాయక చర్యల్లో జాప్యం: వరదల తర్వాత ప్రజలకు తక్షణ సహాయం అందించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం వల్ల ప్రజలలో అసంతృప్తి పెరుగుతోంది. పునరావాసం కోసం ఎదురుచూస్తున్న ప్రజలు తమ సమస్యలు పరిష్కరించలేకపోతున్నారు.రెండు రాష్ట్రాల్లో కూడా వరదల



వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వ్యవసాయ పంటలు నీట మునగడం వల్ల రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయారు. కానీ, ప్రభుత్వాలు తక్షణం స్పందించి పునరుద్ధరణ చర్యలు చేపట్టడంలో ఆలస్యం చేయడం వల్ల రైతులకు మరింత కష్టాలు ఎదురవుతున్నాయి.వరదల వంటి విపత్తులు ప్రభుత్వాలకు పెద్ద పరీక్షగా ఉంటాయి. ఇలాంటి సమయంలో ప్రజలకు సహాయం చేయడంలో సమర్థత చూపించడం, తక్షణ చర్యలు చేపట్టడం చాలా ముఖ్యం. ఆంధ్రప్రదేశ్లో టీడీపీ ప్రభుత్వం మరియు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి విపత్తులకు తగిన ప్రణాళికలు రూపొందించడంలో విఫలమవుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.ఇక్కడ ప్రభుత్వాల బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రజలకు తక్షణ సాయం అందించి, పునరుద్ధరణ కార్యక్రమాలను వేగంగా చేపట్టడం ద్వారా ప్రభుత్వాలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. అంతేకాకుండా, రాజకీయ విమర్శల కంటే ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచుకోవాలి.తెలుగు రాష్ట్రాల్లో వరదల తర్వాత ప్రతిపక్షాలు ప్రభుత్వాలను తీవ్రంగా విమర్శించాయి. ఆంధ్రప్రదేశ్లో టీడీపీపై వైసీపీ విమర్శలు చేయడం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై %దీ=ూ%, బీజేపీ విమర్శలు చేయడం జరిగింది. అయితే, ప్రభుత్వాలకు ఇలాంటి విపత్తులు ఒక బాధ్యతగా ఉండాలి. ప్రజలకు తక్షణ సాయం అందించడంలో జాప్యం లేకుండా, పునరావాసం, పునరుద్ధరణ చర్యలను వేగంగా చేపట్టడమే ముఖ్యమైనది.కేంద్రం నుండి సరియైన నిధులను రప్పించి ప్రజలను, రైతులను ఆదుకోవాలి, అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు కల్పించాలి.

డా: చిట్యాల రవీందర్ ,7798891795

# లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 375, నిఫ్టీ 84 పాయింట్లు చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత కోలుకున్నాయి. ఐసీఐసీఐ, ఐటీసీ, హెచ్డీఎఫ్సీ, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ బ్యాంక్ వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. మరోవైపు అమెరికాలో ఆగస్టు నెలకు సంబంధించి జాబ్ డేటా నిరుత్సాహంగా ఉండడం, చైనా వృద్ధిపై ఆందోళనలు ఆసియా మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 80,973.75 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,183.93) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపటి వరకు నష్టాల్లో కొనసాగింది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,895.05 - 81,653.36 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 375.61 పాయింట్ల లాభంతో 81,559.54 వద్ద ముగిసింది. నిఫ్టీ 84.25 పాయింట్ల లాభంతో 24,936.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.95గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.74 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2527 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది.



## యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌తో జతకలసిన ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్



ముంబై, : భారతదేశంలోని అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ , మరియు ప్రముఖ పబ్లిక్ సెక్టార్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ,యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లు, ఏయుఎస్ఎఫ్బి కస్టమర్లకు విస్తృత శ్రేణి జనరల్ బీమా పరిష్కారాలను అందించడానికి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఇందులో మోటారు బీమా, వ్యక్తిగత ప్రమాద బీమా, పంట బీమా, ఆస్తి బీమా, దుకాణదారు బీమా, సైబర్ ఇన్సిడెంట్ ఇన్సూరెన్స్ మరియు మరిన్ని ఉన్నాయి. ఉత్తమ్ టిబ్రేవాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు డిప్యూటీ సిఈఓ, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, మరియు భూపేష్ సుశీల్ రాహుల్, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ఎయుఎస్ఎఫ్బి ని 21 రాష్ట్రాలు మరియు 4 కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తృత శ్రేణి కస్టమర్ బేస్ కోసం ఒక ప్రాధాన్య ఎంపికగా మార్చింది, ఇది నమ్మదగిన మరియు సరసమైన జనరల్ బీమా పరిష్కారాలను అందిస్తోంది. ఈ ఒప్పందంపై సంతకం చేసిన ఉత్తమ్ టిబ్రేవాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ఽ% డిప్యూటీ సిఇఒ, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇలా అన్నారు, "యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీతో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది మార్కెట్లకు సహేతుకమైన ధరతో కూడిన, రిస్క్-సర్దుబాటు చేసిన ఉత్పత్తి పరిష్కారాలను అందించడం ద్వారా " బలహీన వర్గాలకు ప్రాధాన్యత"ను సాధించడంలో మాకు సహాయపడుతుంది. భాగస్వామ్యంపై భూపేష్ సుశీల్ రాహుల్, చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్, మరియు హెచ్ఆర్ గంగ్వాల్, జనరల్ మేనేజర్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్మాట్లాడుతూ, , "ఈ భాగస్వామ్యం ద్వారా, ఏయూ ఎస్ఎఫ్బి 2,414 టచ్పాయింట్ల ద్వారా మా వినూత్నమైన మరియు విలువతో కూడిన సాధారణ బీమా ఉత్పత్తులకు చాలా విస్తృతమైన క్లయింట్ బేస్ యాక్సెస్ను కలిగి ఉంటుంది. మేము అగ్రశ్రేణి, అత్యాధునిక సేవలు మరియు డిజిటల్ ఫస్ట్ అప్రోచ్ మద్దతుతో, మా కస్టమర్లు వారి సమగ్ర రక్షణ లక్ష్య ఆకాంక్షలను సాధించడంలో మేము మంచి స్థానంలో ఉన్నాము. ""కస్టమర్ ఫస్ట్"ని అందించాలనే మా భాగస్వామ్య నిబద్ధతతో, మరెన్నో జీవిత లక్ష్యాలను సాధించడానికి మేము కలిసి పని చేస్తున్నప్పుడు మా భాగస్వామ్యం దీర్ఘకాలం, విజయవంతంగా కొనసాగుతుందనడంలో నాకు సందేహం లేదు." అన్నారు.

## అతిపెద్ద ఏసి బ్లాక్ తయారీదారుగా ఇన్ఫ్రా మార్కెట్. కాం



దేశంలోని ప్రముఖ నిర్మాణ సామగ్రి కంపెనీలలో ఇన్ఫ్రా మార్కెట్.కాం , ఆటోక్లేవ్డ్ ఎరేటెడ్ కాంక్రీట్ బ్లాక్ల తయారీలో భారతదేశంలో అతిపెద్ద మైలురాయిని చేరుకుంది. దేశవ్యాప్తంగా తొమ్మిది కర్మాగారాలు విస్తరించి ఉన్నందున, కంపెనీ ప్రస్తుతం మూడు మిలియన్ క్యూబిక్ మీటర్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది, ఇది భారతదేశంలో స్థిరమైన నిర్మాణానికి ఒక ప్రధాన పురోగతి. ఇది పర్యావరణ ప్రభావం మరియు రవాణా ర్చులను తగ్గించేటప్పుడు వివిధ రకాల ప్రాంతీయ మార్కెట్లకు సమర్థవంతంగా సేవలు అందిస్తుంది. "ఏసిసి బ్లాక్ ఉత్పత్తిలో మా వృద్ధి దేశ నిర్మాణ పరిశ్రమ మారుతున్న ఇన్ఫ్రా.కాం అవసరాలకు ప్రతిస్పందనగా ఉంది" అని పంకజ్ ఫడ్నిస్, ఇన్ఫ్రా.కాం ప్రెసిడెంట్ - రిటైల్, అన్నారు. "మేము ప్రభావవంతంగా పని చేసే మరియు నిర్మాణ ప్రాజెక్టులు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడే ఉత్పత్తిని అందించడానికి ర్విస్తున్నాము. ఈ విస్తరణ సాంకేతికత మరియు ఆటోమేషన్లో గణనీయమైన పెట్టుబడులకు మద్దతు ఇస్తుంది మరియు భారతదేశం అంతటా స్థిరమైన నిర్మాణ సామగ్రి కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడంలో సహాయపడుతుందన్నారు.

## బాధ్యతాయుతమైన పౌరులే లక్ష్యం
### బీబీజీ సీఎండీ మల్లికార్జున్



హైదరాబాద్ : బాధ్యతాయుతమైన పౌరులను రూపొందించడం లక్ష్యమని బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ (బీబీజీ) సీఎండీ మల్లికార్జున్ తెలిపారు. బాలికా సాధికారత కోసం బంగారు తల్లి కార్యక్రమంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. 2040 నాటికి రెండు మిలియన్ల బాలికలకు సాధికారత కల్పించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. మెరుగైన భవిష్యత్తును సృష్టించే లక్ష్యంతో ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో లక్షా డెబ్బై వేల మంది బాలికలకు సాధికారత కల్పించామన్నారు. రాబోయే కాలంలో విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. రెండు నెలలుగా బంగారు తల్లిలో భాగంగా నాలుగు వేల మంది విద్యార్థులతో నిమగ్నమై పాఠశాలలకు చేరుకోవడంపై దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రకృతి వైపరీత్యాలు, సామాజిక బాధ్యత, మానసిక పరిపక్వత, క్రమశిక్షణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పట్ల గౌరవం, స్నేహ బంధం, బాధ్యత, దేశభక్తి తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ పాఠాలు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానోపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడపడంలో నీరజ, కస్తూరి ఉష కీలక పాత్ర పోషించారన్నారు. శ్రీనివాస్ రావు మార్గదర్శకత్వంలో బంగారు తల్లి బృందం ఈ కార్యక్రమాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు సిద్ధమైందన్నారు. ఈ ఏడాది మరిన్ని చోట్ల కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.


## ముషీరాబాద్లో ఐడీబీఐ బ్యాంక్ 111వ బ్రాంచ్



హైదరాబాద్లోని ముషీరాబాద్లో 111వ బ్రాంచ్ను ప్రారంభించడంతో ఐడీబీఐ బ్యాంక్ హైదరాబాద్ జోన్లో తన పరిధిని విస్తరించింది. వ్యూహాత్మకంగా మెట్రో స్టేషన్కు సమీపంలో ఏర్పాటు చేసిన ఈ శాఖను బ్యాంకు అధికారులతో కలిసి ఐఆర్ఎస్ అధికారి, ఆదాయపన్ను శాఖ కమిషనర్ జీవన్ లాల్ లావిడియా ప్రారంభించారు. చీఫ్ జనరల్ మేనేజర్ మరియు జోనల్ హెడ్ శరత్ కామత్, డిప్యూటీ జోనల్ హెడ్ వి వాసుదేవన్, జనరల్ మేనేజర్ మరియు సీనియరు ఆర్చైచ్ సందీప్ పట్నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.బ్యాంక్ అందించే వివిధ ఉత్పత్తులు, సేవలను బ్రాంచ్ హెడ్ దీప్తి అన్నెపు పరిచయం చేశారు. స్థానికులు, వాణిజ్య సంస్థలకు అనుకూలమైన బ్యాంకింగ్ పరిష్కారాలతో మద్దతు ఇచ్చేందుకు బ్రాంచ్ నిబద్ధతను ఆమె వివరించారు.

# హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ కి క్రికెటర్ రిషబ్ పంత్ ప్రచారం

ముంబై : దేశంలోని ప్రముఖ బీమా సంస్థల్లో ఒకటైన హెచ్డిఎఫ్సి లైఫ్, క్రికెటర్ రిషబ్ పంత్తో తన తాజా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం జీవితంలోని సవాళ్లు, అనిశ్చి తులను అధిగమించడంలో సన్నద్ధత ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. వ్యక్తులు, వారి కుటుంబాల కోసం టర్మ్ ప్లాన్లను కీలకమైన భద్రతా వలయంగా ఉంచుతుంది. ఈ ప్రచార చిత్రం రిషబ్ పంత్ బౌన్స్బ్యాక్ ప్రయాణానికి అద్దం పట్టే ఒక ఉత్తేజకరమైన కథనాన్ని అందిస్తుంది. రిషబ్ జీవితం అనూహ్యతను ప్రతిబింబిస్తుంది. చిన్ననాడు అతని తల్లి అన్న మాటలు అతనిని ఎదురుదెబ్బ నుండి ముందుకు నడిపించిన కీలక ఘట్టాన్ని గుర్తుచేసుకోవడాన్ని ఇది చూపిస్తుంది. సంక్షోభ సమయాల్లో జీవిత బీమా ఆర్థిక భద్రతను ఎలా అందజేస్తుందో తెలియజేస్తుంది. దూరదృష్టి, ప్రణాళిక ద్వారా ప్రతి సవాలును కూడా అధిగమించవచ్చని చాటిచెబుతూ బాగా సిద్ధమైన రిషబ్ ప్రపంచాన్ని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనే ప్రస్తు తానికి కథ పరివర్తన చెందుతుంది. హెచ్డిఎఫ్సి లైఫ్తో రిషబ్ పంత్ అనుబంధం గత ఏడాది కాలంగా మరింత బలపడింది. మైదానం లోపల, వెలుపల రెండు చోట్లా అతని ప్రయాణం బ్రాండ్ ప్రధాన విలువ అయిన 'సర్ ఉఠా కే జీయో' ం జీవితాన్ని గర్వంగా, ఆత్మవిశ్వాసంతో గడపడంతో లోతుగా మమేకమవుతుంది. రిషబ్ పంత్ తన కొనసాగుతున్న భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, "హెచ్డిఎఫ్సి లైఫ్తో ఇది అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రచారం నా హృదయానికి దగ్గరగా ఉంది. ఎందుకంటే ఇది సవాళ్ల నుండి తిరిగి పుంజుకోవడం సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది. హెచ్డిఎఫ్సి లైఫ్ వ్యక్తులు తమ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడంలో చురుకుగా ఉండాల్సిందిగా నిరంతరం ప్రోత్సహిస్తుంది. ఈ ప్రయత్నంలో భాగమైనందుకు నేను గర్విస్తున్నాను" అని అన్నారు. హెచ్డిఎఫ్సి లైఫ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, గ్రూప్ హెడ్ స్ట్రాటజీ విశాల్ సుభర్వాల్ ఈ ప్రచార కార్యక్రమం ప్రాము ఖ్యతను వివరించారు. "రిషబ్ పంత్ పడిలేచిన కథ ఒక దేశంగా మనకు స్ఫూర్తినిస్తుంది. భారత్ చాలా వరకు తక్కువ బీమా వ్యాప్తితో ఉంది. ఈ ప్రచారం ద్వారా, ప్రజలు తమ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడం, వారి ప్రియమైన వారిని రక్షించుకోవడం కోసం ప్రాధాన్యతనిచ్చేలా ప్రోత్సహిం చాలని మేం ఆశిస్తున్నాం. మేం మానసి కంగా ప్రతిధ్వ నించడమే కాకుండా నమ్మకమైన భద్రతా వలయంగా జీవిత బీమా ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచ డం కూడా లక్ష్యంగా పెట్టుకున్నాం" అని అన్నారు.




## టాటా ప్లే తెలుగు క్లాసిక్స్ 'ఎందరో మహానుభావులు'

తెలుగు సినిమా ప్రేమికుల హృదయాన్ని, ఆత్మను అలరించేందుకు విలక్షణమైన, సరికొత్త సెలబ్రిటీ టాక్ షో, 'ఎందరో మహానుభావులు' కార్యక్రమాన్ని టాటా ప్లే తెలుగు క్లాసిక్స్ ప్రసారం చేస్తోంది. నటుడు, రచయిత, దర్శకుడు పరుచూరి గోపాల కృష్ణ, జాతీయ చలనచిత్ర అవార్డు గ్రహీత నటి శారద, నటుడు, నిర్మాత, రాజకీయ నాయకుడు మురళీ మోహన్, దర్శకుడు, సినీ కథా రచయిత రేలంగి నరసింహారావు, తనికెళ్ల భరణి వంటి తెలుగు ఇండస్ట్రీ ప్రముఖులు, దిగ్గజాలు తమ వృత్తి జీవిత ప్రయాణాన్ని ఈ చాట్షోలో వీక్షించవచ్చు. ఈ చాట్ షోకు తొమ్మిది సార్లు నంది అవార్డులు, రెండు సార్లు ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ విజేత, ప్రతిభావంతురాలు, ప్రముఖ తెలుగు నేపథ్య గాయని, డబ్బింగ్ కళాకారిణి సునీత ఉపద్రష్ట వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. విలక్షణమైన ఈ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖులు తమ నైపుణ్యాలు, అనుభవాలు, జీవితంలోని ఎత్తుపల్లాల గురించి మాట్లాడతారు. సునీత ఉపద్రష్టతో చేసే హృదయపూర్వక సంభాషణను ప్రత్యేకంగా ఎందరో మహానుభావులు పేరిట ప్రతి శని, ఆదివారాలు రాత్రి 7:30 నుంచి 8:00 వరకు కొత్త ఎపిసోడ్లను టాటా ప్లే తెలుగు క్లాసిక్స్ (1441) ప్రసారం చేస్తుంది. ప్రయాణంలో ఉన్నప్పుడు కూడా వీక్షకులు టాటా ప్లే మొబైల్ యాప్లో ప్రసారమైన అన్ని ఎపిసోడ్లను వీక్షించవచ్చు. "టాటా ప్లే తెలుగు క్లాసిక్స్ ఎందరో మహానుభావులు ద్వారా నా జీవిత అనుభవాలను వీక్షకులతో పంచుకునేందుకు నేను ఉత్కంఠతో వేచి చూస్తున్నాను" అని ప్రముఖ నటుడు, రచయిత మరియు దర్శకుడు పరుచూరి గోపాల కృష్ణ పేర్కొన్నారు. "ఈ వేదిక మన తెలుగు పరిశ్రమకు సంబంధించిన గొప్ప కళను, సంస్కృతిని వేడుకగా ఆచరించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇందులో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రేక్షకులను అలరిస్తుందని, వారి హృదయాలపై చిరస్థాయిగా నిలిచిపోతుందని నేను విశ్వసిస్తున్నాను" అని ధీమా వ్యక్తం చేశారు. తన భాగస్వామ్యం గురించి సునీత ఉపద్రష్ట మాట్లాడుతూ, "టాటా ప్లే తెలుగు క్లాసిక్స్లో ఎందరో మహానుభావులు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించడాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను. తెలుగు చిత్ర పరిశ్రమలోని ప్రముఖులను వ్యక్తిగతంగా కలుసుకుని, వారి జీవిత ప్రయాణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయడం చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్. గోపాల కృష్ణ గారు, శారద గారు, రేలంగి గారు, తదితర దిగ్గజాల ఆసక్తికరమైన కథనాలను, అనుభవాలను వారితో సంభాషిస్తూ, ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం నాకు సంతోషంగా ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మా భాగస్వామి షెమరూ ఎంటర్టైన్మెంట్ క్యూరేట్ చేసింది. టాటా ప్లే తెలుగు క్లాసిక్స్ (1441)లో ప్రసారమయ్యే 'ఎందరో మహానుభావులు' అన్ని ప్రత్యేకమైన ఎపిసోడ్లను వీక్షకులు అందరూ టాటా ప్లే సబ్స్క్రైబర్లు నెలకు రూ.45కు వీక్షించవచ్చు.




## సోనీ బిబిసీ ఎర్త్ ఫోటోగ్రఫీ పోటీ 'వన్ వరల్డ్, మెనీ ఫ్రేమ్స్'




సోనీ బిబిసి ఎర్త్ యొక్క ఫోటోగ్రఫీ పోటీ "ఎర్త్ ఇన్ ఫోకస్" యొక్క నాల్గవ పునరావృతం ప్రారంభమైంది. సంస్థ దాని గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్ మరియు ముఖ్యమైన ప్రాజెక్టుకు ప్రసిద్ధి చెందింది. అంతులేని కాన్వాస్ కింద, ఛానల్ ఫోటోగ్రాఫర్లు "వన్ వరల్డ్, మెనీఫ్రేమ్స్" అనే నినాదంతో భారతదేశంపై తమ విభిన్నమైన చిత్రాలను ప్రదర్శించడానికి అవకాశాన్ని సృష్టించింది."ఎర్త్ ఇన్ ఫోకస్" మన ప్రపంచం వైవిధ్యాన్ని గౌరవిస్తూ, మన పర్యావరణం యొక్క గొప్పతనాన్ని సెలబ్రేట్ చేసుకుంటుంది మరియు ప్రజలు తమ లెన్స్ ద్వారా విస్తారమైన వైవిధ్యం మధ్య దాని ఐక్యతను ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తుంది. పాల్గొనేవారు తమ ఫోటోలను మైక్రోసైట్లో క్రింది సబ్కేటగిరీలు - వైబ్రెంట్ మెల్టింగ్ పాట్, ఎన్షియంట్ మార్వెల్స్ మరియు వైల్డ్లైఫ్ క్రింద వెబ్సైట్కి అప్లోడ్ చేయవచ్చు. నెలరోజుల పాటు జరిగే ఈ పోటీకి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఫోటోగ్రాఫర్ శివంగ్ మెహతా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తారు. సోనీ ఆల్ఫా అంబాసిడర్ మరియు ఇంటర్నేషనల్ లీగ్ ఆఫ్ కన్జర్వేషన్ ఫోటోగ్రాఫర్స్ సహచరుడు, శివంగ్ నైపుణ్యం మరియు వన్యప్రాణులు మరియు సంరక్షణ ఫోటోగ్రఫీ పట్ల అతని అభిరుచి అతని అవార్డు-గెలుచుకున్న పుస్తకాలు మరియు ప్రాజెక్ట్ చిరుత వంటి అసైన్మెంట్లలో హైలైట్ చేయబడ్డాయి. విభాగాల్లో మొదటి ముగ్గురు విజేతలు గోప్రో హీరో 12 మెగా బహుమతిని అందుకుంటారు మరియు సోనీ బిబిసీ ఎర్త్ ఛానెల్లో ఫీచర్ అవడానికి జీవితకాలంలో ఒకసారి అవకాశం పొందుతారు. అదనంగా, టాప్ 15 ఎంపికలు మాస్టర్క్లాస్ ద్వారా మిస్టర్ శివంగ్ మెహతా నుండి ప్రత్యేక మార్గదర్శకత్వం పొందే అవకాశాన్ని పొందుతారు. రోహన్ జైన్, బిజినెస్ ఆపరేషన్స్ హెడ్ - సోనీ ఏఏటిహెచ్ -హెడ్ - మార్కెటింగ్ %ఽ% ఇన్ఫైట్స్, ఇంగ్లీష్ క్లస్టర్, సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా మాట్లాడుతూ "ప్రేరేపిత అభిరుచి మరియు అన్వేషణకు కట్టుబడి ఉన్న ఛానెల్గా, ప్రజలు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మరియు ప్రపంచం పట్ల మా భాగస్వామ్య అభిరుచికి తోడ్పడటానికి ఒక వేదికగా 'ఎర్త్ ఇన్ ఫోకస్'ని అందించడానికి మేము సంతోషిస్తున్నాము. మేము పోటీ యొక్క నాల్గవ ఎడిషన్ను ప్రకటించినప్పుడు, మా ప్రతిభావంతులైన ఫోటోగ్రాఫర్ల ద్వారా ప్రపంచాన్ని చూడటానికి మరియు వారి అద్భుతమైన పనిని మా ప్రేక్షకులతో పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. "సోనీ బిబిసి ఎర్త్ యొక్క 'ఎర్త్ ఇన్ ఫోకస్'కి న్యాయనిర్ణేతగా శివంగ్ మెహతా, పోటీ న్యాయమూర్తి, ఎర్త్ ఇన్ ఫోకస్ ఎంపిక కావడం ఆనందంగా ఉంది. ప్రతి ఫోటోగ్రాఫర్కు ఒక విషయాన్ని గ్రహించే విభిన్న మార్గం ఉంటుంది మరియు అది వారి పని ద్వారా బాగా ప్రతిబింబిస్తుంది. 'వన్ వరల్డ్, మెనీ ఫ్రేమ్స్' యొక్క వివరణను మరియు ప్రతి ఎంట్రీ మన ప్రపంచం యొక్క గొప్పతనాన్ని ప్రతిబింబించే ప్రత్యేక దృక్కోణాలను ఎలా హైలైట్ చేస్తుందో చూడాలని నేను ఆసక్తిగా ఉన్నాను." అన్నారు.

## మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ 500 మొమెంటం 50 ఇండెక్స్ ఫండ్ ఆవిష్కరణ



ముంబై : మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ తన సరికొత్త కొత్త ఫండ్ ఆఫర్ " మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ 500 మొమెంటమ్ 50 ఇండెక్స్ ఫండ్" ను ప్రారంభించినట్లు ప్రకటించింది . ఇది భారతదేశపు మొదటి 500 మొమెంటమ్ 50 ఇండెక్స్ ఫండ్. ఎంఓఏఎంసి ద్వారా కొత్త ఫండ్ నిఫ్టీ 500 మొమెంటం 50 టోటల్ రిటర్న్ ఇండెక్స్ను ప్రతిబింబించే/ట్రాకింగ్ చేసే ఓపెన్-ఎండ్ ఫండ్. నిఫ్టీ 500 ఇండెక్స్లోని లార్జ్, మిడ్ మరియు స్మాల్ క్యాప్ సెగ్మెంట్లలో అత్యధిక మొమెంటం ఉన్న స్టాక్లకు ఫండ్ ఎక్స్పోజర్ను అందిస్తుంది. జూలై 31, 2024 నాటికి గత 1 సంవత్సరంలో ఇండెక్స్ 75.2% %ఽ% గత 5 సంవత్సరాలలో 35.9% రాబడిని అందించింది. నిఫ్టీ 500 మొమెంటం 50 బలమైన పనితీరు సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ, ఇది అధిక అస్థిరతను కూడా అనుభవించవచ్చు. మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ ఎండి-సిఈఓ . ప్రతీక్ అగర్వాల్ మాట్లాడుతూ, "ఫ్యాక్టర్ ఇన్వెస్ట్మెంట్ భారతదేశంలో చాలా కొత్తది, ఈ క్రమంలోనే పెట్టుబడి వేగంగా పెరుగుతోంది. ఆర్థిక ఏడాది 25 తొలి త్రైమాసికం నాటికి, ఫ్యాక్టర్ ఫండ్లలోని మొత్తం రూ 35,954 కోట్లలో, మొమెంటం ఫండ్లు రూ 10,353 కోట్ల వద్ద అతిపెద్ద వాటాను కలిగి ఉన్నాయి, ఇది దేశంలో మొమెంటం ఇన్వెస్ట్మెంట్ యొక్క వేగవంతమైన విస్తరణను హైలైట్ చేస్తుంది. నిఫ్టీ 500 మొమెంటం 50 టిఆర్ఐడైనమిక్ సెక్టార్ రొటేషన్ ద్వారా మార్కెట్ ట్రెండ్లను ముందుగానే సంగ్రహిస్తుంది కాబట్టి, ట్రెండింగ్ సెక్టార్లకు అనుగుణంగా మొమెంటం యొక్క సామర్థ్యానికి ఈ పెరుగుదల ఎక్కువగా కారణమని చెప్పవచ్చు. పర్యవసానంగా, నిఫ్టీ 500 మొమెంటం 50 టిఆర్ఐ గత 19 క్యాలెండర్ సంవత్సరాలలో 12 సంవత్సరాల్లో నిఫ్టీ 50 టిఆర్ఐ ని అధిగమించింది. నిఫ్టీ 500 మొమెంటం 50 నిఫ్టీ 50ని బలంగా అధిగమించింది, ఇది ప్రధానంగా మిడ్-క్యాప్ మరియు స్మాల్-క్యాప్ స్పేస్లో ఇటీవలి ర్యాలీకి కారణమని చెప్పవచ్చు, ఇది ఇండెక్స్ మొత్తం 3 సెగ్మెంట్ల నుండి మొమెంటమ్ను ఎలా విస్తృతంగా సంగ్రహిస్తుందో చూపిస్తుంది. మొత్తంమీద, నిఫ్టీ500 మొమెంటం 50 టిఆర్ఐ గత 15 సంవత్సరాలలో నిఫ్టీ 50 టిఆర్ఐని గణనీయంగా అధిగమించింది. నిఫ్టీ 500 మొమెంటం 50 టిఆర్ఐ కోసం ఇండెక్స్ ఎస్ఐపి రాబడి 1 సంవత్సరంలో 82%, 3 సంవత్సరాలలో 45.6%, 5 సంవత్సరాలలో 41.1% మరియు 10 సంవత్సరాలలో 27.4%. పోల్చి చూస్తే, నిఫ్టీ 50 టిఆర్ఐ ఆగస్టు 1, 2014 నుండి జూలై 31, 2024 వరకు అదే కాలానికి వరుసగా 35.8%, 21.6%, 21.5% మరియు 16.3% రాబడిని అందించింది. మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ - పాసివ్ ఫండ్స్ చీఫ్ ఆఫ్ బిజినెస్ ప్రతీక్ ఓస్వాల్ మాట్లాడుతూ, "నిఫ్టీ 500 మొమెంటం 50 టిఆర్ఐ తక్కువ ధర, నియమాల ఆధారిత మరియు పారదర్శక విధానం కారణంగా బలమైన పెట్టుబడి ఎంపికగా మిగిలిపోవచ్చు, లార్జ్, మిడ్ మరియు స్మాల్క్యాప్ విభాగాల్లో అధిక మొమెంటం స్టాక్లకు గురికావడం మరియు అప్వర్డ్ ట్రెండింగ్ మార్కెట్లలో దాని సామర్థ్యాన్ని అధిగమించడం, నిఫ్టీ 500 మొమెంటం 50 TRI అసాధారణమైన 76x వృద్ధిని సాధించింది.

## మెటల్ పవర్ అనలిటికల్ నుంచి మెటావిజన్-8ఐ విడుదల



హైదరాబాద్ : ప్రముఖ భారతీయ విశ్లేషణాత్మక పరికరాల తయారీ సంస్థ, మెటల్ పవర్ ఎనలిటికల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంపీఏ ), తమ తాజా ఉత్పత్తి - మెటా విజన్ -8ఐని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ వినూత్న ఆప్టికల్ ఎమిషన్ స్పెక్ట్రోమీటర్ (ఓఈఎస్) సరసమైన ధరలో , నాణ్యత పట్ల స్పృహ కలిగిన, అధిక-పనితీరు గల మౌళిక విశ్లేషణ సామర్థ్యాలతో పెరుగుతున్న భారతీయ లోహ పరిశ్రమకు మెరుగైన ఫలితాలు అందించడానికి రూపొందించబడింది, ఇది ఎంఎస్ఎంఈలు కూడా విలువ గొలుసులో దూసుకుపోయేలా చేస్తుంది. సాంప్రదాయకంగా, అధిక-నాణ్యత కలిగిన ఆప్టికల్ ఎమిషన్ స్పెక్ట్రోమీటర్ (ఓఈఎస్) వ్యవస్థలు చిన్న తయారీదారులకు ఖరీదైనవి, ఇది అధిక-పనితీరు గల మౌళిక విశ్లేషణకు వారి అవకాశాలను పరిమితం చేసింది. దేశీయంగా మరియు ఎగుమతులలో అధిక-విలువ మార్కెట్లకు సైతం వారి అవకాశాలను పరిమితం చేసింది. ఈ తాజా ఆవిష్కరణ అటువంటి ఎంఎస్ఎంఈ లు మరియు వ్యాపారాలు దశలవారీగా అధిక-ప్రమాణాలతో కూడిన పరిష్కారాలకు లభ్యతను పొందడంలో సహాయపడుతుంది, నిర్వహణ ఖర్చులను తగ్గించడంలో వారికి సహాయపడుతుంది, అదే సమయంలో దేశీయ ఓఈఎం ఒప్పందాలు మరియు ఎగుమతి అవకాశాలు రెండింటికీ అర్హత సాధించే సామర్థ్యాన్ని పెంచుతుంది. "ప్రారంభం నుండి, మెటల్ పవర్ అన్ని దశలలో వ్యాపారాలకు ప్రయోజనం చేకూర్చే ఆవిష్కరణలను తీసుకురావటంలో ముందంజలో ఉంది. పరిశ్రమలో 35 సంవత్సరాలకు పైగా మా అనుభవం, లోహ విశ్లేషణ యొక్క సంక్లిష్టతలతో పాటు విలువ లివర్ల గురించి మాకు లోతైన అవగాహనను అందించింది మరియు మేము వినూత్నమైన , పొదుపుగా ఉండే పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తాము. మా తాజా ఉత్పత్తి 99.98% వరకు స్వచ్ఛమైన లోహాలను విశ్లేషించగలదు మరియు మార్కెట్ ప్రమాణాన్ని పునర్నిర్వచించటానికి తీర్చిదిద్దబడింది, సాటిలేని నాణ్యత, అధునాతన ఫీచర్లు మరియు అసాధారణమైన విలువను అందించడం ద్వారా గణనీయమైన మార్కెట్ వాటాను పొందడంలో మాకు సహాయపడుతుంది, "అని మెటల్ పవర్ ఎనలిటికల్ మేనేజింగ్ డైరెక్టర్ ముకుంద్ పంత్ అన్నారు.

# ఎల్‌జి నుంచి కొత్త వాటర్ ప్యూరిఫైర్స్ మోడల్స్



తొమ్మిది కొత్త మోడల్స్ విడుదలతో తమ వాటర్ ప్యూరిఫైర్స్ పోర్ట్ ఫోలియోల విస్తరణను భారతదేశపు ప్రముఖ వినియోగదారు డ్యూరబుల్స్ బ్రాండ్ ఎల్జి ప్రకటించింది. వాటర్ ప్యూరిఫైర్స్ కొత్త శ్రేణి వినియోగదారుల కోసం స్వచ్ఛమైన, సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన త్రాగు నీటిని నిర్ధారించే ఆధునిక ఫీచర్స్ తో లభిస్తోంది. ఎల్జి నుండి వాటర్ ప్యూరిఫైర్స్ కొత్త శ్రేణి స్వచ్ఛమైన త్రాగు నీటిని అందిస్తుంది మరియు స్వర్గీత డాక్టర్. కేకే అగర్వాల్ స్థాపించిన ప్రముఖ జాతీయ ఆరోగ్యం సంరక్షణ ఎన్జిఓ హార్ట్ కేర్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాచే ఇవి ధృవీకరించబడ్డాయి. ఈ ప్యూరిఫైర్స్ ఆరోగ్యకరమైన త్రాగు నీరు, ఫిల్టరేషన్, నిర్వహణ, పొందుపరచడాన్ని కలిగి ఉండే ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి. సంజయ్ చిత్కారా, సీనియర్, వైస్ ప్రెసిడెంట్-హోమ్ అప్లైయెన్సెస్ %ఽ% ఎయిర్ కండిషనర్స్ మాట్లాడుతూ "వినియోగదారుపై కేంద్రీకరించబడిన బ్రాండ్ గా, అర్థవంతమైన ఆవిష్కరణ ద్వారా మా వినియోగదారుల పెరుగుతున్న అవసరాలను తీర్చడంపై మేము దృష్టి కేంద్రీకరించబడింది. మా సరికొత్త వాటర్ ప్యూరిఫైర్స్ శ్రేణి ఆధునిక భారతదేశపు కిచెన్ ప్రదేశాన్ని మెరుగుపరిచే ప్రీమియం గ్లాస్ ఫినిష్ తో అందంగా రూపొందించబడింది. ఈ కొత్త శ్రేణి స్వచ్ఛమైన త్రాగు నీటిని కేటాయిస్తుంది, మా వినియోగదారుల ఆరోగ్యం మరియు పరిశుభ్రతను మెరుగుపరుస్తుంది. ఈ కొత్త మోడల్స్ మా మార్కెట్ స్థానాన్ని మరింత శక్తివంతం చేస్తాయని మరియు మా కస్టమర్ల కోసం ఆరోగ్యకరమైన జీవన శైలికి తోడ్పడతాయని మేము ఆత్మవిశ్వాసం కలిగి ఉన్నాము."అని అన్నారు.

## పయనీర్, మొబిలిటీ ఏఐ తో ఆటోమోటివ్ సేఫ్టీ

న్యూఢిల్లీ: జపాన్లోని పయనీర్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ పయనీర్ ఇండియా తన మొబిలిటీ ఏఐ పోర్ట్ఫోలియో నుంచి భారత్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన డాష్ కెమెరాల శ్రేణిని ప్రవేశపెట్టింది. పయనీర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనికేత్ కులకర్ణి మాట్లాడుతూ, "నాణ్యత మరియు పనితీరుకు సంబంధించి వినియోగదారుల అంచనాలను అధిగమించి, కొత్త మొబిలిటీ అనుభవాలను సృష్టించడంపై మేము శ్రద్ధగా దృష్టి సారించాము. అధునాతన మొబిలిటీ మరియు ఇన్ఫోటైన్మెంట్ సొల్యూషన్లపై పయనీర్ బృందం భారతీయ మరియు గ్లోబల్ ఆటోమోటివ్ ఓఈఎంలతో కలిసి పనిచేస్తోంది. అంతకుముందు ఆగస్టు 23 న, సంస్థ గురుగ్రామ్ మరియు బెంగళూరులో అడ్వాన్స్ ఆర్%ఽ%డి సెంటర్ను ప్రారంభించింది. ఇది భారతీయ మరియు ప్రపంచ మార్కెట్ల కోసం ఆవిష్కరణలు మరియు ఉత్పత్తులపై దృష్టి పెట్టింది. భారతదేశంలో డ్యాష్బోర్డ్ కెమెరా మార్కెట్ 2024 నుండి 2030 వరకు 15-16% చొప్పున పెరుగుతుందని భావిస్తున్నారు. మా కొత్త స్మార్ట్ డాష్ కెమెరా పోర్ట్ఫోలియో ఈ వృద్ధిలో గణనీయమైన వాటాను క్యాప్చర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది."అన్నారు. పయనీర్ ఇండియా ప్రొడక్ట్, ఆర్%ఽ%డి వైస్ ప్రెసిడెంట్ మనీష్ భాసిన్, పోర్ట్ఫోలియో రియర్ టెక్నాలజీ విజన్ ను వివరిస్తూ "పయనీర్ ఇండియా అడ్వాన్స్ మా లక్ష్యం సాంకేతిక పరిజ్ఞానం యొక్క సరిహద్దులను నిరంతరం పెంచడం, కార్లను సురక్షితంగా మరియు మరింత సురక్షితంగా చేయడానికి సహాయపడే ఉత్పత్తులను రూపొందించడం. మా ఉత్పత్తులు 'ఊహించని సంఘటనలను' పర్యవేక్షించడానికి, గుర్తించడానికి మరియు రికార్డ్ చేయడానికి మరియు సంభావ్య బెదిరింపులను నిరోధించడానికి విజన్ ఏఐ, ఇమేజ్ క్వాలిటీ ఎన్హాన్స్మెంట్ మరియు సెన్సార్ అనలిటిక్స్ను ఉపయోగిస్తాయి. భారతీయ మార్కెట్ పై ప్రత్యేక దృష్టితో సృజనాత్మక ఉత్పత్తులను వేగంగా సృష్టించగల ఒక బృందాన్ని నిర్మించడం నా లక్ష్యం. మా ఇన్నోవేషన్ పైప్ లైన్లో మరెన్నో లాంచ్లతో ఇలాంటి అనేక లాంచ్లలో ఈ డాష్ కెమెరాలను మొదటిదిగా ప్రకటించగలిగినందుకు నేను సంతోషిస్తున్నాను" అని అన్నారు.



# ఆకర్షణీయమైన రీతిలో కొత్త హ్యుందాయ్ అల్కాజర్!

గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ ( హెచ్ఎంఐఎల్ ) ఈరోజు ఆకర్షణీయమైన కొత్త హ్యుందాయ్ అల్కాజర్ ను 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఎంటి (75) ప్రారంభ ధర రూ. 14,99,000 , 1.5లీ డీజిల్ ఎగ్జిక్యూటివ్ ఎంటి (75) ప్రారంభ ధర రూ. 15,99,000 వద్ద విడుదల చేసింది. కస్టమర్ ప్రయాణ అనుభవాలను పునర్నిర్వచించడం తో పాటుగా 6 మరియు 7 సీట్ల ప్రీమియం ఎస్ యువి వారి ప్రయాణాలను దాని వైభవం , సౌకర్యం %ఽ% సౌలభ్యం, సాంకేతికత, శక్తివంతమైన పనితీరు మరియు అధునాతన భద్రతా లక్షణాలతో మెరుగుపరుస్తుంది.ఈ ఆవిష్కరణ సందర్భంగా హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్సూ కిమ్ మాట్లాడుతూ, "హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ వద్ద, మా విభిన్నమైన మరియు వైవిధ్యమైన ఉత్పత్తుల ద్వారా కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మేము కట్టుబడి ఉన్నాము. వారి అంచనాలను మించి నిరంతరం అభివృద్ధి చెందుతున్నప్పుడు మారుతున్న కస్టమర్ అవసరాలను వినడానికి మేము కట్టుబడి ఉంటాము. ఆకర్షణీయమైన కొత్త హ్యుందాయ్ అల్కాజర్ ఈ నిబద్ధతకు నిదర్శనం. ఎస్ యువి విభాగంలో వైభవం , సౌలభ్యం %ఽ% సౌకర్యం ను మరింత పెంచే తెలివైన , వైవిధ్యమైన మరియు శక్తివంతమైన ఎస్ యువి ని విడుదల చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ఎస్ యువి మా కస్టమర్లకు ప్రత్యేకమైన విలువ ప్రతిపాదనలను అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము..." అని అన్నారు.



## వేదాంత జింక్ సిటీ హాఫ్ మారథాన్ లోగో ఆవిష్కరణ




ఆదివారం, 29 సెప్టెంబర్ 2024న నిర్వహించవలసిన మారథాన్ కోసం రిజిస్ట్రేషన్స్ ప్రారంభం ప్రారంభోత్సవపు కార్యక్రమానికి ఉదయ్ పూర్ కలక్టర్ అరవింద్ పోస్వాల్, ఉదయ్ పూర్, ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు అజయ్ పాల్ లాంబా మరియు సెప్టెంబర్ 29,2024న ప్రారంభమయ్యే వేదాంత జింక్ సిటీ హాఫ్ మారథాన్ ను ప్రకటించడం ద్వారా గ్రామీణ పోషకాహార లోపానికి వ్యతిరేకంగా పోరాడటంలో హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ (ఎన్ఎస్ఈ: హింద్ జింక్) పెద్ద చర్యను చేపట్టింది. ఈ గొప్ప కార్యక్రమానికి చిహ్నంగా, కంపెనీ అధికారిక మారథాన్ పోస్టర్ ను విడుదల చేసింది, జింక్ సిటీగా పేరు పొందిన ఉదయ్ పూర్ లో అందమైన దృశ్యాలను ఈ పోస్టర్ ప్రధానంగా చూపించింది మరియు చరన్ ఫర్ జీరో హంగర్ వంటి గొప్ప లక్ష్యం ద్వారా గ్రామీణ పోషకాహార లోపంతో పోరాడే కీలకమైన ఇతివృత్తానికి ప్రాధాన్యతనిచ్చింది. ప్రశాంతమైన ఫతే సాగర్ సరస్సు ద్వారా ప్రేరేపణ పొందిన ఆకర్షణీయమైన నీలి రంగు అధికారిక రేస్-డే జెర్సీ కూడా ఉదయ్ పూర కలక్టర్ అరవింద్ పోస్వాల్, ఉదయ్ పూర్ పోలీసు ఇన్ స్పెక్టర్ జనరల్ అజయ్ పాల్ లాంబా, హిందూస్థాన్ జింక్ సిఈఓ మరియు మారథాన్ ను ఆరాధించే అరుణ్ మిశ్రా, మరియు ఎనీబడీ కెన్ రన్ (ఏబిసిఆర్) స్థాపకుడు డాక్టర్ మనోజ్ సోనీల సమక్షంలో విడుదలైంది.

# భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు నిర్ధారణ



ఢిల్లీ: ప్రపంచాన్ని భయపెడుతున్న మంకీపాక్స్ భారతదేశంలోకూడా ప్రవేశించింది. భారత్లో మంకీపాక్స్ కేసు నిర్ధారణ అయ్యింది. విదేశాల నుంచి భారత్కు వచ్చిన ఓ యువకుడిలో మంకీపాక్స్ లక్షణాలు గుర్తించారు. దీంతో వెంటనే ఐసోలేషన్లో ఉంచి నమూనాలను లేబొరేటరీకి పంపించారు. అది పశ్చిమ ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్-2 రకంగా తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఇటీవల ప్రకటించి అత్యయిక స్థితికి కారణమైన క్లేడ్-1 కాదని, ప్రస్తుతానికి ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. బాధితుడి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని తెలిపింది. గతంలో భారత్లో వెలుగు చూసిన (జులై 2022 నుంచి) 30కేసుల మాదిరిగానే ఈ కేసు ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. డబ్ల్యూహెచ్వో ఇటీవల ప్రకటించిన ఆందోళనకర క్లేడ్-1రకం కాదని స్పష్టం చేసింది. మంకీపాక్స్ 1958లో డెన్మార్క్లో తొలిసారి కోతుల్లో వెలుగు చూసింది. 1970లో మానవుల్లో తొలిసారి గుర్తించారు. 2005లో కాంగోలో వేల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. 2017 తర్వాత నైజీరియా సహా అనేక దేశాలకు వ్యాపించింది. 2022నుంచి మళ్లీ విస్తృతంగా వ్యాప్తి చెందుతూ అనేక దేశాలకు పాకింది. 2022 నుంచి ఆగస్టు 2024 వరకు 120 దేశాల్లో వెలుగుచూడగా.. సుమారు లక్ష కేసులు నిర్ధరణ అయ్యాయి. కాంగోలో ఆందోళనకర స్థాయిలో ప్రాణాంతకవైరస్ వ్యాపిస్తోంది.

# భారత్‌కు యూఏఈ న్యూక్లియర్ ప్లాంట్ బాధ్యతలు

● నిర్వహణ విషయాల్లో కలిసి పనిచేయనున్న ఇరుదేశాలు ● భారత్‌లో ఫుడ్ పా ర్క్ అభివృద్ధిపైనా ఒప్పందం ● ఎంఓయూపై ఇరుదేశాలు సంతకం ● మోడీతో భేటీ అబుదాబి క్రౌన్ ప్రిన్స్ భేటీ ● ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చలు

ఢిల్లీ: అబుధాబి యువరాజు షేక్ ఖాలిద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ పర్యటన వేళ సోమవారం భారత్, యూఏఈ మధ్య పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. అణు ఇంధనం, పెట్రోలియం రంగాల్లో పరస్పర సహకారానికి సంబంధించిన కొన్ని అవగాహనా ఒప్పందాల(ఎంఓయూ)పై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. యూఏఈకి చెందిన ఎమిరేట్స్ న్యూక్లియర్ ఎనర్జీ కంపెనీ, భారత్కు చెందిన న్యూక్లియర్ పవర్ కోఆపరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్పీసీఐఎల్) మధ్య ఒక ఎంఓయూ కుదిరింది. ఇందులో భాగంగా యూఏఈలోని బరఖా న్యూక్లియర్ పవర్ ప్లాంటు కార్యకలాపాలు, నిర్వహణ విషయాల్లో ఇరుసంస్థలు కలిసి పనిచేయనున్నాయి. అబుధాబి నేషనల్ ఆయిల్ కంపెనీ నుంచి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్కు ఎల్ఎన్జీ సప్లైకు సంబంధించిన దీర్ఘకాలిక ఒప్పందాన్ని ఇరుదేశాలు కుదుర్చుకున్నాయి. భారత్లో ఫుడ్ పార్కు అభివృద్ధికి సంబంధించి గుజరాత్ ప్రభుత్వం, అబుధాబికి చెందిన పీజేఎస్సీ కంపెనీ మధ్య ఒప్పందం కుదిరింది.

రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం భారత్కు వచ్చిన అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్తో ప్రధాని మోడీ సోమవారం భేటీ అయ్యారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్లో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. భారత్, అబుదాబిల మధ్య వ్యూహాత్మక సంబంధాలను పెంచడంపై దృష్టి సారించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరి, పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా, అబుదాబి యువరాజు భారత్కు రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. షేక్ ఖలీద్ పర్యటనపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్లో పోస్ట్ చేస్తూ.. 'భారత్, యూఏఈలు చరిత్రాత్మకంగా సన్నిహిత సంబంధాలను పంచుకుంటాయి. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం రాజకీయ, వాణిజ్యం, పెట్టుబడి, కనెక్టివిటీ, ఇంధనం, సాంకేతికత, విద్య సహా



అనేక రంగాలలో మంచి సహకారం ఉంది' అని పేర్కొంది. క్రౌన్ ప్రిన్స్ ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, అభివృద్ధి చెందుతున్న రంగాల్లో నూతన భాగస్వామ్యానికి తెరుస్తుందని తెలిపింది. భారత పర్యటనలో భాగంగా క్రౌన్ ప్రిన్స్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోనూ భేటీ కానున్నారు. అలాగే ముంబైలో మంగళవారం జరిగే బిజినెస్ ఫోరమ్ సదస్సులో పాల్గొననున్నారు.

# జీఎస్టీపై కేంద్రం కీలక నిర్ణయం

● నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జీఎస్టీ కౌన్సిల్ భేటీ ● ఆరోగ్య, బీమా ప్రీమియంలపై జీఎస్టీని తగ్గించడంపై త్వరలోనే నిర్ణయం ● సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే 18శాతం జీఎస్టీ తగ్గించాలని ఆలోచిస్తున్నాం: నిర్మలా



ఢిల్లీ: సోమవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆర్థిక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. క్యాన్సర్ సంబంధింత మెడిసిన్ పై జీఎస్టీ తగ్గించాలని నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. క్యాన్సర్ మందులపై ఇది వరకు 12 శాతం జీఎస్టీ ఉండగా.. ప్రస్తుతం దానిని 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. అలాగే నమ్కీన్ పై కూడా 18 శాతం ఉన్న జీఎస్టీని 12 శాతానికి తగ్గించారు. తాజాగా సవరించిన జీఎస్టీ రేటు తో క్యాన్సర్ చికిత్స ఖర్చులు మరింత తగ్గుతాయని ఆమె తెలిపారు. ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీని ప్రస్తుతమున్న 18 శాతం నుంచి తగ్గించడంపై జీఎస్టీ కౌన్సిల్ ఏకాభిప్రాయానికి వచ్చింది. తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని సంబంధిత వర్గాలు తెలిపాయి. లైఫ్, హెల్త్, రీఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు ప్రభావం, డేటా, విశ్లేషణలతో కేంద్ర, రాష్ట్ర పన్ను అధికారులతో కూడిన ఫిట్మెంట్ కమిటీ సోమవారం ఒక నివేదికను సమర్పించింది. అలాగే హెల్త్ ఇన్సైన్స్ లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కౌన్సిల్ సభ్యులందరు ఏకాభిప్రాయం తెలిపారని.. నవంబర్ లో జరిగే సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పుకొచ్చారు. ఇదే నిజమైతే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట లభించనుంది. అలాగే జీఎస్టీ కౌన్సిల్ ఎంపిక చేసిన స్నాక్స్లు జీఎస్టీ రేటులో కోత విధించింది. ఈ జీఎస్టీ రేటును 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించేసింది. ఇంకా ప్రైవేట్ యూనివర్సిటీలు, కేంద్రం ఏర్పాటు చేసే విద్యా సంస్థలకు వచ్చే ఫండ్స్పై జీఎస్టీ ఉండదని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అయితే కారు సీట్లపై మాత్రం జీఎస్టీని పెంచేశారు. ఇది వరకు ఇది 18 శాతంగా ఉండేది. అయితే ఇప్పుడు దీన్ని 28 శాతానికి పెంచేశారు. అలాగే సీనియర్ సిటిజన్ల కోసం మాత్రమే మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకురావాలనే అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఈవీ చార్జింగ్ స్టేషన్లపై ట్యాక్స్ అంశాన్ని పునపరిశీలిస్తామని జీఎస్టీ కౌన్సిల్ పేర్కొంటోంది. ఆన్లైన్ పేమెంట్లకు సంబంధించి పేమెంట్ అగ్రిగేటర్ల పన్ను చెల్లింపు అంశం చర్చకు రాలేదని కౌన్సిల్ వెల్లడించింది. కన్స్యూమర్ల కోసం బీ2సీ ఇ-ఇన్వాయిసింగ్ సేవలను తీసుకువచ్చేందుకు కౌన్సిల్ అంగీకారం తెలిపింది. అయితే ఈ సేవలు స్వచ్ఛందంగా ఉంటాయని తెలిపింది. ఎంపిక చేసిన రాష్ట్రాల్లో అమలు చేస్తామని పేర్కొంది.

# మోడీ జన్మదినం నాడు 'సేవా పఖ్వారా'

● సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వరకు సేవా కార్యక్రమాలు ● పారా ఒలంపిక్ క్రీడాకారులకు సన్మానం ● అన్ని పాఠశాలలు, ఆస్పత్రుల ప్రాంగణాలకు రంగులు ● అవసరమైన సామగ్రి విరాళంగా అందించనున్న బీజేపీ



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు బీజేపీ సిద్ధమైంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 మహాత్మాగాంధీ జయంతి వరకు 'సేవా పఖ్వారా' పేరుతో దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపింది. ఇందులో భాగంగా పారా ఒలంపిక్ క్రీడాకారులను సన్మానించడంతో పాటు రక్తదానం, వికలాంగులకు సహాయక పరికరాల పంపిణీ సహా పలు కార్యక్రమాలు చేపట్టనుంది. అలాగే హెల్త్ క్యాంపులు సైతం నిర్వహించనుంది. ఈ నెల 17న అన్ని జిల్లాల్లో రక్తదాన శిబిరాలు, 28 నుంచి 24వరకు అన్ని పాఠశాలలు, ఆస్పత్రుల ప్రాంగణాలకు రంగులు వేయడంతో పాటు అవసరమైన సామగ్రిని విరాళంగా అందించనుంది. 23న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 60 ఏళ్లు పైబడిన వృద్ధ మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపింది. ప్రధాని మోడీ వ్యక్తిత్వం, విజయాలపై ఎగ్జిబిషన్ సైతం నిర్వహించనుంది. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ ప్రజా ప్రతినిధులు చురుకుగా పాల్గొనాలని సూచించింది. ప్రజాసేవ, సామాజిక సంక్షేమం, జాతీయ ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని బీజేపీ ఓ ప్రకటనలో వెల్లడించింది. దీని కోసం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా జాతీయ స్థాయిలో ఓ టీమ్ను ఏర్పాటు చేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్ను సమన్వయకర్తగా నియమించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు సరోజ్ పాండే, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, జాతీయ కార్యదర్శి మంజీందర్ సింగ్ సిర్సా, సమీర్ ఒరాన్, హరీష్ ద్వివేది, రాజీవ్ చంద్రశేఖర్, నీరజ్ శేఖర్, అపరాజిత సారంగి బృందంలో సభ్యులుగా ఉన్నారు.

# వైద్యులు తక్షణం విధుల్లో చేరాల్సిందే

● సాయంత్రం 5లోపు విధుల్లో చేరాలి ● డాక్టర్లకు సుప్రీంకోర్టు అల్టిమేటం ● డ్యూటీలో చేరితే ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తాం ● చేరకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకునే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానిదే

ఢిల్లీ: కోల్కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో ట్రైనీ డాక్టర్ పై జరిగిన లైంగిక దాడి, హత్య ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న వైద్యులకు సుప్రీంకోర్టు అల్టిమేటం జారీ చేసింది. మంగళవారం సాయంత్రం 5గంటలలోగా విధుల్లో చేరాలని ఆదేశించింది. ఈ టైంలోగా డ్యూటీలో చేరితే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని తెలిపింది. లేదంటే రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే చర్యలను ఆపలేమని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై దాఖలైన సుమోటో కేసును సీజేఐ చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. గడువులోగా డాక్టర్లు డ్యూటీలో చేరడంలో విఫలమైతే, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సైతం డాక్టర్ల భద్రతపై విశ్వాసం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ధర్మాసనం తెలిపింది. ప్రత్యేక డ్యూటీ గదులు, టాయిలెట్ సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటుతో సహా వైద్యుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. 'ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆస్పత్రుల్లో వైద్యుల భద్రతను నిర్ధారించడానికి జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు పరిస్థితిని పరిష్కరించాలి. పురుష, మహిళా డాక్టర్లకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడంతోపాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి' అని సూచించింది. వైద్యుల తరఫు న్యాయవాది తమకు మూడు రోజులు అవసరమని చెప్పగా వారికి ఇప్పటికే రెండు రోజుల సమయం ఇస్తున్నట్లు సీజేఐ చెప్పారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సైనికులందరికీ నివాసం ఉండేలా ఇళ్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర హెూంశాఖ కార్యదర్శిని ధర్మాసనం ఆదేశించింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. 'వైద్యులు తిరిగి పనిలోకి వచ్చేలా చూడాలని కోరుకుంటున్నాం మేము వారికి భద్రత కల్పిస్తాం. కానీ వారు విధుల్లో చేరాలి' అని వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను న్యాయస్థానం సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. వైద్యురాలికి సంబంధించిన ఫొటోలు, దృశ్యాలు అన్నీ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల నుంచి వెంటనే తొలగించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు కోల్ కతా పోలీసులు ఎందుకు ఆలస్యం చేశారని మరోసారి ప్రశ్నించింది. హత్యాచార ఘటనపై సోమవారం మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. అలాగే నిరసన చేపడుతోన్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించింది. మరోవైపు కేసు దర్యాప్తుపై కొత్త నివేదికను



సమర్పించాలని సీబీఐని నిర్దేశించిది. ఫోరెన్సిక్ నివేదిక కోసం మృతదేహం వద్ద సేకరించిన శాంపిల్స్ను దిల్లీ ఎయిమ్స్కు పంపాలనుకుంటున్నట్లు సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం కోర్టుకు తెలిపారు. 'ముందుగా పోలీసులు సేకరించిన శాంపిల్స్ ను బంగాల్లోని సీఎఫ్ఎస్ఎల్కు తరలించి పరీక్షలు చేశారు. ఈ నివేదిక మా దగ్గర ఉంది. ఇప్పుడు ఆ నమునాలను సీబీఐ ఎయిమ్స్ పంపాలనుకుంటుంది.' అని సుప్రీం కోర్టుకు తెలిపారు. కొత్త నివేదికను సెప్టెంబర్ 17న సమర్పించాలని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం సీబీఐని ఆదేశించింది.


# తెలుగు భాష చాలా ముఖ్యం: రాహుల్

● కాదంటే అక్కడి వారిని అవమానించినట్లే ● అమెరికాలో ప్రవాస భారతీయులతో రాహుల్ గాంధీ మాటామంతీ ● తెలుగు భాషను ప్రత్యేకంగా ప్రస్తావించిన రాహుల్ ● భారతదేశం రాష్ట్రాల సమాఖ్య: రాహుల్ గాంధీ

డాలస్: అమెరికాలో పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డాలస్లోని ప్రవాస భారతీయులతో ముచ్చటించారు. మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్న ఆయన.. భాషలు, సంప్రదాయాల పేరుతో ఎవర్నీ వేరు చేసి చూడొద్దని అన్నారు. ఈసందర్భంగా తెలుగు భాష గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. "భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది. సమానంగా చూపిస్తుంది. అంతేగానీ.. ఒక రాష్ట్రం బెస్ట్.. మరో రాష్ట్రం సెకండ్ బెస్ట్ అని అందులో ఎక్కడా ఉండదు. ఈ గీతం మన దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా చెబుతుంది. అప్పుడు ఒక రాష్ట్రం కంటే ఇంకో రాష్ట్రం ఎక్కువా కాదు.. తక్కువా కాదు. అలాగే భాష, సంప్రదాయాలు కూడా. తమిళం మాట్లాడేవారు మాకు నచ్చరు అని.. హిందీ మాట్లాడేవారే ఇష్టమని మనం చెప్పడం సరికాదు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. "తెలుగునే తీసుకోండి.. మనం తెలుగు అని చెబుతున్నప్పుడు అది కేవలం భాష కాదు..ఒక చరిత్ర, ఒక సంప్రదాయం, సంస్కృతి. హిందీతో పోలిస్తే తెలుగు భాష అంత ముఖ్యం కాదని ఒకవేళ ఆ రాష్ట్ర ప్రజలకు మీరు చెప్పినట్లయితే.. వారిని మీరు అవమానించినట్లే..! అలా పోలుస్తూ.. తెలుగు చరిత్ర, అక్కడి సంప్రదాయం, సంస్కృతి, పూర్వీకులు ముఖ్యం కాదని మీరు చెప్పినట్లే..!" అని కాంగ్రెస్ ఎంపీ అన్నారు. ఈ చిన్న తేడాను కొందరు అర్థం చేసుకోకపోవడం వల్లే భారత్లో దీనికోసం పోరాటం జరుగుతోందంటూ బీజేపీపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు.

**భారత రాజకీయాల్లో ప్రేమ, గౌరవం లేవు:** భారత రాజకీయాలపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ రాజకీయాల్లో ప్రేమ, గౌరవం, వినయం కనిపించడం లేదని అన్నారు. టెక్సాస్లోని భారత-అమెరికన్ కమ్యూనిటీతో సంభాషించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలంపై ఆయన విమర్శలు గుప్పించారు. భారత్ అంటే ఒకటే ఆలోచన అని ఆర్ఎస్ఎస్ నమ్ముతుందని..కానీ కాంగ్రెస్ మాత్రం బహుళ ఆలోచనలని విశ్వసిస్తుందన్నారు.

**భారత్ లోనూ అమెరికాలో ఉన్నట్లే ఉండాలి:** "అమెరికా లో ఉన్నట్లే.. దేశంలోనూ అందరికీ ప్రాతినిధ్యం ఉండాలని మేం కోరుకుంటాం. కులం, మతం, భాష, చరిత్ర, సంప్రదాయాలతో సంబంధం లేకుండా అందరూ కలలు కనేందుకు అర్హులే. కానీ, భారత్లో పరిస్థితి వేరుగా ఉంది. ఇప్పుడు వాటన్నింటి కోసం పోరాడాల్సి వస్తుంది. భారత ప్రధాని మోడీ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, ఈ విషయాన్ని భారతదేశంలోని మిలియన్ల మంది ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకున్నారని రాహుల్ వివరించారు. లోక్సభ ఎన్నికల్లో ప్రజల పోరాటం ఏంటో అర్థమైంది."అని రాహుల్అన్నారు." భారత రాజకీయ వ్యవస్థలో లేనిది ప్రేమ, గౌరవం, వినయం అని బావిస్తున్నా. రాజకీయ నేతలు కులం,మతం,భాషలు, రాష్ట్రాలకు ఇలా అన్నింటికి అతీతంగా అందరిపై ప్రేమ ఉండాలి. కేవలం శక్తిమంతులనే గాక, భారత్ను నిర్మించేందుకు ప్రయత్నించే అందరినీ గౌరవించాలి. వీటన్నిటిని రాజకీయాల్లో తిరిగి తీసుకొచ్చేందుకే నిరంతరం పనిచేస్తున్నా" అని రాహుల్ స్పష్టం చేశారు. లోక్ సభ ఎన్నికలతోనే బీజేపీ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో అర్థమైపోయిందని రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల ఫలితాలు పరోక్షంగా ప్రస్తావిస్తూ బీజేపీ అంటే భయం పోయిందని ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. దేశ సంప్రదాయాలు, భాషలపై బీజేపీ దాడి చేస్తోందని చాలా మంది చెప్పారని



పేర్కొన్నారు. రాజ్యాంగంపై దాడిని ఎన్నటికీ అంగీకరించబోమని ప్రజలు చాలా స్పష్టంగా చెప్పారని రాహుల్ అన్నారు. భారత్ జోడో యాత్ర తనను ఎంతగానో మార్చిందని వెల్లడించారు. ఆ యాత్ర తర్వాత తన ఆలోచనా విధానం మారిపోయిందన్నారు. ప్రజలతో కొత్త బంధాలు ఏర్పరుచుకున్నానని అన్నారు. దానివల్లే రాజకీయాల్లో ప్రేమ అనే కొత్త చాప్టర్ ని తీసుకొచ్చామని తెలిపారు.

**చైనాలో నిరుద్యోగ సమస్య ఎందుకు లేదంటే..** భారత్- అమెరికా కమ్యూనిటీతో మాట్లాడకముందు టెక్సాస్ యూనివర్సిటీలో విద్యార్థులతో రాహుల్ భేటీ అయ్యారు. భారత్, అమెరికా సహా కొన్ని పశ్చిమ దేశాలన్నింటిలో నిరుద్యోగ సమస్య ఉందని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఆయా దేశాలను నిరుద్యోగ సమస్య తీవ్రంగా వేధిస్తోందని గుర్తుచేశారు. కానీ మన భారత్ పొరుగు దేశమైన చైనాలో మాత్రం నిరుద్యోగ సమస్య వల్ల అక్కడ పెద్దగా ఎలాంటి ఇబ్బందులు కనిపించవని అన్నారు. చైనా నిరుద్యోగ సమస్యను అధిగమించడానికి ప్రధాన కారణం, ఉత్పత్తి రంగంలో ఆధిపత్యం సాధించడమేనని తెలిపారు. స్వయం ఉపాధితోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతుల్లో చైనా దూసుకుపోతుండడం వల్ల నిరుద్యోగ సమస్యను అధిగమించిందన్నారు. అందుకే ఉత్పత్తి, తయారీ రంగంపై భారత్ మరింత దృష్టి సారిస్తే మేలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# థాయిలాండ్‌లో 128 అడుగుల గణేష్ విగ్రహం



బ్యాంకాక్: గణేష్ ఉత్సవాలు మొదలవగానే అతిపెద్ద వినాయకుడి విగ్రహాలు ఎక్కడున్నాయి.. ఏ ప్రాంతంలో భారీ గణనాథులను ఏర్పాటు చేశారనే ప్రశ్నలు మొదలవుతాయి. అయితే.. మన భారతదేశంలోనే కాదు వేరే దేశంలో కూడా గణపతి భారీ విగ్రహం ఉంది. అది ఎక్కడంటే.. థాయిలాండ్, ఖ్లాంగ్ ఖ్వాన్ ప్రాంతంలోని గణేష్ ఇంటర్నేషనల్ పార్క్లో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం 128 అడుగులు.. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గణేష్ విగ్రహంగా గుర్తింపు పొందింది. థాయ్లాండ్లోని చాచోయింగ్సావో నగరం.. సిటీ ఆఫ్ గణేశ్ పేరుతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడ 3 భారీ వినాయకుడి విగ్రహాలు ఉన్నాయి. వాటిలో ఒకటి అతి పెద్దది. ఈ విగ్రహాన్ని 2012 సంవత్సరంలో ఖ్లాంగ్ ఖ్వేన్ ప్రాంతంలోని గణేష్ ఇంటర్నేషనల్ పార్క్లో స్థాపించారు. దీని నిర్మాణానికి దాదాపు నాలుగు సంవత్సరాలు పట్టింది. విగ్రహం తయారీ పనులు 2008 నుండి 2012 వరకు జరిగాయి. ఈ భారీ విగ్రహాన్ని కాంస్యంతో నిర్మించారు. విగ్రహం యొక్క ప్రత్యేకత ఏమిటంటే.. తల భాగంలో తామర పువ్వు.. మధ్యలో ఓం చిహ్నం ఉంటుంది. ఈ గణనాథుడిని నిలుచుని ఉన్నట్లు తయారు చేశారు. విగ్రహానికి నాలుగు చేతులు ఉంటాయి. ఈ భారీ విగ్రహంతో పాటు గణేష్ ఇంటర్నేషనల్ పార్క్లో మొత్తం 32 వినాయక విగ్రహాలు వివిధ భంగిమల్లో తయారు చేశారు. ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. అందులో మీరు గణేశ విగ్రహాలు, గణేశుడి వివిధ రూపాల గురించి తెలుసుకోవచ్చు. థాయ్లాండ్తో పాటు.. ఈ పార్క్ కు ప్రపంచం నలుమూలల నుండి వచ్చే పర్యాటకులకు కేంద్రంగా మారింది. థాయ్లాండ్లో బౌద్ధమతాన్ని అనుసరించే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ.. ఇక్కడి ప్రజలు గణేశుడిపై అమితమైన విశ్వాసం కలిగి ఉంటారు. గణేష్ చవితి వంటి ప్రత్యేక సందర్భాలలో ఈ పార్కు, ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు.

# త్వరలో జెలెన్‌స్కీ భారత్ పర్యటన

● డిసెంబర్‌లోగా పర్యటించే అవకాశం



కీవ్: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ త్వరలోనే భారత్కు రానున్నట్లు తెలుస్తోంది. పర్యటన తేదీలు ఖరారు కానప్పటికీ.. ఈ ఏడాది చివరి నాటికి భారత్లో పర్యటించే అవకాశం ఉందని ఉక్రెయిన్ రాయబారి వెల్లడించారు. ఇటీవల ఉక్రెయిన్లో పర్యటించిన ప్రధాని మోడీ .. భారత్కు రావాలని జెలెన్స్కీని ఆహ్వానించిన సంగతి తెలిసిందే. "ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ ఏడాది చివర్లో ఇక్కడ పర్యటించే అవకాశం ఉంది. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇదో ముందడుగు అవుతుంది. ప్రపంచ వ్యాప్తం గా శాంతి స్థాపనపై చర్చించేందుకు ఇద్దరు నేతలకు ఇది గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది" అని భారత్లోని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్చుక్ పేర్కొన్నారు. మరోవైపు.. రెండున్నరేళ్లుగా యుద్ధంతో సతమతమవుతోన్న ఉక్రెయిన్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 23న పర్యటించారు. 1991లో సోవియట్ నుంచి విడిపోయి ఉక్రెయిన్గా ఏర్పడిన తర్వాత ఓ భారత ప్రధాని ఆ దేశాన్ని సందర్శించడం అదే తొలిసారి. ఈ నేపథ్యంలో చర్చలు, దౌత్యమార్గాల్లో ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని.. ఇందుకు అన్నివిధాలా కృషి చేస్తామని భారత్ భరోసా కల్పిస్తోన్న సంగతి తెలిసిందే.

# కమలాహారిస్ ప్రచారంలో 'నాటునాటు' సాంగ్

● వాడీ వేడీగా అమెరికా ఎన్నికల ప్రచారం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచదేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. భారత మూలాలున్న అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ ప్రచారంలోనే భారత్కు అస్కార్ అవార్డు తెచ్చిపెట్టిన 'నాటునాటు' భాగమైంది. ఆ పాట స్ఫూర్తితో భారత-అమెరికన్ లీడర్ అజయ్ భుటోరియా 'నాచో నాచో' పేరుతో హిందీ గీతాన్ని విడుదల చేశారు. హారిస్ ప్రచార కార్యక్రమ చిత్రాల సమాహారంగా దానిని రూపొందించారు. "నాచో నాచో" కేవలం పాట కాదు. అది ఒక ఉద్యమం. దక్షిణాసియా అమెరికన్ కమ్యూనిటీతో అనుసంధానం కావడమే మా ప్రచార లక్ష్యం. 4.4 మిలియన్ల ఇండియన్ అమెరికన్ ఓటర్లు, 6 మిలియన్ల దక్షిణాసియా ఓటర్లు ఈ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులు. 2024 అధ్యక్ష రేసులో కమలా హారిస్ను విజయపథాన నడిపించేలా వారి ఓట్లను కూడగట్టడమే మా లక్ష్యం. 2020లో దక్షిణాసియా, ఆఫ్రికన్ అమెరికన్ సంతతికి చెందిన మొదటి మహిళను ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకోవడం ద్వారా మనం చరిత్ర సృష్టించాం. ఇప్పుడు ఆమెను తదుపరి ప్రెసిడెంట్గా ఎన్నుకునే సమయం వచ్చింది" అని అజయ్ వెల్లడించారు. ఈ ఎన్నికలో కమల గెలిస్తే.. 248 ఏళ్ల అమెరికా చరిత్రలో అధ్యక్ష పీఠాన్ని అధిరోహించిన తొలి మహిళగా ఆమె నిలుస్తారు. సెప్టెంబర్ 10న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య తొలి డిబేట్ జరగనుంది. ఈ క్రమంలో విడుదలైన సర్వేల్లో అధ్యక్ష పోరులో ఇద్దరి మధ్య పోటీ హెూరాహెూరీగా ఉంటుందని వెల్లడైంది. తొలుత డెమోక్రాటిక్ పార్టీ తరఫున ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ బరిలో ఉన్నారు. అయితే ఆయన ఆరోగ్యంపై వివిధ వర్గాల నుంచి పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. గతంలో బైడెన్-ట్రంప్ టీవీ సంవాదాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనించింది. ఈ చర్చలో ఇరువురు నేతలు ఒకరిపై ఒకరు తీవ్రంగా విమర్శలు చేసుకున్నప్పటికీ ట్రంప్దే పైచేయిగా అంతా భావించారు. 81 ఏళ్ల బైడెన్ పలు మార్లు తడబాటుకు గురయ్యారు. దాంతో ఆ రేసు నుంచి ఆయన వైదొలగడంతో హారిస్కు మార్గం సుగమమైంది. డెమోక్రాట్ల నుంచి ఆమెకు మద్దతు లభించడంతో ఆ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దూకుడుగా ముందుకువెళ్తున్నారు.

# భారత్‌తో సత్సంబంధాలు కోరుకుంటున్నాం

● బంగ్లాదేశ్ సారథి మహమ్మద్ యూనస్



ఢాకా: భారత్తో తమ దేశం సత్సంబంధాలను కోరుకుంటోందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. ఇవి సమాన హెూదాతో పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ న్యూస్ ఏజెన్సీ బీఎస్ఎస్ వెల్లడించింది. ఇటీవల ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఇతర వర్గాలతో మహమ్మద్ యూనస్ భేటీ అయ్యారు. దీనిపై అడిగిన ప్రశ్నకు ఆయన సహాయకుడు మహఫుజ్ ఆలం స్పందిస్తూ.. "మేం భారత్తో మంచి సంబంధాలు నెరపాలని భావిస్తున్నాం. ఇవి కచ్చితంగా సమానత్వం, పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని యూనస్ చెప్పారు" అని వెల్లడించారు. పొరుగు దేశాలతో సంబంధాల విషయంలో బంగ్లాదేశ్ పరస్పర గౌరవం ఇస్తుందని పేర్కొన్నారు. సార్క్(సౌత్ ఏషియన్ అసోసియేషన్ రీజనల్ కోపరేషన్)ను పునరుద్ధరించాలని యూనస్ నొక్కి చెప్పినట్లు ఆలం తెలిపారు.

భారత్లో కూర్చొని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఆమెను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం కోరే వరకు ఆమె భారత్లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరుదేశాల సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.



# సహాయక కార్యక్రమాల్లో మరింత ముందుకెళ్తాం

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** మాకేం కాదు.. ప్రస్తుతం మమ్మల్ని బాగా చూసుకునే ముఖ్యమంత్రి, మంత్రులు ఉన్నారు.. అంటూ మేము ఎక్కడికి వెళ్లినా ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.. ఆ విశ్వాసమే, ఆ నమ్మకమే సహాయక చర్యలను మరింత ముమ్మరంగా చేపట్టేందుకు మమ్మల్ని ముందుకు తీసుకెళ్తోంది అని రాష్ట్ర గృహ నిర్మాణంబీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంత్రి సోమవారం విజయవాడ, కృష్ణలంకలోని 21వార్డు ఆర్చ్ వీధి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి.. బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ చర్యలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించాలనే కృత నిశ్చయంతో ఉందని.. ఈ రోజు నుంచి నష్ట అంచనాలను రూపొందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ నివేదిక ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చూస్తుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఇళ్లకు, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలకు వాటిల్లిన నష్టాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేసి, సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. మీరు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలను తూచా తప్పకుండా పాటించాలని.. అంటురోగాలు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం అప్రమత్తం చేస్తున్నందున ఆ సూచనలను పాటించాలని కోరారు. ఓ గొప్ప యజ్ఞంలా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయని వదంతులను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ప్రతి చిన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటోందని.. ఎన్ని విధాలుగా సహాయపడాలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

# ఏపీలోనూ హైడ్రా

- ఒకే దెబ్బకు రెండు పిట్టలు అనే రీతిలో
- అక్రమ కట్టడాలను కూల్చివేయడం, కారకులైన వైసీపీ నేతలపై కేసులు నమోదు
- విజయవాడ, కొల్లేరులోని అక్రమ కట్టడాలు, చెరువుల తొలగింపు
- మంత్రి వర్గ సమావేశంలో ప్రత్యేక చట్టం తీసుకురానున్న ప్రభుత్వం



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఏపీలోనూ హైడ్రా తరహా చట్టాన్ని ప్రారంభించించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తొలిగా బుడమేరు పరీవాహక ప్రాంతంలో దీనిని అమలు చేయాలని నిర్ణయానికి వచ్చింది. వచ్చే మంత్రి వర్గ సమావేశంలో ఈ చట్టాన్ని తీసుకువచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఇరవై రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన హైడ్రా తరహా వవస్థ పట్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ముఖ్యంగా చెరువులు, వాగులు, వంకలను ఆక్రమించి అక్కడ నిర్మించిన అనధికార కట్టడాలను తెలంగాణ ప్రభుత్వం కూల్చివేత కార్యక్రమాన్ని ప్రారంభించంది. పలుకుబడి కలిగిన నాయకులు, పెట్టుబడిదారుల భవనాలను కూడా కూల్చివేసింది. అప్పట్లోనే ఇటువంటి అనధికార కట్టడాలను కూల్చివేసిందుకు హైడ్రా తరహా చట్టాన్ని తీసుకురావాలనే భావనకు ఏపీ ప్రభుత్వం వచ్చింది. అయితే కొంత సమయం తీసుకుని అమలుచేయాలను కుంది. అనూహ్యంగా వచ్చి పడిన బుడమేరు వరద విజయవాడ నగరంలోని 5 లక్షల మంది నివాసం ఉంటున్న సింగ్ నగర్, పాయకాపురం, కండ్రిక తదితర ప్రాంతాలన్నీ నాలుగు నుంచి ఐదు అడుగుల లోతు వరకు వరద నీటితో మునిగిపోయాయి. ఈ ముంపునకు బుడమేరు పరీవాహక ప్రాంతంలోని అనధికార కట్టడాలే కారణమని ప్రభుత్వ నిఘా సంస్థలు నివేదిక ఇచ్చాయి. దీనికితోడు అనధికార అక్రమణలు, కట్టడాలను వైసీపీ నేతలే ఎక్కువగా చేశారని స్పష్టం చేసింది. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అనే రీతిలో అనధికార కట్టడాలను కూల్చివేయడం, అనధికార కట్టడాలు, ఆక్రమణలకు పాల్పడిన వైసీపీ నాయకులపై కేసులు నమోదు చేయడం వంటి రెండు ప్రయోజనాలు చేకూరతాయని టీడీపీ ప్రభుత్వం భావిస్తుంది. ఇందుకు అనుగుణంగానే హైడ్రా తరహా చట్టం తీసుకొస్తామని సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.. బుడమేరు వాగు పొంగడానికి ఆక్రమణలే కారణమని సీఎం తేల్చి చెప్పారు. ల్యాండ్ గ్రాబర్స్, పొలిటికల్ సపోర్టుతో ఆక్రమణలకు పాల్పడ్డ వారికి బుద్ధి చెప్పే పటిష్టమైన చట్టం ఉంటుందన్నారు. కొంత మంది ఆక్రమణదారుల వల్ల లక్షలాది మంది ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి వరదలు విజయవాడ పట్టణానికి మళ్లీ రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**హైడ్రా తరహాలో** కొల్లేరులో ఆక్రమణలు వల్ల నీరు వెనక్కి తన్నే పరిస్థితి ఉందని, దీనిని పరిశీలించి ఆక్రమణలు కొట్టేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ అండతో కొందరు విచ్చలవిడిగా చేశారని మండిపడ్డారు. ప్రజా భద్రత కంటే ఈ ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని తేల్చిచెప్పారు. ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఏం చేయాలో అన్నీ చేస్తున్నామన్నారు. విజయవాడలో మరోసారి ఇలాంటి వరదలు రాకుండా ఉండాలంటే ఆక్రమణలు తొలగించాలని డిసైడ్ అయ్యారు. బుడమేరు ఆపరేషన్ చేపడతామని, భవిష్యత్తులో ఇబ్బంది రాకుండా చూస్తామన్నారు.

**ప్రభుత్వం అప్రమత్తం** గత 5 ఏళ్లలో డ్రైన్ లన్నీ నాశనం చేశారని, అన్నీ కూడా ఆధునికీకరిస్తామని తెలిపారు. తాజాగా బుడమేరులో మూడు భారీ గండ్లను ప్రభుత్వం సైన్యం సహకారంతో పూడ్చివేసింది. ఇప్పుడు మరోసారి బుడమేరు లో ప్రవాహం పెరిగింది. దీంతో వరద ముప్పు ఉందని ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తం చేసారు. బుడమేరు కారణంగా విజయవాడ నగరంలో దాదాపు 2.32 లక్షల నివాసాలు నష్టపోయాయి. భారీగా ప్రాణ- ఆస్తి నష్టం జరిగింది. ఈ విపత్తు నుంచి కోలుకోవటానికి సమయం పడుతుంది. మరోసారి ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం చేపట్టే ఆపరేషన్ బుడమేరు పైన ఆసక్తి నెలకొంది.

# వరద బాధితులకు యూబీఐ ఆపన్న హస్తం



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ఆపన్న హస్తం అందించేందుకు లీడ్ బ్యాంక్ యూబీఐ ముందుకు కదిలింది. సోమవారం సింగ్ నగర్, శాంతినగర్ కాలనీలో వరద ప్రభావిత ప్రజలకు బట్టలు, నిత్యవసర సరుకులతో కూడిన కిట్లను అందించింది. యూబీఐ విజయవాడ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కర్ రావు చేతుల మీదుగా 500 కుటుంబాలకు ప్రత్యేక కిట్లను అందించడం జరిగింది. 12 కిలోల బరువు, రూ. 3 వేలు విలువైన ఒక్కో కిట్ లో చీరలు, పంచెలు, బెడ్ షీట్, టవల్, బియ్యం, పప్పు, చక్కెర, ఉల్లిపాయలు, వంటనూనె, పసుపు, చింతపండు, మిర్చి పౌడర్ తదితర వస్తువులు ఉన్నట్లు జోనల్ హెడ్, ఎస్ఎల్బీసీ కన్వీనర్ సీవీఎన్ భాస్కర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో తమ బ్యాంకు ముందుంటుందని.. ఆహార పంపిణీ, పాఠశాలల నవీకరణ తదితర సహాయ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ ఎ.శారదామూర్తి, రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్స్ హరీష్, ఐ ఎస్ ఎస్ మూర్తి, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బుడమేరు ప్రవాహిక ప్రాంతాలలో రెడ్ అలెర్ట్



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి రావాలని విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు జారీ చేశారు. బుడమేరు ప్రవాహిక ప్రాంతాల్లో లోతట్టు ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలు వరద ముంపు ఉండటం వలన వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలిరావాలన్నారు. పరీవాహక ప్రాంతంలో నిరంతరంయంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో, భారీ వర్షపాతం అంచనా వేసినందున, బుడమేరు నదికి ఎప్పుడైనా ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని బుడమేరు ప్రవాహిక ప్రాంతాల్లో లోతట్టు ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు తరలిరావాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ వారి సూచనల ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న బుడమేరు ప్రవాహిక ప్రాంతాలైన గుణదల, సింగనగర్, పరిసర ప్రాంతాలు వరద ముంపు కు గురయ్యే అవకాశం ఉన్నందున అక్కడ నివసిస్తున్న ప్రజలందరూ వెంటనే సురక్షితమైన ప్రదేశాలకి తరలి రావాలి అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశించారు.

# ప్రకాశం బ్యారేజ్ గేట్ల మరమ్మతులు పూర్తి



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్ల మరమ్మతు పనులు పూర్తయ్యాయి. కేవలం 5 రోజులలోపే మూడు గేట్ల వద్ద భారీ కౌంటర్ వెయిట్లు ఏర్పాటు చేయడం విశేషం. 67, 69, 70 గేట్ల వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ల వద్ద ఇంజనీర్లు మరమ్మతు పనులు పూర్తి చేశారు. దెబ్బతిన్న వాటి స్థానంలో స్టీల్‌తో తయారు చేసిన భారీ కౌంటర్ వెయిట్లను ఇంజినీర్లు ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ చీఫ్ అడ్వైజర్ కన్నయ్య నాయుడు మార్గదర్శనలో కౌంటర్ వెయిట్లు ఏర్పాటు పూర్తయ్యాయి. బెకెమ్ ఇన్ ఫ్రా సంస్థ గేట్ల మరమ్మతులు చేపట్టి పూర్తి చేసింది. రేయింబవళ్లు పనిచేసిన సిబ్బంది, ఇంజినీర్లు, అధికారులను కన్నయ్య సన్మానించారు. మార్గదర్శనం చేసిన కన్నయ్యను తిరిగి ఇంజినీర్లు, అధికారులు సన్మానించారు.

**కష్టపడ్డాం..-కన్నయ్య** ఈ సందర్భంగా కన్నయ్య మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు సహకారం, ప్రోత్సాహంతోనే పనులు వేగంగా పూర్తి చేశామన్నారు. గేట్లు మరమ్మతు పనులు శరవేగంగా చేశామని.. ప్రస్తుతం ఆ మూడు గేట్లూ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. రైతులకు నష్టం జరగకూడదనే రేయింబవళ్లు కష్టపడి పని చేసి పూర్తి చేశామని నాయుడు వెల్లడించారు. అంతేకాదు.. ఏపీలో లక్షలాది ఎకరాల్లో ఉన్న పంట పొలాలను రక్షించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కాగా.. రేపటి నుంచి బోట్లు తొలగింపు ప్రకీయను అధికారులు ప్రారంభించనున్నారు.

# వైద్య సిబ్బంది సైనికుల్లా పనిచేయాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ పెద్ద యజ్ఞాన్నే చేపట్టింది
- 190 ఉచిత వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశాం
- వెయ్యికి పైగా సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారు
- లక్ష మందికి పైగా మెడికల్ క్యాంపుల్లో వైద్య సేవల్ని పొందారు
- ఇంటింటికీ అత్యవసర మెడికల్ కిట్లు అందజేశాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలందించడంలో వైద్య ఆరోగ్య శాఖ మందుంది
- వైద్య సిబ్బంది శిక్షణా కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సైనికుల్లా పనిచేయాలని ఆ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. 190 ఉచిత వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశామని, లక్ష మందికి పైగా బాధితులు ఈ శిబిరాల్ని సందర్శించారన్నారు. వెయ్యి మందికి పైగా వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారన్నారు. సోమవారం నాడు తుమ్మలపల్లి కళా క్షేత్రంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో మంత్రి మాట్లాడారు. వారం రోజులకు పైగా నీట మునిగిన ప్రాంతాల్లో దోమల లార్వాలు పెరిగి మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ఆరోగ్య శాఖ శిబ్బంది లార్వాల నిర్మూలనా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ఎన్టీఆర్, కాకినాడ, పల్నాడు జిల్లాల నుండి వైద్య సిబ్బంది వరద ప్రభావిత ప్రాంతాల్లో దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. వారం రోజుల పాటు అంకిత భావంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వరద పీడిత ప్రాంతాల్లో నాలుగు రోజుల పాటు ఇంటింటి సర్వే చేసేందుకు ఇప్పటికే 150 బృందాలు రంగంలోకి దిగాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ పెద్ద యజ్ఞాన్నే చేపట్టిందన్నారు. వరదలు ప్రారంభమైనాటి నుండి వైద్య ఆరోగ్య శాఖకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేస్తూ వస్తున్నారని, ఆ స్ఫూర్తితోనే మంత్రులుగా తాము కూడా నిరంతరమూ పనిచేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వార్ రూంలో సిఎం చంద్రబాబు రేయింబవళ్లూ అక్కడే ఉంటూ వరద ప్రభావిత ప్రాంతాలపై సమీక్షిస్తున్నారన్నారు. వార్డుకో ఐఏఎస్ ఆఫీసర్‌ను నియమించడంతో పాటు మంత్రులు కూడా నిరంతరమూ పర్యటిస్తూ బాధితులకు అండగా నిలుస్తారన్నారు. వరద బాధితులకు కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా ఇచ్చేలా పనిచేస్తోందన్నారు . వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల్లో దాదాపు 5003 మంది జ్వరాలకు చికిత్స పొందారన్నారు. నీటి నిల్వలుండం వల్ల దోమల లార్వాలు పెరిగే అవకాశముందని, లార్వాల నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ ను చేపట్టామన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్ని చేపట్టమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ కలెక్టరేట్లో ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని, ఉద్యోగులుగా మనవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ బాధితులకు వైద్య సేవలందించాలన్నారు. దోమల లార్వాల నివారణా కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకుని అన్ని ప్రాంతాల్నీ కవర్ చేయాలన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ మాట్లాడుతూ వార్డు సచివాలయాన్ని యూనిట్ గా తీసుకుని యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టామన్నారు. వరద ప్రభావిత 32 డివిజన్లలో 150 వార్డు సచివాలయాలున్నాయని, వీటిలో నీరు పూర్తిగా లేని 88 వార్డు సచివాలయాల్లో శిక్షణ పొందిన 330 మంది సిబ్బంది దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమంలో ఈనెల 11 నుండి పాల్గొంటారన్నారు. నీరు పూర్తిగా వెళ్లిపోయాక మిగతా వార్డు సచివాలయాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ సహకారంతో యాంటీ లార్వా ఆపరేషన్ పకడ్బందీగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లూ చేసిందన్నారు. వార్డు సచివాలయాల్లో స్టాక్ పాయింట్లు పెట్టామనీ, రోజుకు 100 ఇళ్లు చొప్పున తీసుకుని వారం రోజుల్లోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామనీ చెప్పారు. వార్డు సచివాలయానికి ముగ్గురు చొప్పున ఎంపిహెచ్ ఎలు పనిచేస్తారని, మూడు నాలుగు వార్డు సచివాలయాలకు ఒక మల్టీ పర్పస్ హెల్త్ సూపర్ వైజర్ బాధ్యత వహిస్తారన్నారు. వీరందరినీ సబ్ యూనిట్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారని, మరో నలుగురు అడిషన్ డైరెక్టర్లను కూడా పర్యవేక్షణ కోసం నియమించామని కమీషనర్ తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలు ఈ నెల 15 వరకు పనిచేస్తాయన్నారు. విజయవాడ మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, సెకండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ టి.రమేష్ కిషోర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాలలను అణచివేయాలని చూస్తే సహించేది లేదు

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** మనువాద ఆర్ఎస్ఎస్ తెచ్చిన వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళితే రాబోయే ఎన్నికల్లో మాలలు ఓటు ద్వారా కచ్చితంగా బుద్ధి చెబుతామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని కులాల కంటే అత్యధికంగా త్యాగం చేసింది మాలలు అదేవిధంగా కొనఊపిరి తో ఉన్న కాంగ్రెస్ పార్టీని బతికించి నేడు అధికారంలోకి తీసుకొచ్చింది కూడా మాలలే మాలలు తమ కులం పేరు చెప్పనందువల్ల మాలల్ని అగ్రకుల పార్టీలన్నీ మాలల జనాభా తక్కువ అని ఒక తప్పుడు లెక్కలు సృష్టించి మాలలకు తీవ్రంగా అన్యాయం చేశాయి. అలాగే మాలలకు ఎలాంటి వృత్తి లేని కారణంగా కొంతమంది కాటి కాపర్లుగా నీరుడు గాలుగా బ్యాగరి వాళ్ళగా నేతకానిగా మాలయ్య వాళ్ళుగా కనుక చేపట్టి బ్రతికే క్రమంలో మాలల్ని తక్కువ చూపించి వర్గీకరణ విషయాన్ని పాలకులు తెరమీదకు తెచ్చారు. అందుకే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ విషయాన్ని జాతీయ స్థాయి కోణంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మాల మహానాడు సూచిస్తున్నది. ఒకవేళ మాదిగలు చెప్పిన విధంగా తప్పుడు లెక్కలతో తప్పుడు సమాచారంతో తప్పుడు విధానాలతో తెలంగాణలో ఎస్సీల ఎస్ టి ల వర్గీకరణ ముందుకు తీసుకెళ్తే అది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ఆర్ఎస్ఎస్, బిజెపి,టిఆర్ఎస్ టిడిపి, అట్లాగే సిపిఐ సిపిఎం లాంటి వామపక్ష పార్టీలు కూడా మనువాద సిద్ధాంతాన్ని మీరు భుజాన వేసుకున్నట్టుగా మాల మహానాడు భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి దొంగ దారిలో వచ్చిన వర్గీకరణ ఇది భారత రాజ్యాంగానికి పార్లమెంటరీ వ్యవస్థకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానానికి అంటరాని కులాలకు ఇచ్చిన రిజర్వేషన్ల పద్ధతికి పూర్తిగా వ్యతిరేకమైనదని మీరంతా తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తావున్నది. దేశంలో సుమారుగా 6 వేలకు పైగా కులాలను మనవు విభజన చేస్తే నేడు అదే మనవాదులు తిరిగి వర్గీకరణ స్వేచ్ఛ రాష్ట్రాలకు ఇవ్వడం క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టి మొత్తం ఎస్సీల, ఎస్టీల రిజర్వేషన్లు పూర్తిగా తీసివేసే కుట్రలో భాగమే ఎస్సీ వర్గీకరణ. కనుక ఆశాస్త్రిమైన వర్గీకరణ అంశంపై తటస్థంగా ఉండాలని లేదంటే రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి నిజమైన అంబేద్కర్ వాదులు మాల మహానాడు సిద్ధంగా ఉందని తెలియజేశారు.

# హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హర్షం

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హై కోర్టులో ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్ వేసింది. సోమవారం తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కీలక తీర్పు వెలువరించింది. అయితే తెలంగాణ హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ డబుల్ స్టాండ్ ఏంటి అని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఒకలా... తెలంగాణలో మరోలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్యారెక్టర్ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సబ్ రీజనల్ పార్టీగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ముతో పది మంది ఎమ్మెల్యేలను రూ.1000 కోట్లు పెట్టి కొన్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఒక్క నెలలో హైదరాబాద్ రోడ్ల మీద ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఉరికిస్తామని పాడి కౌశిక్‌రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ పార్టీకి విజయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

**అనర్హత వేటు విషయంలో కాలయాపన చేయొద్దు: ఎమ్మెల్యే వివేకానంద గౌడ్**



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అన్నారు. తెంగాణ అసెంబ్లీ స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. స్పీకర్ మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని వివేకానంద గౌడ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక విధానం తెలంగాణలో మరో విధానమా అని ప్రశ్నించారు. అనర్హత వేటు విషయంలో కాలయాపన చేస్తే అపహాస్యం కాక తప్పదని విమర్శలు చేశారు. మూడు స్థానాలకు ఉప ఎన్నికలు రాబోతున్నాయని స్పష్టం చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలతో మిగతా వారిపై కూడా నిర్ణయం తీసుకుని వేటు వేయాలని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ తెలిపారు

**ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టును స్వాగతిస్తున్నాం : హరీశ్‌రావు**



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్డు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్డు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. హైకోర్డు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసన సభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు.

**తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయం : జగదీష్ రెడ్డి**



బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి, పార్టీ మారిన ద్రోహులకు చెంప పెట్టులా హైకోర్టు తీర్పు వచ్చింది. ప్రజాస్వామ్యం పై నమ్మకం పెరిగేలా కోర్టుతీర్పు ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాకోర్టులో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. వారిపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఇక హైడ్రా పేరుతో రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నడు. హైదరాబాద్ అంటేనే భయపడేలా చేసిండు. చట్టప్రకారం కాకుండా అడ్డగోలుగా బొల్డోజర్లతో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపు చేస్తూ హైడ్రామా అడుతున్నాడు. రేవంత్ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నయని మండిపడ్డారు. అసలు చెరువులు ఎన్ని? వాటి హద్దులు ఎన్ని? అని నిర్ణయం జరగాలి. పేదలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు. బడా బడా బాబుల విషయంలో ఒకలా పేదల విషయంలో ఒకలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు కోర్టులో న్యాయం జరుగుతుంది

**హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు**




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వచ్చే నాలుగు వారాల్లోగా ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. పార్టీ ఫిరాయింపులపై ద్వంద్వ ప్రమాణాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ తీర్పు 'చెంపదెబ్బ' అని ఆయన అభివర్ణించారు. కేటీఆర్ సోమవారం ఒక ప్రకటనలో, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఫిరాయింపుల నిరోధక చట్టాలను కఠినంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే తెలంగాణలో ఫిరాయింపులను ప్రోత్సహించి, ప్రజాస్వామ్య ప్రక్రియను నిర్వీర్యం చేసిందని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన ఉటంకిస్తూ, అటువంటి ఫిర్యాదులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని ఎత్తి చూపారు. బిఆర్ఎస్ ఈ సమస్యను చేపట్టినప్పటికీ, అసెంబ్లీ స్పీకర్ చర్యను ప్రారంభించడంలో విఫలమయ్యారని, బిఆర్ఎస్ న్యాయ జోక్యాన్ని కోరవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. "మొదటి నుండి, కోర్టులో న్యాయం జరుగుతుందని మేము గట్టిగా నమ్ముతున్నాము , ఈ హైకోర్టు తీర్పు న్యాయవ్యవస్థపై మా విశ్వాసాన్ని మాత్రమే ధృవీకరించింది. తెలంగాణలో ఇప్పుడు ఉప ఎన్నికలు అనివార్యం" అని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు బీ-ఫారం ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని ఆరోపిస్తూ నేరుగా ఆయనపై మండిపడ్డారు. "రాహుల్ గాంధీని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు, తెలంగాణలో ఫిరాయింపులకు మద్దతు ఇస్తూనే, కేంద్రంలో , కాంగ్రెసేతర పాలిత రాష్ట్రాల్లో ఫిరాయింపులపై రాహుల్ గాంధీ బహిరంగ వైఖరిని విమర్శించారు. తప్పుడు వాగ్దానాలు చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ఫిరాయింపులకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతకు సవాల్ విసిరారు

**ఉప ఎన్నికలు ఖాయం**



పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని తెలంగాణ హైకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురవ్వడం తప్పదని అన్నారు. ఆ స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం అన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తప్పక విజయం సాధిస్తుందని ఎర్రబెల్లి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీ-ఫామ్ మీద ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, శేషం ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల మీద వేటు వేయాలని పలువురు బీఆర్ఎస్ నేతలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్ట్ నాలుగు వారాల్లో పార్టీ మారిన వారిపై వేటు వేయాలని, లేదంటే తామే సుమోటోగా తీసుకోవాల్సి వస్తుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆదేశాలు జారీ చేసింది. కాగా ఈ తీర్పుపై స్పందించిన కడియం శ్రీహరి.. హైకోర్ట్ తీర్పును గౌరవిస్తున్నామని, అదే సమయంలో తీర్పును పూర్తిగా సమీక్షించి సుప్రీం కోర్టుకు వెళ్ళే ఆలోచనలో ఉన్నట్టు పేర్కొన్నారు.



# ఫ్రాన్స్ నూతన ప్రధాన మంత్రిగా మిచెల్ బార్నియర్

## ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సంక్షోభం

## ఏ పార్టీ స్పష్టమైన మెజారిటీని సాధించక పోవటమే కారణం

## 50 రోజులకు పైగా నడుస్తున్న తాత్కాలిక ప్రభుత్వం

**ఫ్రాన్స్ నూతన ప్రధాన మంత్రిగా మిచెల్ బార్నియర్ నియమితులయ్యారు. 2024 జూలైలో ఫ్రాన్స్లో పార్లమెంటరీ ఎన్నికల తర్వాత ఏ పార్టీ స్పష్టమైన మెజారిటీని సాధించలేకపోయింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సంక్షోభం ఏర్పడింది. ఈ క్రమంలోనే 50 రోజులకు పైగా తాత్కాలిక ప్రభుత్వం తర్వాత ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్.. మిచెల్ బార్నియర్ను ఫ్రాన్స్ కొత్త ప్రధానమంత్రిగా నియమించారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ఫ్రాన్స్ నూతన ప్రధాన మంత్రిగా మిచెల్ బార్నియర్ నియమితులయ్యారు. 2024 జూలైలో ఫ్రాన్స్లో పార్లమెంటరీ ఎన్నికల తర్వాత ఏ పార్టీ స్పష్టమైన మెజారిటీని సాధించలేకపోయింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సంక్షోభం ఏర్పడింది. ఈ క్రమంలోనే 50 రోజులకు పైగా తాత్కాలిక ప్రభుత్వం తర్వాత ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్.. మిచెల్ బార్నియర్ను ఫ్రాన్స్ కొత్త ప్రధానమంత్రిగా నియమించారు. " ప్రెసిడెంట్.. మిచెల్ బార్నియర్ను ప్రధానమంత్రిగా నియమించారు. దేశానికి, ఫ్రెంచ్ ప్రజలకు సేవ చేయడానికి ఆయన ఏకీకృత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి" అని అధ్యక్షుడి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. చాలా సంప్రదింపుల తర్వాత ఈ నియామకం చేపట్టినట్టుగా ఆ ప్రకటన పేర్కొంది.

ఫ్రాన్స్ ఆధునిక రాజకీయ చరిత్రలో బార్నియర్ అధిక వయసు గల ప్రధానమంత్రిగా ఉంటారు. దేశంలో అత్యంత పిన్న వయస్కుడైన ప్రధాని గాబ్రియేల్ అట్టల్ తర్వాత ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక, మిచెల్ బార్నియర్.. ఫ్రాన్స్ కన్జర్వేటివ్ పార్టీ లెస్ రిపబ్లికయిన్స్ (ఎల్ఆర్) నాయకుడు.

ఇక, 1951 జనవరిలో ఫ్రెంచ్ నగరమైన గ్రెనోబుల్ శివారులో జన్మించిన బార్నియర్ 27 సంవత్సరాల వయస్సులో మొదటిసారి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. మిచెల్ బార్నియర్ రిపబ్లికన్ పార్టీ సభ్యుడు. బలమైన యూరోపియన్ అనుకూలుడనే ముద్ర ఆయనపై ఉంది. ఈయూ మాజీ బ్రెగ్జిట్ సంధానకర్త. 2016 నుంచి 2021 వరకు యూరోపియన్ యూనియన్, బ్రిటన్ మధ్య బ్రెగ్జిట్ చర్చలు జరిపారు. మిచెల్ బార్నియర్ గతంలో దేశ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. రెండుసార్లు యూరోపియన్ కమిషనర్గా కూడా పనిచేశారు. మిచెల్ బ్రానియర్ యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్కు సలహాదారుగా కూడా ఉన్నారు.



## ఎవరీ బార్నియర్?



బార్నియర్, జూన్ 9, 1951న జన్మించాడు. ఫ్రాన్స్ సంప్రదాయవాద పార్టీ లెస్ రిపబ్లికయిన్స్ నాయకుడు.

సోవాయి జిల్లా నుంచి గెలుపొంది 27 ఏళ్ల వయసులో తొలిసారి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. దీని తరువాత అయన ఫ్రాన్స్ పర్యావరణ మంత్రి, యూరోప్ మంత్రి అయ్యాడు. అయన ఈయు ప్రాంతీయ విధాన కమిషనర్, విదేశాంగ మంత్రి, వ్యవసాయ మంత్రి, ఈయూ కమిషనర్ వంటి ముఖ్యమైన పదవులను నిర్వహించారు. ప్రధానమంత్రి పదవికి ఆయన బలమైన పోటీదారుగా పరిగణించబడ్డారు.

### సంధానకర్తగా

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ దేశ నూతన ప్రధానిగా ఐరోపా యూనియన్ తరపున బ్రెగ్జిట్ సంధానకర్తగా గతంలో వ్యవహరించిన మిషెల్ బార్నియెల్ . రెండు నెలల క్రితం ఫ్రాన్స్ పార్లమెంటుకు జరిగిన మధ్యంతర ఎన్నికల అనంతరం ఏర్పడిన ప్రతిష్ఠంభనకు ఈ నియామకంతో మెక్రాన్ ముగింపు పలికారు. 73 ఏళ్ల బార్నియర్ తాత్కాలిక ప్రభుత్వం నడుపుతున్న గాబ్రియెల్ అట్టల్ నుంచి ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారు.

ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మిచెల్ బార్నియర్ను దేశ కొత్త ప్రధానమంత్రిగా నియమించారు.ఫ్రాన్స్ అధ్యక్ష కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ సమాచారం అందింది. దేశానికి, ఫ్రాన్స్కు సేవ చేయడానికి ఏకీకృత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బాధ్యత బార్నియర్కు ఉందని ప్రకటన పేర్కొంది. బార్నియర్(70) 2016 నుండి 2021 వరకు యూరోపియన్ యూనియన్ (ఈయూ ) నుండి బ్రిటన్ నిష్క్రమణ చర్చలకు నాయకత్వం వహించాడు.

– సత్యగోపాల్, హైదరాబాద్





# భారత్‌పై గెలుస్తామనే నమ్మకంతోనే ఉన్నాం

● బంగ్లాదేశ్ పేసర్ షోరీఫుల్ ఇస్లాం ● పాక్‌పై సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి దూకుడు మీద ఉన్న బంగ్లా

ఢాకా: సెప్టెంబర్ 19 నుంచి జరగనున్న రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కోసం బంగ్లాదేశ్ భారత్ పర్యటనకి రానుంది. కాగా ఇటీవల పాక్పై సిరీస్ని క్లీన్స్వీప్ చేసి దూకుడు మీద ఉన్న బంగ్లా.. అదే నమ్మకంతో భారత్పైనా గెలవడానికి ప్రయత్నిస్తుందని బంగ్లా పేసర్ షోరీఫుల్ ఇస్లాం అన్నాడు. భారత్పై విజయం సాధిస్తే బంగ్లాదేశ్ క్రికెట్కి ప్రపంచస్థాయిలో గుర్తింపు వస్తుంది. అయితే, పాక్ ఆటగాళ్లతో పోలిస్తే సుదీర్ఘ ఫార్మాట్లో భారత్ ఆటగాళ్లకి అనుభవం ఎక్కువ. కాబట్టి ఈ సిరీస్ మాకు సవాలుగా మారనుంది. మేం కష్టపడుతున్నాం. అందుకు తగిన ఫలితాలు వస్తాయని భావిస్తున్నాం. పాకిస్థాన్పై గెలిచి సిరీస్ సొంతం చేసుకోవడం వల్ల మా ఆటగాళ్లు అందరూ ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. దాన్ని ఉపయోగించుకొని భారత్పై గెలవడానికి ప్రయత్నిస్తాం అని ఇస్లాం అన్నాడు.పాక్తో జరిగిన రావల్పిండి తొలి టెస్టులో షోరీఫుల్ మూడు వికెట్లు తీశాడు. అయితే, గాయం కారణంగా రెండో టెస్టుకు దూరమయ్యాడు. ఇదిలాఉండగా, బంగ్లాదేశ్ భారత పర్యటన సెప్టెంబర్ 19 నుంచి చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో తొలి టెస్టుతో ప్రారంభం కానుంది. రెండో టెస్టు కాన్పూర్లోని గ్రీన్ పార్క్ ఆతిథ్యమివ్వనుంది.

# అదే పెద్ద అచీవ్‌మెంట్

## ధోనీ మాటలను ఎప్పటికీ మరిచిపోను: తుషార్ దేశ్ పాండే



ముంబై: తుషార్ దేశ్ పాండే .. భారత యువ పేసర్ ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడతాడు. భారత్ తరఫున జింబాబ్వేతో టీ20 సిరీస్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు కేవలం మ్యాచ్లు మాత్రమే ఆడాడు. ఇప్పుడు దులీప్ ట్రోఫీ బరిలోకి దిగాడు. కానీ, తొలి మ్యాచ్లో ఆడే అవకాశం రాలేదు. తాజాగా బంగ్లాదేశ్తో టెస్టు సిరీస్కు భారత జట్టును బీసీసీఐ ఎంపిక చేసింది. అందులోనూ చోటు దక్కలేదు. మరో ఇద్దరు యువ పేసర్లు యశ్ దయాల్, ఆకాశ్ దీప్ ఛాన్స్ కొట్టేశారు. అయితే తనకేమీ బాధ లేదని.. తనదైన రోజున తప్పకుండా జట్టులోకి వస్తానని ఓ ఇంటర్వ్యూలో దేశ్ పాండే వ్యాఖ్యానించాడు. ఈసందర్భంగా గతేడాది ఐపీఎల్ సీజన్ సందర్భంగా ధోనీ చెప్పిన మాటలు గుర్తు చేసుకున్నాడు. వాటిని ఎప్పటికీ మరిచిపోనని తెలిపాడు. అంతర్జాతీయ క్రికెట్లో విజయవంతం కావడానికి అవసరమైన అన్ని అంశాలు నాలో ఉన్నాయని.. అయితే, బౌలింగ్ చేసే సమయంలో రన్నప్ పైనే దృష్టిపెట్టాలని సూచించాడు. మైదానంలో ప్రేక్షకులను చూసి గతి తప్పకూడదు. దీర్ఘమైన శ్వాస తీసుకొని పక్కకు చూడకుండా వికెట్లు, బ్యాటర్నే లక్ష్యంగా చేసుకొని బంతులేయాలని తెలిపాడు. అసలు ఒక ప్లేయర్ అంతర్జాతీయంగా సక్సెస్ అవుతాడని ధోనీ వంటి దిగ్గజం నోటి వెంట వచ్చిందంటేనే అదొక గొప్ప అచీవ్మెంట్. నాకు ఇప్పటికీ ధోనీ మాటలు గుర్తున్నాయి. 2023 సీజన్ తొలి మ్యాచ్లో మేం గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమి పాలయ్యాం. ఆ సమయంలోనూ నా దగ్గరకు వచ్చి.. ఇవాళ నువ్వేమీ పొరపాట్లు చేయలేదు. మంచి బంతులనే విసిరావు. కానీ, ఈ రోజు నీది కాదు. ఇదే ప్రదర్శనను తదుపరి మ్యాచ్లోను చేయాలి. తప్పకుండా ఫలితం అనుకూలంగా వస్తుంది అని అన్నాడు. ఇలాగే ఓ మ్యాచ్లో మంచి యార్కర్లను సంధించా. పరుగులు చేయడం ప్రత్యర్థులకు కష్టంగా మారింది. ఆ సమయంలో ఒక బౌన్సర్ను మరింత ఇబ్బందిపెడదామని భావించా. యార్కర్కు బదులు బౌన్సర్ వేశా. ఆ బంతిని 100+ మీటర్ల దూరంతో సిక్స్ వెళ్లిపోయింది. వెంటనే ధోనీ నా వద్దకు వచ్చి ఎందుకు బౌన్సర్ వేశావు? అని అడిగాడు. బ్యాటర్ మళ్లీ యార్కరే వేస్తాడని అనుకుంటాడు కదా.. అందుకు భిన్నంగా బౌన్సర్ వేసి ఔట్ చేద్దామనకున్నానని చెప్పా. దానికి సమాధానంగా మైండ్లో క్రికెట్ ఆడొద్దు. యార్కర్ అంటేనే క్లిష్టమైన బంతి. నిన్ను ఏ బ్యాటర్ కొట్టేందుకు సాహసించలేడు అని చెప్పిన మాటలు మంత్రంలా పని చేశాయి అని పాండే పేర్కొన్నాడు.

### ఫిట్‌నెస్‌పై దృష్టిసారించమని..

ఎప్పుడైనా సరే మేం మ్యాచ్ ఆడుతున్నామంటే.. ప్రెజెంట్ గురించి కాకుండా ఆ తర్వాత క్షణం ఏం జరుగుతుందో ఆలోచించాలనేది ధోనీ సిద్ధాంతం. అప్పుడే మ్యాచ్లో పైచేయి సాధించేందుకు అవకాశం ఉంటుందంటాడు. ఇక నా ఫిట్నెస్ విషయంలోనూ కీలక సూచనలు చేశాడు. ఫాస్ట్ బౌలర్లకు ఫిట్నెస్ అత్యంత కీలకం. దానిపై దృష్టిపెడితేనే భవిష్యత్తులో అవకాశాలు బాగుంటాయని నిరంతరం ప్రోత్సహిస్తూ ఉంటాడు అని పాండే తెలిపాడు. 2023 సీజన్లో సీఎస్కే ఆటగాళ్లకు గాయాలు ఇబ్బందిపెట్టినా విజేతగా నిలిచింది. దీపక్ చాహర్, బెన్ స్టోక్స్, సిమర్జీత్ సింగ్, ముకేశ్ చౌదరి, సిసింద మగల తదితరులు గాయాల కారణంగా దూరమయ్యారు. మతీశ పతిరన, హంగార్గేకర్, ఆకాశ్సింగ్తో కూడిన పేస్ దళాన్ని పాండే నడిపించి సీఎస్కే విజయంలో కీలకపాత్ర పోషించాడు. చెన్నై తరఫున అత్యధిక వికెట్లు (16 మ్యాచుల్లో 21 వికెట్లు) తీసిన బౌలర్గానూ నిలిచాడు.



# మరో శీతల్‌దేవి రెడీ అవుతోంది

● ఆర్చరీలో శిక్షణ పొందుతున్న వీడియో వైరల్

ఢిల్లీ: పారాలింపిక్స్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి, కోట్లాది మంది హృదయాల్లో చోటు సంపాదించుకున్న యువ ఆర్చర్ శీతల్ దేవి(ఫ్లా) గురించి తెలియనివారు ఉండరు. పుట్టుకతోనే చేతులు లేకపోయినా.. ఆత్మవిశ్వాసం, పట్టుదలతో కాళ్లతోనే బాణం వేయడం నేర్చుకొని.. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొడుతోంది. అయితే ఆమెను ఆదర్శంగా తీసుకొని శీతల్ దేవి స్వగ్రామానికి చెందిన మరో 13 ఏళ్ల దివ్యాంగ బాలిక బాణం గురిపెట్టడానికి ముందడుగు వేస్తోంది. ఆమెకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్గా మారింది. జమ్మూకశ్మీర్లోని కిష్త్వార్ ప్రాంతానికి చెందిన లోయిదార్ గ్రామంలో నివసించే 13 ఏళ్ల బాలికకు పుట్టుకతో కాళ్లు, చేతులు లేవు. ఇటీవల శీతల్దేవి పారాలింపిక్స్లో చేసిన ప్రదర్శన చూసి, ఆమె కూడా ఆర్చరీలో శిక్షణ తీసుకోవాలని నిర్ణయించుకుంది. ఆమె ఆసక్తిని గమనించి, శీతల్ దేవికి ఆర్చరీలో శిక్షణ ఇచ్చిన కోచ్ కుల్దీప్ వెద్వాన్ ఆమెకు విలువిద్యలో శిక్షణ ఇవ్వడానికి ముందుకువచ్చారు. కాగా ఆ బాలిక విలువిద్యలో శిక్షణ పొందుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. అందులో ఆమె ప్రత్యేకంగా రూపొందించిన కృత్రిమ విల్లుతో కోచ్ సహాయంతో బాణం వేస్తున్న దృశ్యాలు వైరల్గా మారాయి. అంగ వైకల్యాన్ని జయించడానికి ఆమె ఎంచుకున్న మార్గాన్ని చూసి నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తూ, ఆమె అంకితభావాన్ని కొనియాడుతున్నారు. దేశం పేరు నిలబెట్టడానికి మరో శీతల్దేవి తయారవుతోందని ప్రశంసిస్తున్నారు. ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక ప్యారిస్ పారాలింపిక్స్లో పసిడి పతకానికే గురిపెట్టిన యువ ఆర్చర్ శీతల్దేవి కాలితోనే విల్లు ఎత్తి తొలి షాట్లోనే పది పాయింట్లు సాధించింది. అయితే తృటిలో పతకం చేజారడంతో క్వాలిఫికేషన్ రౌండ్లో 703 స్కోర్తో రెండో స్థానంలో నిలిచింది. అయినా ఆమె.. కాళ్లతో చేసిన అద్భుత ఆర్చరీ ప్రదర్శనపై ప్రశంసలు కురిపిస్తూ శీతల్ వీడియోను కేంద్ర రక్షణశాఖ మాజీ కార్యదర్శి శేఖర్ దత్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో క్రీడాలోకం ఆమెను ప్రశంసల్లో ముంచెత్తింది.

# రిషబ్ ఆల్ టైమ్ గ్రేట్ అవుతాడు

● అత్యుత్తమ టెస్టు బ్యాట్స్‌మెన్‌లలో రిషబ్ పంత్ ఒకడు
● మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ





ఢిల్లీ: బంగ్లాదేశ్తో రెండు టెస్టుల సిరీస్లో భాగంగా సెప్టెంబరు 19-23 మధ్య తొలి టెస్టు మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఆదివారం భారత జట్టును ప్రకటించారు. స్టార్ వికెట్కీపర్ రిషబ్ పంత్ ఈ సిరీస్తోనే టెస్టుల్లోకి పునరాగమనం చేయబోతున్నాడు. 20 నెలల విరామం తర్వాత అతడు సుదీర్ఘ ఫార్మాట్లో ఆడబోతున్నాడు. 2022 డిసెంబర్లో బంగ్లాపైనే చివరిగా పంత్ టెస్టుల్లో ఆడాడు. అదే నెల 30న ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చాలా కాలం ఆటకు దూరమైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఐపీఎల్తో పునరాగమనం చేసిన అతడు ఇటీవల టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులోనూ సభ్యుడు. పంత్ బంగ్లాదేశ్ సిరీస్తో రీ ఎంట్రీ ఇవ్వడంపై భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. తాను రిషభ్ను భారత అత్యుత్తమ టెస్టు బ్యాటర్లలో ఒకడిగా పరిగణిస్తానని, అతడు తిరిగి జట్టులో వచ్చినందుకు ఆశ్చర్యపోనవసరం లేదన్నాడు. భారత్లోని అత్యుత్తమ టెస్టు బ్యాట్స్మెన్లలో రిషబ్ పంత్ ఒకడని నేను భావిస్తున్నాను. అతడు తిరిగి జట్టులోకి వచ్చినందుకు ఆశ్చర్యపోనవసరం లేదు. పంత్ టెస్టుల్లో భారత్ తరఫున ఆడుతూనే ఉంటాడు. ఇలాగే రాణిస్తే టెస్టుల్లో ఆల్ టైమ్ గ్రేట్ అవుతాడు. కానీ, పరిమిత ఓవర్ల క్రికెట్లో అతడు మరింత మెరుగవ్వాలి. అతడు తనకున్న ప్రతిభతో కచ్చితంగా కాలక్రమేణా అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా నిలుస్తాడని భావిస్తున్నా అని గంగూలీ వివరించాడు. చీలమండ గాయానికి శస్త్రచికిత్స చేయించుని కోలుకుంటున్న స్టార్ పేసర్ మహ్మద్ షమి బంగ్లాతో సిరీస్కు ఎంపిక కాలేదు. ఈ క్రమంలోనే యువ ఆటగాళ్లు యశ్ దయాళ్, ఆకాశ్ దీప్ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ అంశంపై కూడా గంగూలీ స్పందించాడు. మహ్మద్ షమి గాయం కారణంగా ఈ సిరీస్లో ఆడటం లేదని తెలుసు. కానీ, నవంబర్లో ఆస్ట్రేలియా పర్యటన ఉన్నందున త్వరలో జట్టులోకి వస్తాడు. ఇప్పుడు కూడా టీమ్ఇండియా బౌలింగ్ విభాగం బాలంగా ఉంది. సాధారణంగా భారత పిచ్లు స్పిన్కు ఎక్కువగా అనుకూలిస్తాయి. చెన్నై పిచ్పై మరింత బౌన్స్ లభిస్తుంది. అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ ప్రస్తుతం ప్రపంచంలోని అత్యుత్తమ స్పిన్నర్లు. మున్ముందు కీలక సిరీస్లున్నాయి. బుమ్రా, సిరాజ్కు తోడుగా షమి కూడా వస్తే పేస్ విభాగం పటిష్టంగా మారుతుంది అని గంగూలీ పేర్కొన్నాడు.

# ఆ అద్భుత క్యాచ్ ఎప్పటికీ మరిచిపోలేనిది

● అభిమానుల ప్రార్థనతోనే ఆ బంతి సిక్స్‌గా వెళ్లలేదు
● రెండోసారి టీ20 ప్రపంచ కప్ విజేతగా ఆవిర్భవించేలా చేసింది



ఢిల్లీ: దాదాపు 17 ఏళ్ల తర్వాత రెండోసారి టీ20 ప్రపంచకప్ను టీమ్ఇండియా ముద్దాడింది. విండీస్-అమెరికా సంయుక్త ఆతిథ్యంలో పొట్టి కప్ జరిగిన సంగతి తెలిసిందే. ఫైనల్లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి భారత్ విశ్వవిజేతగా నిలిచింది. అయితే, తుది పోరులో సఫారీ ఆటగాడు డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్ను సూర్యకుమార్ యాదవ్ అద్భుతంగా ఒడిసిపట్టాడు. అయితే, బ్యాటర్ వెనకనే ఉన్న రిషభ్ పంత్ మాత్రం తొలుత దానిని సిక్స్గానే భావించినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అయితే, సూర్య క్యాచ్తో సంబరాలు ఆకాశాన్నంటాయని తెలిపాడు. ఇదంతా భారత క్రికెట్ అభిమానుల ప్రార్థనల వల్లే సాధ్యమైందని పంత్ వ్యాఖ్యానించాడు. అంత ఎత్తున గాల్లోకి బంతి లేచినప్పుడు అందరూ బౌండరీ లైన్ దాటేస్తుందని అనుకున్నారు. నాక్కూడా బంతి బ్యాట్ను తాకినప్పుడు సిక్స్ వెళ్తుందని భావించా. కానీ, అద్భుతంగా పరుగెత్తుకుంటూ వచ్చిన సూర్యభాయ్ బాల్ను ఒడిసి పట్టుకున్నాడు. బంతి బౌండరీ లైన్ను తాకలేదు. ఇదంతా భారత అభిమానుల ప్రార్థనల ఫలితమేనని భావిస్తా. వరల్డ్ కప్ విన్నింగ్ జట్టులో ఉండాలనేది ప్రతి క్రికెటర్ కల. రోడ్డు ప్రమాదానికి గురై కోలుకుంటున్న సమయంలో నేను కూడా ప్రపంచకప్ జట్టులో ఉంటే బాగుంటుందని అనుకున్నా. దానికోసం తీవ్రంగా కష్టపడ్డా. నేను కూడా వరల్డ్ కప్ను నెగ్గాలని కోరుకున్నా. పెనుప్రమాదం నుంచి బయటపడి వచ్చాక నేరుగా వరల్డ్ కప్ను నెగ్గడంతో ఆనందానికి అవధుల్లేవు. ఇప్పుడు నేను వరల్డ్ కప్ గురించి ఎక్కువగా ఆలోచించడం లేదు. ఎవరైనా సరే రెండు లేదా మూడు వారాలు మాత్రమే గుర్తుపెట్టుకుంటారు. ఆ తర్వాత వేరే వాటి గురించి మాట్లాడుతుంటారు. పాత వాటిని పక్కన పెట్టేస్తారు. కానీ, ఆ మధుర క్షణాలు మాత్రం ఎప్పటికీ మనతోనే ఉంటాయి. వాటిని తలుచుకుంటూ తదుపరి లక్ష్యం ఏంటనేది ఆలోచించడం అత్యంత కీలకం. భవిష్యత్తులో సాధించాల్సిన వాటిపై దృష్టిపెట్టాలి అని పంత్ వెల్లడించాడు.

# రాజస్థాన్ ఫ్రాంచైజీతో ద్రవిడ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది

## రాజస్థాన్ రాయల్స్‌కు కోచ్‌గా నియమితుడైన రాహుల్




ఢిల్లీ: టీమ్ఇండియా మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ మళ్లీ ఐపీఎల్లోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. టీ20 ప్రపంచ కప్తో భారత కోచ్గా పదవీకాలం పూర్తిచేసుకున్న ద్రవిడ్ ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ ( ) కోచ్గా బాధ్యతలు చేపట్టనున్నాడు. రాజస్థాన్ ఫ్రాంచైజీతో ద్రవిడ్కు ప్రత్యేక అనుబంధం ఉంది. 2012-13 మధ్య రెండేళ్ల పాటు కెప్టెన్గా ఆ జట్టును నడిపించడమే కాక.. ఆటగాడిగా రిటైరయ్యాక రెండేళ్ల పాటు కోచ్గా ఉన్నాడు. ఇప్పుడు మళ్లీ ఆ ఫ్రాంచైజీలో భాగం కాబోతున్నాడు. టీమ్ఇండియా కోచ్గా విజయవంతమైన ద్రవిడ్ను మెంటార్ లేదా కోచ్గా తీసుకోవాలని చాలా ఫ్రాంచైజీలు ఆశించాయి. అతను కోచ్గా వస్తే బ్లాంక్ చెక్కులను కూడా ఇవ్వడానికి సిద్ధపడినట్లు సమాచారం. కానీ, ద్రవిడ్ వాటిని తిరస్కరించినట్లు తెలుస్తోంది. కష్టకాలంలో రాజస్థాన్ రాయల్స్ తనపై నమ్మకం ఉంచి జట్టులోకి తీసుకున్నందుకు కృతజ్ఞతగా ఇప్పుడు మళ్లీ టీమ్కు సేవలందించాలని ద్రవిడ్ ఈ నిర్ణయం తీసుకున్నాడట. ఐపీఎల్ ఆరంభ సీజన్ 2008 నుంచి 2010 వరకు రాహుల్ ద్రవిడ్ ఆర్సీబీకి ఆడాడు. మూడు సీజన్లలో వరుసగా 371, 271, 256 పరుగులు చేశాడు. 2011 సీజన్కు ముందు జరిగిన వేలంలో ద్రవిడ్ కోసం ఆర్సీబీ బిడ్ వేయలేదు. ఇతర ఫ్రాంచైజీలు సైతం అతడిని తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. డబ్బుల విషయం పక్కనపెడితే అన్సోల్డ్గా మిగిలిపోతే అది ద్రవిడ్కు చాలా అవమానకరం. ఈ సమయంలో రాజస్థాన్ రాయల్స్ ద్రవిడ్పై నమ్మకం ఉంచి అతడి కోసం బిడ్ వేసింది. రాయల్స్ తరఫున 2011లో 343 పరుగులు చేసిన ద్రవిడ్.. 2012లో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి 462 రన్స్ చేశాడు. 2013 సీజన్లో స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణంలో కొంతమంది రాజస్థాన్ ఆటగాళ్లు జీవితకాల నిషేధానికి గురైనప్పటికీ ద్రవిడ్ జట్టును అద్భుతంగా ముందుకు నడిపించాడు. ఆటగాడిగా 471 పరుగులు చేయడంతోపాటు 2008 తర్వాత టీమ్ను మొదటిసారిగా ప్లేఆఫ్స్కు తీసుకెళ్లాడు. కోచ్గా భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో కీలకపాత్ర పోషించిన ద్రవిడ్.. వచ్చే సీజన్లో రాజస్థాన్ రాయల్స్ను ఏ విధంగా ముందుకు నడిపిస్తాడో చూడాలి.

# విరాట్‌కి నేను వీరాభిమానిని

● ఐపీఎల్‌లో ముంబైకే నా సపోర్ట్: దియా



బీజింగ్: చెన్నైలో జరుగుతున్న అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) ఐదో ఎడిషన్ ముగిసింది. ఈ సమ్మిట్లో గోవా ఛాలెంజర్స్ 8-2తో దబాంగ్ ఢిల్లీని ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. అయితే, దబాంగ్ ఢిల్లీ ఓడినప్పటికీ.. సత్యన్ జి, దియా చితాలేకి ఇది గొప్ప సీజన్ అవుతుంది. కాగా 21 ఏళ్ల దియా, యూటీటీలో ఆడటం గొప్ప అవకాశంగా భావించానని తెలిపింది. కెరీర్లో ఎదగాలనుకునే వారికి, ముఖ్యంగా నాకు యూటీటీ గొప్ప వేదిక. ఇందులో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది. టాప్ ప్లేయర్లతో డ్రెస్సింగ్ రూం, టేబుల్ను పంచుకున్నాను. సత్యన్తో ఆడటం నాకు గొప్ప అనుభవాన్నిచ్చింది. టేబుల్ టెన్నిస్తో పాటు క్రికెట్ని కూడా చూస్తుంటా. విరాట్ కోహ్లికి వీరాభిమానిని. కానీ ఐపీఎల్లో మాత్రం ముంబయి ఇండియన్స్ (ఎంఐ)కే నా సపోర్ట్. ఎందుకంటే నా స్వస్థలం ముంబయి కాబట్టి అని తెలిపింది. కాగా ఈ 21 ఏళ్ల స్టార్, 2028 లాస్ ఏంజిల్స్లో జరగనున్న ఒలింపిక్స్లో పాల్గొని పతకం సాధించాలన్నదే తన ఆశయమని పేర్కొంది.

# ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ

● జపాన్‌ను చిత్తుగా ఓడించిన భారత్
● 5-1 తేడాతో వరుసగా రెండో విజయం సాధించిన భారత్



బీజింగ్: చైనాలో జరుగుతున్న ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ జట్టు జోరు కొనసాగిస్తోంది. తొలి మ్యాచ్లోనే ఆతిథ్య జట్టు చైనాని మట్టికరిపించిన డిఫెండింగ్ ఛాంపియన్ నేడు జపాన్పై 5-1 తేడాతో గెలిచి వరుసగా రెండో విజయాన్ని సాధించింది. భారత్ తరఫున సుఖ్జీత్ (2వ, 60వ నిమిషం), అభిషేక్ (3వ నిమిషం), సంజయ్(17వ నిమిషం.. పెనాల్టీ కార్నర్ ద్వారా), ఉత్తమ్ సింగ్( 54వ నిమిషం) గోల్స్ చేశారు. జపాన్ తరఫున కజుమాసా(41వ నిమిషం)లో గోల్ చేశాడు. ఈ మ్యాచ్లో భారత్ మొదటి నుంచి అటాకింగ్ గేమ్ ఆడింది. మ్యాచ్ ప్రారంభమైన రెండు నిమిషాల్లోనే అభిషేక్ గోల్ చేయడంతో జట్టుకు ఆరంభంలోనే ఆధిక్యం లభించింది. ఆ ఊపు అక్కడితో ఆగలేదు.. సెకన్ల వ్యవధిలోనే సుఖ్జీత్ సింగ్ ఆ ఆధిక్యాన్ని రెట్టింపు చేయడంతో తొలి క్వార్టర్ ముగిసేసరికి జపాన్ కుదేలైంది. రెండో క్వార్టర్ అంతా జపాన్ అటాకింగ్ ఎంచుకుంది. కానీ రెండో క్వార్టర్ ఆరంభంలోనే సంజయ్ పెనాల్టీ కార్నర్ని గోల్గా మలిచాడు. దీంతో భారత్ ఆధిక్యం మరింత పెరిగింది. మూడో క్వార్టర్లో జపాన్ ఓ గోల్ చేసింది.

# సూర్య సినిమా

సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వేట్టైయాన్'. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. సామాజిక పరమైన సమస్యలను తెలియజేసేలా సినిమాలు చేస్తూ విమర్శకులు ప్రశంసలను అందుకున్న దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ కాంబోలో రాబోతున్న ఈ పాన్ ఇండియ మూవీ ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో రాబోతున్న నాలుగో సినిమా 'వేట్టైయాన్'.

వేట్టైయాన్ ప్రమోషన్స్‌లో వేగం పుంజుకుంది. అందులో భాగంగా ఈ సినిమా నుంచి తొలి పాటను మేకర్స్ విడుదల చేయటానికి సిద్ధమయ్యారు. పేట, దర్బార్, జైలర్ చిత్రాల తర్వాత రజినీకాంత్, రాక్‌స్టార్ అనిరుద్ రవిచందర్ కలయికలోనూ రానున్న నాలుగో సినిమా కూడా ఇదే కావటం విశేషం. సూపర్ స్టార్ ఇమేజ్‌కు తగ్గ ట్టు ఆయన అభిమానులు సహా అందరినీ దృష్టిలో పెట్టుకుని అనిరుధ్ మరోసారి తనదైన పంథాలో బాణీలను అందిస్తున్నారు. ఈ సినిమా నుంచి సెప్టెంబర్ 9న 'మనసిలాయో..' అనే పాటను విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ప్రతీ అనౌన్స్‌మెంట్‌కి సినిమాపై భారీ అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి.

## సెప్టెంబర్ 9న 'వేట్టైయాన్' లిరికల్ సాంగ్



## '35-చిన్న కథ కాదు' సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది: రానా దగ్గుబాటి



నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన ఫీల్ గుడ్, హోల్సమ్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడ క్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గు బాటి, సృజన్ యరబోలు, సిద్దార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. సెప్టెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, హోల్సమ్ ఎంటర్ టైన్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్యూటీఫుల్ బ్లాక్ బస్టర్ హిట్‌అందుకుంది. ఈ సందర్భంగా మూవీ టీం థాంక్స్ మీట్ ని నిర్వహించింది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. 35-చిన్న కథ కాదు' సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది. నివేద థామస్ అద్భుతంగా నటించింది. పెర్ఫార్మెన్స్‌తో ఆశ్చర్యపరిచి తన భుజాలపై సినిమాని ముందుకు తీసుకెళ్ళింది. తనతో వర్క్ చేయడం హానర్‌గా వుంది. సురేష్ ప్రొడక్షన్ పిట్టగోడ ద్వారానే విశ్వదేవ్ లాంచ్ అయ్యాడు. 35లో తన నటన సర్‌ప్రైజ్ చేసింది. మంచి కథలు చేయాలనే తపన తనని ఇంకా ముందుకు తీసుకెళుతుంది. మీడియాకి థాంక్ యూ. ఈ సినిమాకి మీరు ఇచ్చిన స్టార్స్ నేనెప్పుడూ చూడలేదు. చాలా సంవత్సరాల తర్వాత కిడ్స్, ఫ్యామిలీస్ ని థియేటర్స్‌లో హౌస్ ఫుల్‌గా చూడటం చాలా ఆనందంగా వుంది. దర్శకుడు నంద వలనే ఇది సాధ్యమైయింది. తనలోని ప్యూర్ ఎనర్జీ ఈ సినిమాలో కనిపించింది.

## "రామ్ నగర్ బన్నీ" ఫస్ట్ లుక్, గ్లింప్స్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా "రామ్ నగర్ బన్నీ". విస్మయ శ్రీ , రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ లో "రామ్ నగర్ బన్నీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్, గ్లింప్స్ రిలీజ్ గ్రాండ్ ఈవెంట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్య మంత్రి సహాయ నిధికి తన వంతు ఆర్థిక సహాయాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి అందజేశారు హీరో చంద్రహాస్. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ - ప్రభాకర్ నాకు సుపరిచితులు. ఆయన రామ్ నగర్ బన్నీ సినిమా గురించి చెప్పి నన్ను ఇన్వైట్ చేశారు. ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. చంద్రహాస్ మా అమ్మాయి క్లాస్ మేట్. తెలంగాణలో వరద బాధితు లను ఆదుకునేందుకు చంద్రహాస్ తన వంతు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉంది. మొదటి సినిమాకు హీరోలు అంతగా ఆకట్టుకోరు. కానీ చంద్రహాస్ బాగున్నాడు. ఫస్ట్ లుక్, గ్లింప్స్ తో ఆకట్టుకు న్నాడు. అతన్ని రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నా. అలాగే కుటుంబ సభ్యులు ఆయన ఎలా ఎదగాలని కోరుకుంటున్నారో ఆ స్థాయికి చంద్రహాస్ చేరుకోవాలని బెస్ట్ విశెస్ అందిస్తున్నా అన్నారు.



## మోగ్లీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్



పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్ వినాయక చతుర్థి శుభ సందర్భంగా ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డును గెలుచుకున్న దర్శకుడు సందీప్ రాజ్, ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్ లో లవ్ స్టొరీ కోసం యంగ్ ట్యాలెంటెడ్ రోషన్ కనకాలతో కలిసి పని చేయబోతున్నారు. యంగ్ నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ సందీప్ రాజ్, ఈ సినిమా కోసం మరోక అద్భుతమైన కథను రెడీ చేశారు. రోషన్ కనకాల, తన పెర్ఫార్మెన్స్, డ్యాన్స్‌లతో ప్రశంసలు అందుకున్నారు. మోగ్లీ పేరుతో రాబోతున్న ఈ చిత్రంలో యూనిక్ రోల్‌లో కనిపించ నున్నారు. రోషన్ కనకాల వెస్ట్ ధరించి, సాలిడ్ ఫిజిక్, దట్టమైన అడవిలో గుర్రంతో పాటు చిరునవ్వుతో కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. విజువల్‌గా పోస్టర్ కట్టిపడేసింది.

## వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేసిన 'కుబేర' టీం



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్- అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. లీడ్ రోల్స్‌తో సహా రష్మిక మందన్న పాత్రని పరిచయం చేసిన పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ధనుష్, నాగార్జున కనిపించిన ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా యూనిట్ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ పోస్టర్ ధనుష్, నాగార్జున పోషించిన పాత్రల మధ్య ఉన్న డిఫరె న్సెస్ చూపిస్తుంది. ధనుష్ పాత్ర మ్యాసీ హెయిర్, గుబు రు గడ్డంతో కనిపించగా, నాగార్జున లుక్ మోడరన్ అవుట్ ఫిట్స్‌లో స్టయిలీష్ అవతార్‌లో కనిపించారు. ఈ పోస్టర్ సినిమా థీం కోర్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ సినిమా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## 'ఉత్సవం' లో ఆడియన్స్ కొరుకునే అన్నీ ఎలిమెంట్స్ వుంటాయి: దిలీప్ ప్రకాష్



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోహిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరో దిలీప్ ప్రకాష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఉత్సవం ఎలా మొదలయింది ? మీ జర్నీ గురించి చెప్పండి ?**

స్కూల్స్ డేస్ నుంచే సినిమాల పట్ల ఆసక్తి వుండేది. చిన్నప్పుడు స్కూల్ లో నాటకాలు రాయడం, ప్రదర్శించడం జరిగేది. ఎంబీఏ పూర్తి చేశాను. మధ్యలో ఓ సినిమాలో చిన్న రోల్ చేసే ఆఫర్ వచ్చింది. తర్వాత క్రేజీ బాయ్ అనే కన్నడ సినిమా చేశాను. ఆ సినిమా సక్సెస్ మీట్ లోనే డైరెక్టర్ అర్జున్ సాయి ని కలిశాను. ఆరేళ్ళ జర్నీలో ఆయన ఉత్సవం కథ చెప్పారు. ఇది చాలా రెస్పెక్టబుల్ సబ్జెక్ట్ చాలా గర్వంగా చెప్పుకునే సినిమా.

**ఉత్సవంలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి ?**

చాలా అద్భుతమైన కథ. ఇందులో కథనే హీరో. ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం గారు ఇలా చాలా మంది అద్భుతమైన యాక్టర్స్ వున్నారు. ఇది వండర్ ఫుల్ జర్నీ. వారందరినుంచి చాలా నేర్చుకున్నాను.

**రెజీనాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

రెజీనా స్వీట్‌కో యాక్టర్. చాలా హెల్ప్ చేశారు. తననుంచి చాలా నేర్చుకున్నాను. చాలా కంఫర్ట్ బుల్‌గా యాక్ట్ చేశాను.

**ఉత్సవం ఎలా వుండబోతోంది ?**


రంగస్థల కళాకారుల మీద తీసిన సినిమా ఇది. సురభి నాటక సమాజం స్ఫూర్తి వుంది. సినిమా వచ్చిందే నాటకాల నుంచి. మన రూట్స్ ని గుర్తు చేసేలా వుంటుంది. ఇందులో మంచి ఫ్యామిలీ డ్రామా, రోమాన్స్ కూడా వుంటుంది. అనూప్ రూబెన్స్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. ఆడియన్స్‌ని అలరించే అన్ని ఎలిమెంట్స్ ప్యాకేజ్‌లా వుంటుంది. చాలా గొప్పనటులు ఇందులో వున్నారు. సినిమా చూసిన కొందరు '' ఫీల్ గుడ్ సినిమా, లైట్ హార్ట్ సినిమా' అని ప్రశంసించారు.

## యూనివర్సల్ గా అందరికీ కనెక్ట్ అయ్యే 'ARM' : టోవినో థామస్



స్టార్ హీరో టోవినో థామస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా పాంటసీ ప్రాజెక్ట్" ARM" తో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధంగా వున్నారు. టోవినో థామస్ 50మైల్ స్టోన్ మూవీగా వస్తున్న ఈ చిత్రంలో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. డెబ్యూటెంట్ జితిన్ లాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ జకారియా థామస్‌తో కలిసి మ్యాజిక్ ఫ్రేమ్స్, యుజిఎమ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై లిస్టిన్ స్టీఫెన్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. "ARM" సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో టోవినో థామస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచు కున్నారు. స్మాల్ యాక్టర్ కెరీర్ ప్రారంభించాను. సపోర్టింగ్, కామెడీ, విలన్ రోల్స్ చేశాను. 2016 నుంచి లీడ్ రోల్స్ చేస్తున్నాను. యాక్టర్ కావాలనేది నా డ్రీం. ఇప్పుడా డ్రీంలో జీవిస్తున్నాను. ARM మొదలు పెట్టినప్పుడు నటుడిగా ఇది నా 50వ సినిమా అవుతుందని తెలీదు. ARM చాలా ఎక్సయిటింగ్ స్క్రిప్ట్. మూడు డిఫరెంట్ క్యారెక్టర్స్ చేయడం హ్యూజ్ ఛాలెంజ్. డైరెక్టర్ నాపై నమ్మకం ఉంచారు. ఈ సినిమా కోసం వర్క్ షాప్స్ చేశాం.

## 'కన్నప్ప' నుంచి అక్షయ్ కుమార్ ప్రీ లుక్ పోస్టర్



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ పుట్టినరోజు (సెప్టెంబర్ 9) సందర్భంగా కన్నప్ప టీం స్పెషల్‌గా సర్ ప్రైజ్ చేసింది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప చిత్రంలో అక్షయ్ కుమార్ శివుడి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. అక్షయ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని.. అక్షయ్ కుమార్ పోషించిన శివుని పాత్రకి సంబంధించిన ప్రీ లుక్‌ను రిలీజ్ చేశారు. రుద్రాక్ష మాలతో అలంకరించబడిన చేతిని చూపించారు. ముల్లోకాలను ఏలే పరమేశ్వరుడు.. భక్తికి మాత్రం దాసుడు అంటూ శివుని తత్త్వం గురించి చెప్పే డైలాగ్ పోస్టర్ మీద పెట్టారు.

## వెంకటేష్ పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తి



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై నిర్మిస్తున్న ఈ మూవీ పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తయింది. 30ం రోజుల లెన్తీ షెడ్యూల్‌లో, మేకర్స్ లీడ్ యాక్టర్స్ పై, పాటలు, యాక్షన్ పార్ట్‌తో కూడిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా, సెట్‌లోని ఛీర్ ఫుల్ ఎట్మాస్ఫియర్ చూపించే గ్లింప్స్ ద్వారా అందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేసారు. a day without laughter is a day wasted అనే చార్లీ చాప్లిన్ కోట్ సూచిస్తూ చుట్టూ చిరునవ్వులతో, నటీనటుల మధ్య ఆనందాన్ని, స్నేహాన్ని వీడియో ప్రజెంట్ చేసింది. మేకింగ్ వీడియోలో, వెంకటేష్ సంప్రదాయ దుస్తులలో కళ్లద్దాలతో కనిపిస్తుండగా, ఐశ్వర్య రాజేష్, అతని భార్య భాగ్య పాత్రలో, క్లాసిక్ చీరను ధరించింది. మీనాక్షి చౌదరి,ఎక్స్ లవ్ మీనాక్షి పాత్రలో మోడరన్ అవాతర్‌లో కనిపించింది. మున్నార్ దగ్గర ఇంటర్వెల్ సీక్వెన్స్ చిత్రీకరించారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ వీడియో అనేక ఆనందమైన క్షణాలను కలిగి ఉంది. ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా విడుదల కానుందని టీం చెప్పడంతో వీడియో ఎండ్ అవుతుంది.

## 'మత్తువదలరా2' ఫన్, థ్రిల్ డబుల్ వుంటుంది



బ్లాక్ బస్టర్ మత్తు వదలరాకు సీక్వెల్ 'మత్తువదలరా2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహ కోడూరి లీడ్ రోల్ లో తన సైడ్ కిక్‌గా సత్య నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీ సింహ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. 'మత్తువదలరా2'కు చాలా బాగా ప్రిపరేషన్ జరిగింది. గెటప్పు, క్యారెక్టర్స్ స్టయిలింగ్ మారింది. 'హీ' టీం ఏజెంట్స్‌గా చూపించాం. ఫస్ట్ పార్ట్ కన్నా యాక్షన్ సీన్స్ ఎక్కువగా వుంటాయి. మత్తువదలరా హిట్ అయిన తర్వాత సీక్వెల్ చేద్దామని నాకు, చెర్రీకి వుండేది. డైరెక్టర్ రితిష్ లాస్ట్ ఇయర్ స్క్రిప్ట్ రాయడం స్టార్ట్ చేశారు. ఫస్ట్ పార్ట్‌లో వున్న క్యారెక్టర్స్ ట్రావెల్ అవుతాయి. డెలివరీ బాయ్స్ నుంచి ఏజెంట్స్ ఎలా అయ్యారనే లింక్ చూపిస్తాం. ప్రభాస్ చాలా ఎంజాయ్ చేశారు. టీజర్ ట్రైలర్ సాంగ్ చూసి చాలా ఎక్సయిట్ అయ్యారు. ఆయనకు జెన్యూన్ గా నచ్చితేనే అంత టైం స్పెండ్ చేస్తారు. ఫస్ట్ పార్ట్ లో మర్డర్ ఎవరు చేశారు అనే ట్రాక్ తో పాటు డ్రగ్స్ ట్రాక్ వుంటుంది కదా.. ఇందులో కూడా ఆ రెండితో పాటు ఇంకొన్ని లేయర్స్ యాడ్ అవుతాయి. ఫస్ట్ పార్ట్‌లో ఎంతవరకూ వున్నాయో అంత వరకు లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం వుంటాయి. సోషల్ మీడియాతో పరిచయం లేని ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేసే కథ, క్యారెక్టర్స్ వుంటాయి. ఫన్, థ్రిల్ డబుల్ వుంటుంది.

## 'మా నాన్న సూపర్ హీరో' ఫస్ట్ లుక్



నవ దళపతి సుధీర్‌బాబు ఎమోషనల్ రోలర్‌కోస్టర్ రైడ్ 'మా నాన్న సూపర్‌హీరో'తో అలరించడానికి సిద్ధమౌతున్నారు. లూజర్ సిరీస్ ఫేమ్ అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యు లాయిడ్స్ బ్యానర్‌పై, కామ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం దసరాకి ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. మెస్మరైజింగ్ ఫస్ట్-లుక్ పోస్టర్‌లో సుధీర్ బాబు మధ్యతరగతి కుర్రాడి అవతార్‌లో స్కూటర్‌ను నడుపుతూ, స్కూల్ పిల్లలను పలకరిస్తూ కనిపించడం డిలైట్ ఫుల్‌గా వుంది. తన చిరునవ్వు పోస్టర్‌కి పర్ఫెక్ట్ టచ్ యాడ్ చేసింది. ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 12న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. 'మా నాన్న సూపర్‌హీరో' మూవీ ప్రేమ, అనుబంధంకు నిజమైన అర్థాన్ని తెలుసుకుంటూ సోల్ ని కదిలించే జర్నీని ప్రారంభించిన ఫాదర్ అండ్ సన్ డ్రామా. ధీర్ బాబు సరసన ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సాయి చంద్, సాయాజీ షిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## "క" మలయాళం రైట్స్ సొంతం చేసుకున్న దుల్కర్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ "క" సినిమా అనౌన్స్ మెంట్ నుంచే ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీలో పాజిటివ్ బజ్ ఏర్పడింది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌తో పాటు వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. "క" సినిమా గురించి వస్తున్న పాజిటివ్ టాక్ ఇతర చిత్ర పరిశ్రమల దృష్టినీ ఆకర్షిస్తోంది. తాజాగా "క" సినిమా సినిమా మలయాళ థియేట్రికల్ రైట్స్‌ను స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రొడక్షన్ కంపెనీ వేఫరర్ ఫిలింస్ సొంతం చేసుకుంది. మలయాళంలో "క" సినిమాను వరల్డ్ వైడ్‌గా ఈ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేయనుంది. "క" సినిమా ఫస్ట్ లుక్, టీజర్ చూసిన దుల్కర్ సల్మాన్ ఇంప్రెస్ అయి మలయాళ వెర్షన్ తమ వేఫరర్ ఫిలింస్ సంస్థలో విడుదల చేసేందుకు ముందుకొచ్చారు. స్ట్రాంగ్ కంటెంట్ తో "క" సినిమా ఈ క్రేజ్ ను క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా తెలుగు రైట్స్‌ను నిర్మాత వంశీ నందిపాటి తీసుకున్నారు.

## 'సుబ్రహ్మణ్య' ఫస్ట్ లుక్



పాపులర్ యాక్టర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి.రవిశంకర్ తన దర్శకత్వంలో "సుబ్రహ్మ ణ్య"సినిమాతో తన కుమారుడు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఎస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి ప్రవీణ కడియాల, శ్రీమతి రామలక్ష్మి సమర్పణలో ఇటీవల విడుదల చేసిన ప్రీ లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. వినాయక చతుర్థి సందర్భంగా సుబ్రహ్మణ్య నిర్మాతలు ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.

## 20న "మర్డర్" రిలీజ్



ట్రెండ్ సెట్టర్ చిత్రాల సృష్టి కర్త రాంగో పాల్ వర్మ హారర్, పొలిటికల్ కథా చిత్రాలతో పాటు సమాజ ఇతివృత్తాలను ఆధారం చేసుకుని అనేక చిత్రాలను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఆ కోవలోనే ఆయన మలచిన చిత్రం "మర్డర్". శ్రీకాంత్ అయ్యంగార్, గాయత్రీ భార్గవి, సాహితీ, గిరిధర్, దీపక్, గణేష్ ప్రధాన పాత్రధారులు. అనురాగ్ కంచర్ల సమర్పణలో నట్టీస్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై ఆనంద్ చంద్ర దర్శకత్వంలో నట్టి కరుణ, నట్టి క్రాంతి నిర్మాతలుగా రాంగోపాల్ వర్మ దీనిని తెరకెక్కించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.